ఆదివారం గతి నాటకోత్సవాల సైన్సెస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

సామాన్యుడికి అందని 'వైకుంఠం'! 2లో

దంతెవాడలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు నక్సల్స్ మృతి

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 326, పేజీలు : 16 వెల : 6.50

## మైనారిటీ సంక్షేమం కోసం

# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక



- వక్ఫ్‌బోర్డు ఆస్తుల రక్షణకు చర్యలు
- ప్రత్యేక ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా నమకూరతాయని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు, నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు..మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్థికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచి నట్లు వివరిం చారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులనుకాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోం దన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహ ≫2

## రాష్ట్రంలో పెరుగుతున్న
# కరోనా కేసులు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కరోనా కొత్త వేరియంట్ జీఎస్-1లు కేసులు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తిలో ఉన్నందున అక్కడ నుంచి వచ్చే అయ్యప్పస్వాములకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ వేరియంట్ వలన వచ్చే కోవిడ్ రుగ్మతలు అంతగా ఆందోళనకరమైన అంశాలు కాకున్నా, సాక్షాత్తు ముఖ్యమంత్రి సిఎం జగన్ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ≫2

## 31లోగా పరిష్కరించకుంటే
# సమ్మె మరింత ఉధృతం
## అంగన్‌వాడీ కార్యకర్తల హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** పనిభారానికి తగిన వేతనం అడుతున్న తమ ఆందోళనను చులకన భావంతో చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తీవ్ర ఆక్షేపణీయమని అంగన్‌వాడీవర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు వ్యాఖ్యానించారు. తమ సమస్యలను పరిష్కరించడానికి బదులు అణచివేత వైఖరిని ప్రభుత్వం వ్యవహరించడం సహించరానిదన్నారు. తమ సమ్మె విషయంలో ప్రభుత్వం ఈ నెల 31 నాటికి పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని సిఐటియు హెచ్చరించింది. కనీస వేతనం రూ.26వేలుకు పెంచాలని, గ్రాట్యూటీతోపాటుగా ఇతరసమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గత 14రోజులుగా ≫2

## విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం 2లో



సోమవారం పులివెందుల చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్, తల్లి విజయమ్మ


## క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో
# సిఎం జగన్
## కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో సోమవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడోరోజు సోమవారం ఇడుపులపాయ ఎస్టేట్ నుండి హెలికాప్టర్ ద్వారా సిఎం జగన్ పులివెందుల చేరుకున్నారు. చర్చిలో జరిగిన సామూహిక ప్రార్థనా కూటముల్లో సిఎం జగన్, తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్ భారతి, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదిన ఆవశ్యకత గురించి ఫాస్టర్ వివరించారు. అనంతరం తల్లి విజయమ్మతో కలిసి సిఎం జగన్ కేకు కట్ చేసి ఇరువురు తినిపించుకున్నారు. తల్లి విజయమ్మ కుమారుడు జగన్‌కి ముద్దుపెట్టిఆశీర్వదించారు. అనంతరం నూతనసంవత్సరానికి సంబంధించిన క్యాలెండరును సిఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సత్యపథంవైపు నడవాలని, ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరికీ అందాలని ఆకాంక్షించారు. అక్కడున్న క్రైస్తవ మతస్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచిన పొగమంచు

- పలు రాష్ట్రాల్లో దట్టంగా కమ్ముకున్న వైనం
- విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశ రాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాలను పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలో ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఈ కారణంగా రహదారిపై ప్రయాణాలు అత్యంత కష్టంగా మారాయి. మరోవైపు పాలం విమానాశ్రయంలో ఎదురుగా కొద్ది మీటర్ల దూరంలో ఉన్న వస్తువులు కూడా కనిపించనంత దట్టంగా పొగ మంచు కమ్ముకుంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ఇక్కడ రన్‌వేపై విజిబిలిటీ దారు ణంగా పడిపోయింది. దీంతో అత్యవసరంగా టేకాఫ్ కావాల్సిన విమానాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. పలు జాతీయ,అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి వస్తున్న పలు విమానాలను దారి మళ్లించారు. ప్రయాణికులు ఫ్లైట్ స్టేటస్‌ను తరచూ చెక్ చేసుకోవాలని స్పైస్‌జెట్ కోరింది. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లోని వివిధ ఎయిర్‌పోర్టుల్లో కూడా విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇక హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తున్న కొన్ని విమానాలను కూడా తక్కువ విజిబిలిటీ కారణంగా దారి మళ్లించారు. దట్టమైన పొగమంచు కారణంగా సోమవారం ఉదయం 6 గంటలకు దిగాల్సిన బెంగళూరు, ముంబై విమాన సర్వీసుల ల్యాండింగ్‌కు ఎటిసి అధికారులు అనుమతించలేదు. మరో మూడు విమాన సర్వీసులను గన్నవరం మళ్లించారు.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంపై పొగమంచు ఆవరించిన దృశ్యం




26-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:16 AM Page 1





# సామాన్యుడికి అందని 'వైకుంఠం'!

## నేరుగా కొండకు వస్తే ఆలయానికి నో 'వే'?

**తిరుమల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ధనుర్మాసంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలోపల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం సామాన్యభక్తులకు నిరాశే కలిగిస్తోంది. రోజువారిగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ పదిరోజులు ఆ దర్శనాలను పూర్తిగా రద్దుచేయడంతో ఇప్పటికే తెలుగురాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఈ భక్తులకు ఎటువంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు గానీ అందుబాటులో లేకపోవడంతో ఆలయంలోపలకు వెళ్లే అవకాశం లేకపోతోంది. దీంతో చాలామంది రెండు రోజులుగా సరాసరి మూడునాలుగువేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుని, తిరుమలలో విశేషాలంకరణలతో ఏర్పాటుచేసిన రంగనాథస్వామి ఆలయం దర్శించుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. గత రెండు రోజులుగా శని, ఆదివారాల్లో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు భారీగా భక్తులు చేరుకున్నారు. 80వేలవరకు టిక్కెట్లు, సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయడంతో అందుకున్న భక్తులే ఆలయంలోపలకు చేరుకుని మోక్షమార్గం వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకోగలిగారు. టోకెన్లులేని భక్తులు మూడునాలుగు వేలమంది వరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు. జరాఅది వారిలో తమిళనాడు నుండి వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అధికంగా ఉంది.

పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి జనవరి 1వరకు ఆన్‌లైన్‌లో పదిరోజులకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.23లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేసిన టిటిడి సరాసరి సోమవారం ఉదయం వరకు పూర్తిగా జనవరి 1వరకు దర్శన టోకెన్లు మంజూరుచేసింది. ఈ టోకెన్లు జారీ సంగతి తెలియని భక్తులు సాధారణరోజుల్లాగే తిరుమలకు చేరుకుంటున్నారు. ఇక్కడ వైకుంఠం-2క్యూకాంప్లెక్స్‌లో అనుమతించక పోతుండటంతో పరిస్థితి తెలుస్తోంది. దీంతో చేసేది లేక సామాన్యభక్తులు శ్రీవారిని దర్శించుకోలేమని నిరాశ వెలిబుచ్చుతున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో సోమవారం ఉదయం నుండి 2లడ్డూలు ప్రతి భక్తునికి విక్రయిస్తున్నారు. అదనపు లడ్డూలు కావాలంటే కౌంటర్లలోని సిబ్బంది ఇవ్వలేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. దీంతో సామాన్యభక్తులు దర్శనం లేకపోయినా లడ్డూలు ఇవ్వలేరా?అని నిట్టూర్చుతున్నారు. గత రెండురోజుల పరిస్థితి గమనిస్తే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు, ప్రోటోకాల్‌లో ఉన్న స్వయంగా వచ్చిన ప్రముఖులకు వివిపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్ దర్శనాలు టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారిని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఏకాదశిరోజు శనివారం అర్ధరాత్రి నుండి వరకు 67,996మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకోగా,కానుకల ద్వారా 2.50కోట్లు ఆదాయం, ద్వాదశిరోజు ఆదివారం 63,519మంది భక్తులు దర్శనం చేసుకోగా 5.05కోట్లు హుండీ ఆదాయం లభించింది. సోమవారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయించారు. ఆలయంలోపల అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం, సిఫార్సు లేఖలు రద్దుతో సామాన్యభక్తులు మాత్రం ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనం చేసుకోలేకపోతున్నామని అసంతృప్తి చెందుతున్నారు. మరీ టిటిడి అధికారులు ఈ సామాన్యభక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటారా అనేది చూడాల్సిందే. 2024 జనవరి 1వతేదీ వరకు సాధారణ సర్వదర్శనం రద్దుచేయడంతో సామాన్యభక్తులకు కష్టాలు తప్పడంలేదు.

# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక

≫ రించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకో లేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచిందన్నారు.అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణ చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా పోల్స్ గార్డులను వాటి రక్షణకోసం ఏర్పాటు చేయాలన్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకోగలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాలన్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారులు నుంచి ఆయన ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియామకాలకు సంబంధించి ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు. ఈ ప్రతిపాదనపై సీఎం జగన్మోహనరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ [illegible] హజ్‌హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ, వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలన్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలు వారికే అందజేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్ధాంతరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు.

విద్యార్థులలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, ఇతరశాలల్లో మైనార్టీలకు సీఎం జగన్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆమేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటి కప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సందర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యునల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించుకోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశానవాటికలు లేకపోవడం అన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యత అంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమామ్‌లు, మౌజములకు సకాలంలో గౌరవ వేతనాలు చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వస్తున్నట్లు అధికారులు సమావేశంలో వివరించారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నట్లు అధికారులు తెలుపగా సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ వసతిగృహాల సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగుతున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.రూ.75కోట్లతో అయిదు గురుకుల పాఠశాలలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నట్టు [illegible] అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు.

# విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ, డిసెంబర్25, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పేద ప్రజల గురించి కార్యచరణతో కూడిన పథకాలను అమలు చేసిన ఘనత దివంగత మాజీ ప్రధాని అటల్‌బీహారి వాజ్‌పాయ్‌కు దక్కుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, మరిన్ని పథకాలను అందుబాటులోకి ప్రధాని నరేంద్రమోడీ తీసుకుని వస్తున్నారన్నారు. జనవరి7న విశాఖపట్టణంలో ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దగ్గుబాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయ్ రాజకీయ నాయకుడు కాదన్నారు.రాజనీతి కలిగిన వ్యక్తి అని కొనియాడారు.అందరిని కలుపుకొని పోయే వ్యక్తి వాజ్‌పేయ్ అన్నారు.





ఒడిశాలోని పూరీలో సముద్రం ఒడ్డున సోమవారం క్రిస్మస్ సందర్భంగా శిల్పి పట్నాయక్ ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దిన శాంతాక్లజ్ సైకత శిల్పం

# గిన్నెస్‌కు ఎక్కిన 'సైకత' శాంతాక్లజ్

**భువనేశ్వర్, డిసెంబరు 25:** సైకతశిల్పిగా పేరు పడిన ఒడిశా శిల్పి సుదర్శన పట్నాయక్ ఈసారి ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. 20 అడుగుల ఎత్తున క్రిస్మస్‌డే సందర్భంగా ఆయన పూరిలోని బ్లూఫ్లాగ్‌లో భారీ శాంతాక్లాజ్ విగ్రహాన్ని రూపొందించారు. రెండు టన్నుల ఉల్లిగడ్డలను కూడా ఈ విగ్రహం ఏర్పాటుకు వినియోగించినట్లు తెలిపారు. 100 అడుగుల పొడవు, 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. ప్రతి ఏటా క్రిస్మస్‌రోజున ఒక ప్రత్యేకతను రూపొందిస్తామని ఈసారి భారీ శాంతా క్లాజ్ విగ్రహాన్ని రూపొందించినట్లుతెలిపారు. అంతేకాకుండా విగ్రహం దిగువభాగంలో పుడమిని హారితంచేయండి, మొక్కలను బహూకరించండి అన్న సందేశంకూడా ఇచ్చారు.

పర్యావరణ పరిరక్ష ణకు ఈ సందేశం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మరిన్ని మొక్కలు నాటాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయో మనందరికీ తెలుసునని అందు వల్లనే మరిన్ని మొక్కలు నాటాలన్నారు. ఈ శిల్పాన్ని పూరినతచేసేందుకు ఎనిమిది గంటలు పట్టిందని, ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో మానవాళికి క్రిస్మస్ శుభాకాంక్షలు చెపుతూ ఈ శిల్పం తయారుచేసినట్లు తెలిపారు. ఉల్లిగడ్డలు, ఇసుకతోనే రూపొందించినట్లు చెప్పారు.

# శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతరార్థాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీస్తు: గవర్నర్ అబ్దుల్ నజీర్



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గవర్నర్ నజీర్‌ను సన్మానిస్తున్న క్రైస్తవ పెద్దలు

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతర్దాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీసు అని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాజభవన్‌లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు. క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ తన సతీమణి,చిన్న పిల్లలతోకలిసి భారీ కేక్‌ను కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,కరుణ,సహనం, ప్రేమలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు ప్రభువన్నారు. విశ్వమానవళికి ఆయన శాంతిసందేశం అందించారన్నారు. ప్రజలందరు సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయ మన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలు కొలుపుతూ యేసు బోధలను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూర్తి మైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికి ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు."అందరికి హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో బిషప్ సంపత్,అబినేజర్‌లు సువార్త వర్తమానం తెలిపారు.



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# మరింత ఉధృతం

≫ అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు సమ్మె చేస్తునన్నారు. సిపిడిఒ, ఆర్డీవో, మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఆయా జిల్లా,మండల కేంద్రాల్లోని వివిధ కూడళ్లలో ధర్నాలు చేస్తున్నారు.55,607 అంగన్‌వాడీ కేంద్రాలు ఈ ఆందోళన కారణంగా మూతపడ్డాయి. ప్రభుత్వం ఈ కేంద్రాలను సచివాలయ సిబ్బంది తెరిచినా అంగన్‌వాడీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు.దాదాపు లక్షమంది అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు మీడియాతో మాట్లాడుతూ జనవరి మొదటి వారం నుంచి తమ ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.

# కరోనా కేసులు

≫ హెచ్చరించిన పరిస్థితులున్నాయి.కోవిడ్ సోకగానే సాధారణ లక్షణాలు జలుబును పోలి ఉంటాయి. తలనొప్పి, గొంతు, రొమ్ముపడిశం, తలనొప్పి.జ్వరం ఒళ్ళు నొప్పులు దగ్గు వంటివి మాత్రమే రోగుల్లో కన్పిస్తున్నాయంటున్నారు, విశాఖ,ఉబయగోదావరి జిల్లా ్లలు,అక్కడ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జీఎస్-1 లక్షణాలున్న కేసులు గుర్తిస్తున్నట్లు ్ల వైద్యులు చెబుతున్నారు.ఇప్పటి వరకు ఈ తరహా లక్షణాలతో 24మంది వరకు రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబు తున్నారు. వీరికి వెంటనే వైద్య రక్షక చర్యలను చేపట్టి,నమునాలను జీనోమ్ టెస్టులకు పంపించినట్లు తెలిపారు.వీటిలో ఇప్పటి వరకు పాజిటీవ్ నివేదికలు రాలేదంటున్నారు. అయినప్పటికి ఆస్పత్రుల్లో అన్ని మందులు,ర్యాండప పరీక్షలు అందుబాటులో ఉన్నామని అధికారుల వివరిస్తున్నారు.ఎక్కడిక్కడ వైద్యులు,55వేలకు పైగా కాన్‌సెన్‌ట్రేషన్లును ఏర్పాటు చేసామని వైద్యులు చెబుతున్నారు.

# దంతెవాడ సుక్మా సరిహద్దులో ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సలైట్లు మృతి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ సుక్మా సరిహద్దు ప్రాంతంలోని తుమ్మాపాల్, డబ్బాకున్నా గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్యజరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. ముగ్గురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సమయంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నక్సల్స్ సంబంధిత సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కాటేకళ్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దబ్బకున్న గ్రామ సమీపంలోని కొండ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్ రాజ్ పి. మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.30గం.ల ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ సమయంలో భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం ఆ ప్రాంతంలో ఉందని ఆయన చెప్పారు. ఆ సమయంలో నక్సలైట్లతో ఎదురుకాల్పులు జరిగాయి. రాష్ట్ర పోలీసు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), బస్తర్ ఫైటర్స్‌లోని రెండు విభాగాల సిబ్బంది ఆపరేషన్‌ను ప్రారంభించారని సుందర్‌రాజ్ పి. చెపాపరు. ఈ ఆపరేషన్ దంతెవాడ సుక్మా అంతర్ జిల్లా సరిహద్దులోని తుమ్‌క్‌పాల్ పోలీస్ క్యాంపు నుంచి దబ్బకున్న వైపు సాగుతోంది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి తె.6.02, మృగశిర రా.10.21,
వర్జ్యం లేదు, దు.ఉ.8.47-9.32,
2) రా.10.50-11.42
శుభసమయం ఉ.7.00-7.40, మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలను ముమ్మరం చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు.

**వృషభం:** ఆర్థికంగా బాగుంది. రావాల్సిన ప్రయోజనాలకు ప్రయత్నాలు ముమ్మరం

**మిథునం:** వృత్తి, ఉద్యోగాల పరంగా పురోభివృద్ధి గోచరిస్తోంది. నిర్మొహమాట వైఖరి లాభిస్తుంది.

**కర్కాటకం:** దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా సంఘటలు చోటు చేసుకుంటాయి.

**సింహం:** కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడానికి గాను సమాలోచనలు ప్రారంభిస్తారు.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి.

**తుల:** అపార్థాలు పొరపాట్లు చోటు చేసుకోకుండా ముందుచూపుతో వ్యవహరించండి.

**వృశ్చికం:** పెన్షన్ తాలూకు వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి.

**ధనుస్సు:** ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో చికాకులు ఏర్పడతాయి. చాలా వరకు అనుకూలంగానే ఉంది.

**మకరం:** కొనుగోళ్ళు, చిన్నపాటి పెట్టుబడులు, ధనవ్యయానికి కారణం అవుతాయి.

**కుంభం:** అనుకూలమైన బదిలీ లేక ఉపకరించే రాయితీలు లభిస్తాయి. ఋణాలను చేస్తారు.

**మీనం:** న్యాయపరమైన అంశాలు ఆశించిన స్థాయిలో ఉండవు. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471338 | 1st Prize Rs.100000/- 999925 |
| 2nd Prize Rs.7000/- 17139 | 2nd Prize Rs.7000/- 44459 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14514 21352 44304 52986 68834 | 41388 41829 43103 48039 60978 |
| 73582 89313 89387 91784 97731 | 64345 72640 83189 83255 96111 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0644 1791 1811 2022 2511 3465 3789 | 0805 1169 2511 3052 3317 4202 6201 |
| 4225 6207 7785 | 8907 9158 9296 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0543 1052 2223 2258 2811 2860 7765 | 1180 5485 5806 6129 6770 7607 8335 |
| 8510 8778 9778 | 8374 8435 9787 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1239 2659 4463 6131 8068 8789 | 0107 2010 3613 5170 6095 7475 8888 |
| 0140 1242 2742 4687 6137 8202 8854 | 0167 2030 3720 5190 6109 7497 9047 |
| 0173 1263 2837 4728 6306 8248 8867 | 0388 2194 3795 5220 6232 7636 9102 |
| 0454 1291 3186 4858 6441 8300 9492 | 0586 2256 3797 5448 6233 7683 9365 |
| 0758 1311 3371 5128 6709 8319 9648 | 1305 2291 3907 5459 6237 7873 9423 |
| 0830 1376 3444 5224 6740 8339 9650 | 1403 2398 4124 5488 6349 7885 9445 |
| 0887 1478 3446 5235 7166 8403 9787 | 1425 2425 4308 5640 6618 7988 9569 |
| 0910 1566 3795 5352 7334 8438 9874 | 1519 2590 4327 5703 6642 8029 9764 |
| 0911 1757 4017 5416 7403 8441 9899 | 1553 2997 4405 5754 6732 8130 9777 |
| 0929 2176 4020 5645 7484 8466 9927 | 1573 3051 4406 5798 6941 8543 9908 |
| 1041 2284 4084 5695 7504 8474 | 1675 3210 4429 5912 7240 8585 |
| 1060 2395 4153 5825 7505 8639 | 1712 3262 4780 5970 7322 8618 |
| 1074 2420 4157 5975 7560 8779 | 1763 3275 4860 5996 7324 8665 |
| 1118 2495 4171 6002 7827 8782 | 1839 3282 4875 6015 7413 8767 |
| 1222 2555 4433 6054 7956 8785 | 1920 3574 4970 6024 7420 8769 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348747 | 1st Prize Rs.100000/- 124854 |
| 2nd Prize Rs.7000/- 99372 | 2nd Prize Rs.7000/- 87648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02176 13657 28796 29755 30910 | 14664 15296 19174 22092 27102 |
| 32462 44559 46860 68817 77537 | 37539 39465 45357 67988 89396 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2488 4174 4407 4768 5255 5773 6382 | 1125 2255 3259 4167 4210 6529 6608 |
| 7774 9204 9338 | 6866 7527 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0200 1831 2577 5581 5594 6444 7435 | 0802 2343 3241 4035 5364 5479 8637 |
| 8435 8812 9123 | 9074 9491 9603 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1422 3786 4952 6291 7148 8917 | 0106 1914 2967 4735 5853 7454 9354 |
| 0033 1676 3913 4956 6410 7370 9174 | 0144 1932 3038 4736 6026 7505 9361 |
| 0190 1957 3970 4990 6416 7453 9266 | 0434 2054 3123 4746 6450 7620 9420 |
| 0419 2295 4033 5035 6443 7475 9314 | 0583 2105 3189 4812 6694 7688 9550 |
| 0421 2325 4034 5038 6500 7587 9334 | 0640 2126 3403 4827 6788 7708 9617 |
| 0445 2334 4070 5104 6530 7847 9412 | 0663 2134 3534 4837 6812 7765 9723 |
| 0498 2400 4086 5212 6666 8098 9507 | 0877 2179 3901 4849 6943 8206 9855 |
| 0602 2506 4155 5393 6727 8370 9598 | 1042 2244 3924 4936 6982 8240 9857 |
| 0760 2536 4325 5491 6805 8401 9615 | 1065 2417 4071 5047 7014 8312 9975 |
| 0810 2627 4411 5702 6910 8437 9674 | 1134 2446 4257 5055 7124 8547 9995 |
| 0950 2889 4414 5747 6951 8456 | 1221 2499 4293 5120 7253 8712 |
| 1073 3296 4437 5776 6986 8486 | 1230 2537 4424 5172 7288 8841 |
| 1165 3565 4459 5816 7033 8507 | 1311 2670 4531 5563 7354 8890 |
| 1280 3592 4719 6067 7118 8659 | 1553 2690 4633 5702 7375 8986 |
| 1281 3671 4737 6195 7126 8671 | 1560 2911 4668 5808 7398 9038 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 219110 | 1st Prize Rs.50000/- 843500 |
| 2nd Prize Rs.7000/- 15096 | 2nd Prize Rs.7000/- 96330 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10694 28574 39378 55227 56083 | 00141 17238 17855 18723 59636 |
| 60174 82998 84696 87461 99362 | 75153 82629 83206 90904 92001 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0253 1956 3265 5129 5445 5612 6119 | 1494 1615 1625 3949 5740 5906 6244 |
| 6869 6902 7263 | 6749 7061 7390 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1052 1233 1257 2627 5073 5550 6507 | 1414 2079 2093 4145 4669 5091 6908 |
| 6568 8007 9269 | 8192 9613 9615 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1706 3225 4869 6676 7351 9203 | 0023 1243 3224 4597 5847 7896 9074 |
| 0039 1796 3259 4933 6694 7560 9332 | 0026 1393 3369 4642 6081 7962 9255 |
| 0233 1865 3560 5011 6768 7578 9448 | 0336 1454 3524 4782 6095 8307 9461 |
| 0471 1882 3701 5199 6780 7733 9604 | 0354 1481 3624 4883 6165 8317 9502 |
| 0732 1931 3754 5241 6812 8151 9655 | 0394 1586 3689 5035 6278 8509 9574 |
| 0840 2072 4038 5255 6926 8165 9750 | 0565 1629 3777 5104 6346 8513 9731 |
| 0946 2102 4130 5493 6934 8215 9774 | 0703 1749 3835 5266 6399 8614 9740 |
| 1088 2223 4166 5591 7052 8293 9785 | 0706 1853 3894 5267 6456 8682 9839 |
| 1145 2589 4180 5654 7091 8506 9864 | 0742 2095 3976 5515 6484 8771 9922 |
| 1218 2689 4263 5673 7147 8545 9939 | 0831 2256 4166 5527 6745 8861 9985 |
| 1395 2730 4343 5919 7154 8680 | 0895 2261 4240 5567 7163 8883 |
| 1404 2762 4392 6093 7165 8965 | 0972 2574 4260 5696 7415 8921 |
| 1429 3098 4560 6185 7182 9127 | 1183 2627 4271 5749 7569 8995 |
| 1658 3131 4761 6419 7221 9132 | 1210 2697 4348 5805 7604 9031 |
| 1685 3213 4776 6534 7290 9141 | 1219 2817 4579 5827 7801 9070 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 569253 | 1st Prize Rs.50000/- 546411 |
| 2nd Prize Rs.7000/- 74079 | 2nd Prize Rs.7000/- 95410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10565 10821 30085 46573 54774 | 10414 12607 33279 58087 59916 |
| 57809 68507 86127 97661 98958 | 68141 72870 75973 89069 90576 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0480 0736 1253 1351 3903 4521 4815 | 1959 2271 2430 2778 2801 4369 4461 |
| 5112 7013 7822 | 4499 6299 7681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0678 1020 1109 1257 2375 4624 5623 | 0891 2056 6844 6848 7325 7469 8499 |
| 5694 6508 8591 | 9045 9634 9868 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1662 2638 3997 5971 7602 9153 | 0002 1088 3533 4940 6406 7958 9553 |
| 0077 1728 2673 4002 6008 7656 9321 | 0059 1215 3661 5171 6574 7973 9569 |
| 0208 1852 2695 4262 6117 7799 9391 | 0232 1282 3689 5280 6585 8125 9591 |
| 0512 1911 2788 4315 6151 7968 9393 | 0237 1771 3698 5351 6667 8126 9674 |
| 0595 1920 2833 4365 6179 8003 9507 | 0375 1804 3970 5621 6727 8132 9707 |
| 0676 1981 2859 4632 6234 8034 9630 | 0525 1808 4055 5642 6832 8239 9778 |
| 0763 2064 3110 4900 6249 8080 9816 | 0537 1822 4112 5668 6887 8372 9848 |
| 0806 2211 3114 4979 6528 8178 9861 | 0544 1882 4146 5720 7116 8706 9911 |
| 0891 2440 3197 5216 6755 8234 9893 | 0629 2167 4270 5975 7131 8749 9942 |
| 0931 2446 3563 5223 6806 8517 9970 | 0746 2352 4277 6053 7152 8982 9977 |
| 1084 2516 3565 5239 7211 8752 | 0753 2466 4296 6054 7343 9039 |
| 1199 2521 3585 5274 7353 8839 | 0773 2576 4742 6079 7359 9168 |
| 1291 2570 3674 5298 7463 8854 | 0840 2996 4760 6101 7512 9412 |
| 1444 2604 3756 5524 7488 8922 | 0923 3101 4783 6163 7573 9498 |
| 1474 2613 3919 5560 7536 9130 | 1007 3277 4885 6284 7914 9551 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 167439 | 1st Prize Rs.50000/- 443940 |
| 2nd Prize Rs.7000/- 52715 | 2nd Prize Rs.7000/- 34674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01391 10596 34325 45942 64383 | 00587 10979 14339 30826 31851 |
| 78137 79309 81975 87141 97182 | 38137 41184 51898 81358 83135 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1812 2302 5124 5985 6263 6537 8831 | 0337 1781 4062 5980 6381 6472 8179 |
| 9215 9488 9731 | 8361 8457 8459 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0021 0104 1874 2532 3537 4215 4484 | 1183 2360 2540 3248 3910 4712 4966 |
| 5677 6071 8015 | 6340 8208 8757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1566 3340 4816 6129 7366 8884 | 0180 2091 3218 5117 6689 8017 9043 |
| 0064 1725 3693 4845 6155 7536 8903 | 0584 2133 3441 5127 6771 8107 9098 |
| 0107 1795 3705 5004 6253 7572 8989 | 0586 2182 3493 5139 6776 8134 9109 |
| 0330 1830 3803 5279 6634 7723 9278 | 0719 2283 3500 5210 6798 8298 9330 |
| 0479 1877 3908 5311 6678 7823 9332 | 0764 2314 3577 5263 6851 8302 9389 |
| 0489 1932 3925 5385 6732 7881 9715 | 0944 2345 3761 5376 7039 8334 9518 |
| 0497 1984 3930 5462 6870 7960 9723 | 0994 2426 3829 5550 7100 8371 9591 |
| 0549 2178 3948 5589 6883 7963 9765 | 1063 2459 3847 5671 7232 8434 9827 |
| 0813 2210 4029 5612 6955 8044 9894 | 1094 2555 3945 5735 7310 8469 9994 |
| 0819 2222 4219 5723 7009 8097 9962 | 1175 2646 3972 5917 7402 8687 9995 |
| 1054 2489 4436 5733 7107 8216 | 1247 2712 3978 6306 7414 8707 |
| 1104 2680 4627 5875 7210 8226 | 1277 2927 4090 6418 7497 8743 |
| 1121 2728 4709 5981 7220 8324 | 1351 3044 4702 6609 7846 8831 |
| 1229 2864 4720 6005 7311 8713 | 1642 3160 4895 6635 7856 8883 |
| 1366 2919 4753 6066 7333 8834 | 1663 3200 4935 6670 7965 8923 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/12/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735686 | 1st Prize Rs.50000/- 745982 |
| 2nd Prize Rs.7000/- 68975 | 2nd Prize Rs.7000/- 91279 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13899 24457 35353 46262 57101 | 12506 23883 34898 45569 56109 |
| 57618 68689 79654 81999 92599 | 67725 78790 89707 91580 91891 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2564 2702 2737 3205 5677 5802 6758 | 0366 1357 1898 1994 2669 3357 5195 |
| 7880 9237 9266 | 5631 7065 7281 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1858 2649 2916 3685 3818 4583 5406 | 0521 0641 0911 2079 5824 5874 7987 |
| 6992 9911 9975 | 9022 9302 9350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1743 2975 4554 6461 7939 9080 | 0040 2393 3778 5237 6240 7845 9397 |
| 0151 1918 3051 4957 6540 8034 9094 | 0475 2676 4084 5263 6366 8042 9418 |
| 0260 1995 3061 5310 6655 8226 9191 | 0618 2805 4087 5264 6443 8043 9483 |
| 0288 2012 3144 5496 6671 8254 9209 | 0662 2813 4411 5302 6457 8084 9496 |
| 0401 2017 3195 5752 6782 8270 9245 | 0800 2868 4438 5322 6632 8457 9560 |
| 0502 2052 3445 5925 7193 8278 9478 | 0996 2911 4679 5419 6863 8532 9720 |
| 0526 2142 3504 5940 7204 8291 9481 | 1100 2954 4686 5518 6927 8575 9754 |
| 0666 2166 3564 6025 7406 8543 9778 | 1168 3105 4707 5539 7038 8715 9810 |
| 0764 2229 3604 6032 7408 8692 9815 | 1336 3122 4803 5603 7066 8908 9882 |
| 1005 2403 3955 6188 7452 8740 9931 | 1532 3244 4863 5606 7571 9089 9927 |
| 1035 2415 4093 6337 7471 8882 | 1569 3273 4990 5873 7576 9114 |
| 1130 2451 4153 6370 7589 8885 | 1971 3277 5071 5886 7629 9178 |
| 1334 2610 4282 6408 7607 8943 | 1987 3292 5153 5964 7738 9267 |
| 1465 2739 4469 6414 7612 9012 | 2098 3375 5160 6010 7748 9378 |
| 1479 2917 4530 6425 7817 9051 | 2374 3680 5207 6113 7755 9385 |

26-12Pg3exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1





## శాంతి సమాధానం కలిగి ఉండాలి

### సిఎం జగన్ క్రిస్మస్ సందేశం

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. కిస్మస్ పర్వదినం సందర్భగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువులపట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు. సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఆయన పులివెందుల సీఎస్ఐ చర్చిలో తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతితో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.

# రాష్ట్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. రోమన్ కాథ్యలిక్, ప్రొటెస్టెంట్‌లకు చెందిన వివిధ ప్రార్ధనాలయాల్లో నిన్నటి రాత్రి నుంచే వేకువ జాము వరకు క్రిస్మస్ ప్రార్ధనలు జరిగాయి, రాష్ట్రంలోని చర్చిలన్నింటిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు. పలు చర్చిల్లో క్రీస్తు జనన ఘట్టాన్ని ఆవిష్కరించే దృశ్యాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేసారు. మరియతల్లి క్రీస్తును తన పొత్తిళ్ళలో ఎత్తుకుని ముద్దాడుతున్న శిల్పాలను ఏర్పాటు చేసారు. క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుంచే క్రీస్తు ఆలయాల్లో ప్రార్ధనలో నిర్వహించారు, అనేక ఆర్సీఎం చర్చిల్లోను, ఇతర డినామినేషన్‌ల మందిరాల్లోను దేవదూతగా శాంతాక్లాజ్ బహుమతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందచేస్తున్నారు. పర్వదినం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలియచేసేలా చర్చిల్లో బొమ్మలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్ధనలను నిర్వహించారు. హోంమంత్రి తానేటి వనిత, సమాచారశాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, జోగి రమేష్ తదితర మంత్రులు తమ నియోజక వర్గాల్లోని వివిధ చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, టిడిపి కార్యాలయాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. విజయవాడలోని పలు డినామినేషనులకు చెందిన క్రీస్తు మందిరాల్లో గుణదల మేరిమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, క్రీస్తు గీతాలను ఆలపించారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరాల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాఘవాపురంలోని పురాతన చర్చిలో ప్రార్ధనలు జరిగాయి. కోటగిరి లంకలో ఆర్సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ స్టార్ ఆకర్షణగా నిలిచింది. అన్నివర్గాల ప్రజలు ఏసుక్రీస్తును ప్రార్ధించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని ప్రధానప్రాంతాలమందిరాలకు భక్తులు పెద్ద ఎత్తునతరలివచ్చారు. ప్రకాశంజిల్లాలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. చీరాల, వేటపాలెం, పరుచూరు ప్రాంతాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది. విజయవాడ పాతబసీ_లోని సిఎస్ఐ చర్చిలోను, ఆర్సీఎం చర్చిలోను, నగరంలోని బాపిస్టు, ఎల్ఈఎఫ్ చర్చిల్లోను ప్రత్యేకంగా క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతపురం, కడప, కర్నూలు, ఉభయగోదావరి జిల్లాల్లోను, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు జిల్లాల్లోని క్రైస్తవ ఆరాధనాలయాలు, ప్రార్ధనా స్థలాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. రాష్ట్రంలోనిదాదాపు క్రైస్తవ దేవాలయాన్నింటి లోను క్రిస్మస్ సందడి కన్పించింది.



క్రిస్మస్ సందర్భంగా విద్యుత్‌దీపాలతో అలంకరించిన చర్చిలు

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ సురేష్‌రెడ్డి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్టోరియా గౌరి, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమలేఖ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తదితరులు కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేశారు.



## వరుససెలవులతో తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు

### పదిరోజుల టోకెన్లు పూర్తిగా కేటాయింపు, జనవరి 2నుండే సర్వదర్శనం టోకెన్లు జారీ




**తిరుమల,డిసెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో భాగంగా మూడవరోజు సోమవారం తిరుమలకు భక్తులు భారీగా చేరుకున్నారు. రోజు వారీగా దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు 80వేలమంది వరకు ఉండగా, ఎటువంటి టిక్కెట్లు, టోకెన్లులేని భక్తులు కూడా తిరుమలకు చేరుకొంటుండటంతో విపరీతంగా రద్దీ ఏర్పడింది. నిత్యాన్నదానంలో లక్షమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం ఇందుకు నిదర్శనం. సోమవారం ఉదయానికి తిరుమలలో భక్తులుభారీగా ఉన్నారు. ఉదయం నుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తుల వాహనాలు బారులు తీరాయి. భక్తుల సంఖ్య పెరగడంతో తనిఖీలు కూడా ఆలస్యమవుతున్నాయి. ఆఫ్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 1వ తేదీవరకు ఉన్న 4.23లక్షల టోకెన్లన్నీ సోమవారం ఉదయానికి జారీ చేసేశారు. ఈ టోకెన్లు పూర్తవడంతో ఇక జనవరి 2వతేదీ నుండే సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు తిరిగి పునరుద్ధరిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇదిలా ఉండగా వరుసగా శని, ఆది, సోమ వారాలు సెలవులు రావడంతో తిరుమలకు లక్ష మందికిపైగా భక్తులు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. లడ్డూ ప్రసాద వితరణశాలలో ఒక్కో భక్తునికి 2లడ్డూలు మాత్రమే ఇస్తున్నారు.

# భారత్‌ను అణుశక్తి దేశం చేసిన ఘనత వాజ్‌పేయిదే

## రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా భారతదేశానికి అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్‌దని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌అన్నారు. సంపన్నదేశాలు, అధిపత్య శక్తులు అభ్యంతరాల నడుమ దేశంలో అయిదు అణుపరీక్షలను నిర్వహించిన ఘనత ఆయనదన్నారు. భారత్ శాంతి కాముక దేశమనైప్పటికి, శత్రుదేశాలకు దీటుగా సమాధానం చేప్పే అణుశక్తి సంపద ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ ఆయన హైస్పీడ్ రహదారులను ఏర్పాటు చేసారన్నారు. దివంగత భారత మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పాయ్ జయంతిని రాజ్‌భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత వాజ్‌పాయ్ చిత్రపటానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్బారు హాలులో జరిగిన సమావేశంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ మాట్లాడుతూ వాజపాయ్ జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవం దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జరుపుకోవడం గొప్పవిషయమన్నారు. వాజ్‌పేయ్ ధైర్యవంతమైన చర్యలు ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వంగా, గౌరవంగా జీవించగలుగుతున్నామన్నారు. అణుపరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్ద శక్తులు ప్రపంచసమస్యల పరిష్కారానికి భారత దేశాన్ని ఆహ్వానించాయన్నారు. భారత్‌దేశం ఏ దేశంతో యుద్ధం చేయదని, ఇతర దేశాలు దాడికి వస్తే గట్టిగా తిప్పికొట్టగలమని ఆయన ప్రపంచదేశాలకు తన నిర్ణయంతో స్పష్టం చేసారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అన్నారు. వాజ్‌పేయ్ స్ఫూర్తితో తమ ప్రభుత్వంలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందిస్తూ వారికి అవగాహన కల్పించడానికి కృషి జరుగు తుందన్నారు. సమాజంలో అవినీతికి చోటులేదన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం, సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందని ఈ రోజుమనకు గుర్తు చేస్తుందన్నారు. దేశంలో 60ఏళ్ళుదాటిన వారికి ఉచితంగా బియ్యం, గ్రామీణ రహదారుల అభివృద్ధి ఆయన కృషిచేసారని తెలిపారు. గవర్నర్‌ప్రత్యేకప్రధాన కార్యదర్శి అశోక్ సింఘాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏసు ప్రేమను అందరికి పంచుదాం

### పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి ప్రార్ధనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. ఆదివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరగుతోంది. ఇక్కడి ఫాస్టర్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆర్‌సిఎం చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. ఇక్కడి చర్చిలో సోమవారం ఉదయం రేణిగుంటలోని ఎస్టి జాన్ లూథరిన్ చర్చి, ప్రేయర్ టవర్ చర్చలో ప్రార్ధనలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు.

**మేరీమాత నామస్మరణలో నిమగ్నం:** పట్టణంలోని



పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు, మహిళలు మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార ్ధనల్ని ఫాస్టర్, కమిటి సారథ్యంలో నిర్వహించారు. ఎంఎల్‌ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధు సూధన్‌రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల పనితీరు మెరుగుకు పుస్తకావిష్కరణ



సోమవారం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇస్రో ప్రతినిధులు

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇస్రో ఇంజనీరింగ్ విభాగాన్ని పటిష్టం చేయడం, తద్వారా శాస్త్రవేత్తల పనితీరును మెరుగుపరచడం కోసం ఫీస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌లో ఈ పుస్తకాన్ని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, ఎఐసిటిఈఫ్ ఛైర్మన్ ప్రొఫెసర్ సీతారాములు ఆవిష్కరించినట్లు సోమవారం ఇస్రో ప్రతినిధులు పేర్కొన్నారు. ఇంట్రడక్షన్ టు ఫినయిట్ ఎలిమెంట్ అనాలసిస్ ఆధ్వర్యాన ఇంజనీరింగ్ స్టుడెంట్ల కోసం ఈ పాఠ్య పుస్తకాన్ని సోమనాథ్‌తో పాటు విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్‌ల సంపాదకీయంతో రూపొందించారు. పరిమిత మూలక విశ్లేషణ రంగంలో ఉన్న నిపుణులు దీన్ని రచించారు. సాఫ్ట్‌వేర్ వినియోగం ద్వారా వాణిజ్యపరంగా లభించే ఇతర పరిమిత ఎలిమెంట్ ప్యాకేజిలతో పోలిస్తే ఇది తక్కువ ధరకే విక్రయించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆత్మనిర్భర్ భారత్ కోసం విస్తృత శ్రేణి ఇంజనీరింగ్ సమస్యలను పరిష్కరించడం, సాఫ్ట్‌వేర్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం దీని లక్ష్యంగా చెబుతున్నారు. నేషనల్ ఫినిట్ ఎలిమెంట్ డెవలపర్ (ఫీస్ట్) ప్రతి సంవత్సరం యూజర్స్ మీట్ నిర్వహిస్తుందని, దీనిద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో విద్యార్థులు మరియు ప్రాక్టీస్ చేసే ఇంజనీర్లను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ఈ పుస్తకం రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలకు ఉపయోగకరంగా ఇది ఉంటుందని పేర్కొన్నారు.

ఇస్రో ప్రధాన కార్యాలయంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సంపాదకత్వం వహించిన ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్. ఉన్నికృష్ణన్ నాయర్‌తో పాటు ఇస్రో సైంటిఫిక్ సెక్రటరి శాంతను పటావుదేకర్, ప్రొఫెసర్ టిజి సీతా రామ్, పబ్లిషర్ తరపున స్ప్రింగర్ నేచర్ స్వాతి మెహరిషి, విఎస్ ఎస్‌సి డిప్యూటీ డైరెక్టర్ సిరాజుద్దీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఎక్స్‌ప్రెస్ సహా తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** విశాఖపట్నం-న్యూఢిల్లీ-విశాఖపట్నం మధ్య తిరిగే ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న మూడో రైలు మార్గానికి సంబంధించిన సాంకేతిక పనుల కారణంగా రైల్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఖాజీపేట-బల్హార్షా సెక్షన్‌లోని హసన్ పర్తిరోడ్-ఉప్పల్ స్టేషన్ మధ్య జరుగుతున్న మూడో రైలు మార్గం ప్రీ-నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున విశాఖపట్నం-దువ్వాడ- విజయవాడ-వరంగల్లు-బల్హార్షాల మీదుగా రెగ్యులర్ గా తిరిగే పలు రైలు సర్వీసులను, విజయనగరం-రాయ్‌గడ్-తిర్లాఘర్-రాయ్‌పూర్-నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. విశాఖపట్నం-న్యూఢిల్లీ-విశాఖపట్నంల మధ్యతిరిగే నెంబర్ 20805/06 ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 01 నుంచి 12 వరకు విజయనగరం- రాయ్‌పూర్-నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించామన్నారు. అలాగే జనవరి 01, 11 శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి గాంధీధామ్‌కు బయల్దేరే నెంబర్ 20803 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 07న ఆదివారం గాంధీధామ్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 20804 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలును, జనవరి 01, 05, 08, 12 తేదీల్లో మంగళ, శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి హాజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12803 స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 07, 10 తేదీల్లో బుధ, ఆదివారాల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 12804 స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌రెస్ రైలు సర్వీసులను, జయనవరి 07 ఆదివారం పూరి నుంచి ఒఖాకు బయల్దేరే నెంబర్ 20819 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో బుధవారాల్లో ఒఖా నుంచి పూరి వెళ్లే నెంబర్ 20820 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విజయనగరం, రాయగడ, తిత్లాఘర్, రాయ్‌పూర్, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఇదిలా ఉండగా సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో సాంగ్లీ-మిరజ్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి జనవరి 06 వరకు తిరుపతి- కొల్హాపూర్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బెల్గాం-కొల్హాపూర్-బెల్గాంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు జనవరి 06 వరకు తిరుపతి-బెల్గాం-తిరుపతిల మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

# రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

## ప్రజలకు 10 ఇచ్చి 100 రూపాయలు లాకున్న జగన్‌మోహన్‌రెడ్డి

### నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

**బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, ఎదురుచెప్పిన వారిని అణగదొక్కడమే కాకుండా ఇబ్బంది పెట్టే నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. బద్వేలులో బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన నెల్లూరు జిల్లా ఇబ్బందిపెట్టడమేకాకుండా బయటకు పంపే కార్యక్రమాలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి సాటి లేరన్నారు. ఈసారి కడప జిల్లాలో తెలుగుదేశం జెండా ఎగురవేయడమే కాకుండా పులివెందులలో కూడా జగన్‌ను ఎదుర్కొనే నాయకులు సిద్ధంగా ఉన్నారని గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి ఎన్నికలలో మార్పులు తధ్యమన్నారు. రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న నాయకులు జగన్ అని



మాట్లాడుతున్న నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలనకన్నా నియంత పాలన సాగుతుందని ఎదురుచెప్పినవారిని ఇబ్బంది పెట్టేలా ముఖ్యమంత్రి తయారయ్యారని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో టీడీపీ, జనసేన పొత్తుతో రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ సాధించి వైసీపీకి గుణపాఠం చెబుతామన్నారు. ప్రజలకు ముఖ్య మంత్రి రూ.10లు ఇచ్చి 100లు లాక్కునే విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్నదని అందుకే నియోజకవర్గంలో మార్పులు చేర్పులు చేపడుతున్నారని ఈ ఎన్నిక టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుందన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యేలను విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన స్వస్తి పలికారని, ఆయన భజన చేసేవారిని నెత్తిన ఎక్కించుకోవడం, మిగిలిన వారిని చిన్న చూపు చూడడం సమంజం కాదన్నారు. వీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని ఆనాడు రాజకీయాలు వేరు, నేటి రాజకీయాలు వేరన్నారు. అప్పట్లో జగన్ మోహన్‌రెడ్డి రాజకీయం ఉండి ఉంటే ఎన్నో మార్పులు జరిగేవని, ఒక నిబద్ధతతో రాజకీయాలు చేశామని ఇలాంటి రాజకీయాలు ఎన్నడూచూడలేదని, కక్ష సాధింపునకు ప్రాధాన్యత ఇవ్వడం, అభివృద్ధికి వెనకడుగు వేయడం లాంటివి జగన్ చేస్తున్నారని ఎమ్మెల్యేలుమండిపడ్డారు. ప్రభుత్వం పైవ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, జయం టీడీపీదేనని అన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొనడంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి

## సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢీల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఈ ఏడాది (జనవరి 26, 2023) ప్రదర్శించిన ప్రభల శకటంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి లభించిందని సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ చెప్పారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో శివకేశవ యూత్, గ్రామస్థుల సంయుక్త ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ద్వారా గుర్తింపు లభించిన బృంద అధికారులకు, కళాకారులకు, సభ్యులకు ఆదివారం సన్మానం జరిగింది. గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తాను కూడా కోనసీమలోని రాజోలు వాసి కావడంతో గణతంత్ర దినోత్సవం వేడుకలలో కోనసీమ ప్రాంతం నుండి ఒక ప్రదర్శన నిర్వహించాలనే ఆలోచన ఆరు సంవత్సరాల క్రితమే వచ్చిందన్నారు. అయితే గణతంత్ర వేడుకల ప్రదర్శనను 11 మంది విశిష్ట వ్యక్తుల కమిటీ పరిశీలిసు_ందని ఏకాదశ రుద్రుల ప్రభల శకటాన్ని ప్రదర్శిస్తే మంచి ఫలితం లభిసు _ందని భావించామన్నారు. దీనిపై గంగలకుర్రు అగ్రహారం శివకేశవ యూత్ సభ్యులను సంప్రదించి, వారి సహకారంతో



పూర్తిగా అవగాహన చేసుకుని పూర్వపరాలు సేకరించి, ప్రభ, ఆకృతి, ఎత్తు, వాహనం ఊరేగించే విష యంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. చిన్నతనం నుండి తనకు, తన కుటుంబానికి ఎంతో ఆధ్యాత్మిక పథం, చింతన ఉందని, దీపావళికి బాణాసంచా సామాగ్రి ఎక్కువగా తయారు చేసేవారమని, శివకోడు వెళ్లే మార్గంలో ఉన్న పుంతలో ముసలమ్మ ఉత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేవారని, మేము తయారు చేసుకున్న బాణాసంచాను అమ్మవారి గుడికి విరాళంగా ఇచ్చేవారమన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ నుండి గత 20 ఏళ్ళ నుండి గణతంత్ర వేడుకల ప్రదర్శనలకు ప్రాతినిధ్యం వహిసు _న్నానని చెప్పారు. అయితే ఈ ఏడాది ప్రదర్శించిన ఏకాదశ రుద్రుల ప్రభల నమూనా తనకెంతో సంతృప్తినిచ్చిందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కోనసీమ ప్రాంత వాసుల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేటట్లు ప్రభ తయారీపై తన సహాయకులైన గంటా మధు తదితరులకు చెప్పడంతో వారు కూడా అంగీకరించామన్నారు. అయితే ప్రభల శకటం ప్రదర్శించడానికి సాంకేతికరమైన ఇబ్బందులు వచ్చాయని వాటిని ఏకాదశ రుద్రుల అనుగ్రహంతో అధిగమించామన్నారు. అలాగే కోనసీమ ప్రాంత వరిచేల పచ్చదనాన్ని కనిపించేలా ఒక సెంటు భూములో వరి పెంచి యధాతథంగా అక్కడికి తీసుకు వెళ్ళామని, కోనసీమ కొబ్బరి చెట్టును బ్యాక్ గ్రౌండ్ సీనరీ కనిపించేందుకు సజీవమైన కొబ్బరి చెట్టును తీసుకు వెళ్లి ప్రత్యేకంగా రూపొందిం_చామన్నారు. ఇన్ని చర్యలతో పాటు ఏకాదశ రుద్రుల ఆశీస్సులతో ప్రభల శకటానికి కీర్తి లభించిందన్నారు. దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపదీ ముర్మ్ స్వతహాగా శివ భక్తురాలు కావడంతో ఏకాదశ రుద్రుల ప్రభల శకటం వస్తుండటంతో తన్మయత్వం చెందడం తమ కష్టానికి ఫలితం దక్కిందన్నారు. అనంతరం గంగలకుర్రు అగ్రహారంతో పాటు కోనసీమలోని పలు ప్రాంతాల అభివృద్ధి కారకుడు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌కు ఘన సన్మానం జరిగింది. అలాగే శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యానికి కూడా సన్మానం చేశారు. ఈ బృందంలో పనిచేసిన నృత్య కళాకారులకు, ప్రతీ ఒక్కరికీ గ్రామస్థులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగలకుర్రు సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్ మట్టపర్తి చంద్రశేఖర్, ఎంఎం శెట్టి, అడబాల బాబ్జి, పెద్దిరెడ్డి సతీష్, విత్తనాల శేఖర్, రాయుడు కృష్ణ మహేష్, మట్టపర్తి రెడ్డమ్మ, శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వార్త

ప్రతి ఆధ్యాత్మిక ధోరణి వెనుక రాజకీయ భావన దాగి ఉంటుంది.

-థామస్ మాన్

# మాటలు కాదు చేతలు కావాలి!

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు, ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు సాహసించక పోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో మోసాలకు గురవుతున్నా తమకర్మకు తామే బాధపడి మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. ఇటీవలకాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు రాజకీయాలకు అతీతంగా అన్నదాతలు ముందుకు వస్తున్నారు. అవి ఆయా సందర్భాలను బట్టి అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరగడం లేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా చూసినా అధిక మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయే వారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారంటే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకమో అయితే రైతులు నిస్సహాయులైపోతున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఏ పరిస్థితిలో వదిలిపెట్టే ప్రసక్తి లేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తూనే ఉన్నారు. మొన్న తెలంగాణ నూతన ముఖ్యమంత్రి నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు. రైతులను మోసం చేసేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. ఇప్పుడే కాదు గత రెండు, మూడు దశాబ్దాలుగాముఖ్య మంత్రులు,మంత్రులు ఈ హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కొందరు నకిలీ విత్తనాల వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు. అందులో కొందరు జైళ్లకు పోయి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు ఈ నకిలీ విత్తన వ్యాపారులకు ప్రభుత్వమన్నా, చట్టాలన్నా ముఖ్యంగా అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లాయని చెప్పొచ్చు. అందుకే యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. కొన్ని నిషేధించిన విత్తనాలను కూడా నిరాటంకంగా అమ్ముకుంటున్నారు. కూరగాయల విత్తనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలను ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతుంది. ప్రస్తుతం తెలంగాణలో రబీ సీజన్ ఆరంభమైంది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా ఈ నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా రైతులు ఈ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అసలు విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఉన్న చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప నకిలీవో, నాణ్యమైనవోననే విషయం బయటపడే అవకాశాలు లేవు.కానీ కీలకమైన ఈ పరీక్షలు అవసరం మేరకు జరగడం లేదు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమేకాక అన్నదాతలను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశాల్లో తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారు అధికశాతం ఉన్నారు. నకిలీలపై ఉక్కుపాదం మోపుతామని రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావల్సింది చేతల్లో చూపాలి.

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.

స్వామి చిన్మయానంద

తెలివైన మనసు, వయసు తీసుకుపోయిన దానిని గురించికాక, అది వదిలిపెట్టిన దానిని గురించి విలపిస్తుంది.

విలియం వర్డ్స్‌వర్త్

# కల్తీకాటుతో ప్రజారోగ్యం విలవిల

**ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివా రించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరి కట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైన చర్య. ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో ఆరోగ్యసమస్యల మధ్య ఆర్థిక ఇబ్బందుల మధ్య మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారు అనారోగ్యం పాలైతే వారి బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలి. అయితే ఇలాంటి సలహాలు వినడానికి ఇంపుగానే ఉంటున్నాయి. అలసత్వం పనికి రాదు. ప్రభుత్వాలు, ప్రజలు సమిష్ఠిగా సమస్యను పరిష్కరించడంలో తోడ్పాటునందించాలి. పలురకాల ఆరోగ్య సమస్యలకు "కల్తీ" పాత్ర వహిస్తున్న నేపథ్యంలో కల్తీ నివారణ విషయంలో తగిన శ్రద్ధతీసుకోవాలి. నిత్యావసర వస్తువులే కల్తీకి లక్ష్యంగా చేసుకోవడం జరుగుతున్నది. సరఫరా తక్కువగా ఉండి,డిమాండ్ ఎక్కువగా ఉండి, మధ్య, దిగువగా ఉండి,మధ్య, దిగువ తరగతి ప్రజలు కొనలేని స్థితిని ఆసరాగా చేసుకుని సృష్టించిన అనైతికమైన ప్రక్రియకు వినూత్న పర్యాయపదమే "కల్తీ". లాభాపేక్షతో కొంత మంది స్వార్థపరులు పేద ప్రజల బడ్జెట్‌కు వీలుగా,ఆహార పదార్థాల్లో హానికరమైన పదార్థాలు కలపడం,ఆకర్షణ కోసం,అసలు రంగును తలపించే విధంగా కృత్రిమమైన రంగులు మిళితం చేసి,రుచికోసం,నిల్వకోసం రకరకాల రసాయనాలను కలిపి, అత్యంత చాకచక్యంగా ప్రజల ముందు కల్తీప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నారు.కాయాకష్టం చేసి అష్టకష్టాలు పడి సంపాదించిన డబ్బుతో కల్తీసరుకులను కొని, రోగాలను కొని తెచ్చుకుంటున్నాం.నిత్యావసరాలు నిత్యనరకప్రాయంగా మారిపోయాయి.పాలు కల్తీ, నీరు కల్తీ,కూరగాయలు,పండ్లు,బియ్యం అన్నీ కల్తీ మయమే. కల్తీకి అనర్హమైన వస్తువంటూ ఏదీ లేదు.అంగట్లో కల్తీని కొని ముంగిట్లోకి తెచ్చుకుంటున్నాం. కల్తీని ఆరగించి, శరీర అవయవాలను రోగాలతో నింపి పూర్ణాయుష్షును అల్పాయుష్షుగా మార్చేస్తున్నాం.'రవి గాంచని చోటు కవి గాంచును' అనే కల్తీ విషయంలో అక్షర సత్యం.కల్తీని చవిచూడని ఆహార పదార్థామంటూ ఈ భూప్రపంచలో లేనేలేదు. కల్తీ వ్యాపారుల ఘరానా మోసానికి ఘోరంగా బల్తైపోతున్నాం. ఈ తప్పెవరిది. శిక్షెవరికి? కల్తీ కారకులు కోటీశ్వరులౌతుంటే, అమాయకులేమో బలిపీఠం మెక్కుతున్నారు. ఈ దారుణ కల్తీ ఘోరకృత్యాలు ఇంతింతై వాటుడింతై..అన్నట్టుగా దినదిన ప్రవర్థమానమై వెలుగొందుతున్నాయి.విపణి వీధులన్నీ కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.అయినా చలనం లేని వ్యవస్థ చేష్టలుడిగి చూస్తున్నాది. కల్తీరాయుళ్ల స్వార్థచింతనకు రెక్కలొచ్చాయి. అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైన మార్కెట్ వ్యవస్థలో చెమటోడ్చి,కష్టించిన రైతన్న శ్రమ ఫలితమంతా దగాకోరుల భోషాణాల్లో స్వర్ణకాంతులీనుతున్నది. ఆరుగాలం కష్టించిన రైతన్న అప్పుల తిప్పలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే,పంటచేలో తయారైన నికార్సయిన సరుకంత స్వార్థపరుల చేతుల్లో కల్తీగా మారి, కాలకూట విషంలా జనం ఊపిరి తీయడం ఘోరం. మానవ జీవితమే కల్తీమయమైన దారిలో పయనిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో ఆద్యంతాలు కనుగొనడం కూడా అసాధ్యమైన అవినీతి ప్రక్రియగా మారిన కల్తీ గురించి ఎంత చెప్పినా తక్కువే. సంపూర్ణ పౌష్టికాహారంగా పేరొందిన 'పాలు' హానికారకాలతో విషతుల్యమౌతున్నాయి. పాలల్లో పలురకాల టాక్సిన్లు కలపడం ద్వారా ప్రజారోగ్యం పడకేస్తున్నది. మనకు లభిస్తున్న పాలతో 60శాతం పైగా కల్తీనిండి ఉన్నది. చిన్న పిల్లలు ఇలాంటి పాలు త్రాగడం ద్వారా బాల్యంలోనే అనేక రోగాలకు గురౌతున్నారు. పాలలో యూరియా, అమ్మోనియం సల్ఫేట్ వంటి హానికారకాలను కలపడంవలన కేన్సర్, జీర్ణ కోశవ్యాధులు ప్రబలుతున్నాయి. పాల చిక్కదనానికి స్టార్చ్, పాలు త్వరగా చెడిపోకుండా కాస్టిక్ సోడా కలుపుతున్నారు.



పాల చిక్కదనాన్ని ఎస్.ఎస్.ఎఫ్.స్కేలు ద్వారా గుర్తిస్తారు. వాషింగ్ సోడా, బేకింగ్ సోడా వంటివి పాలతో కలిపి కలుషితాలు, కృత్రిమ పాల తయారీలో యూరియా, డిటర్జెంటులను ప్రధానంగా వినియోగిస్తున్నారు. బెల్లంతో చాక్‌పౌడర్, వాషింగ్ సోడా, టీ పొడిలో వాడేసిన టీపొడి, ఇనుపరజను కలపడం, కాఫీపొడిలో చింతగింజల పౌడర్‌ను కలపడం, అద్భుతమైన రుచికోసం చకోరీని కలపడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులు,పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కందిపప్పులో కేసరి పప్పులో కలవడం వలన బ్రెయిన్ కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. రంగు కోసంమెటనిల్ రంగు కలపడం వలన పలు రోగాలు వస్తున్నాయి.కృత్రిమ రంగుల వలన లివర్, కిడ్నీ వ్యాధులు తలెత్తుతున్నాయి. ఆవాల్లో బ్రహ్మ జెముడు, మిరియాల్లో బొప్పాయి గింజలు,కారంలో రంపపు పొడి లేదా ఇటుకల చూర్ణ, గోధుమ పిండిలో గంజిపొడి, వేరుశనగలో పత్తి గింజల నూనె, యాలకుల్లో ఎండిన ఆకుల చూర్ణం వంటి ఇతర పదార్థాలను మిళితం చేసి కల్తీకి పాల్పడుతున్నారు. కల్తీ గోధుమ పిండి వలన ఉదర సంబంధ వ్యాధులు ఏర్పడుతున్నాయి.పక్వానికి రాని పండ్లను కార్బైడ్ వంటి రసాయనాలతో మగ్గబెట్టడం వలన కలిగి దుష్ఫలితాల గుంచి అవగాహన చేసుకోవాలి. అధిక ధరలు గల నూనెల పేరుతో నాసిరకం నూనెల తయారీ, తక్కువ ధర గల నూనెలతో కల్తీమయం చేసి, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బ్రాండెడ్ నూనెలుగా విపణిలో చెలామణి చేస్తున్నారు. ఒక సారి వినియోగించిన నూనెలను మరలా వినియోగించే విధంగా నరికొత్త పద్ధతుల్లో నూనెలను కల్తీ చేస్తున్నారు. మనం ఉపయోగించే నూనెల్లో దాదాపు 10 నుంచి 20 శాతం వరకు కల్తీమయమేనని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి కూడా కల్తీమయమైపోతుంది. కల్తీ ఆహార పదార్థాల వాడకం వలన కేన్సర్, పక్షవాతం,పలురకాల చర్మ సంబంధమైన సమ్యలు ఏర్పడుతున్నాయి. శరీర అవయవాలు చెడిపోయి అకాల మరణాలు సంభవిస్తున్నాయి.కల్తీ ఆహారపదార్థాల నుండి ప్రజలను రక్షించడానికి 1954లో అమల్లోకి వచ్చిన ఆహారకల్తీ చట్టం లక్ష్యాలు నెరవేరలేదు. సరికొత్త చట్టం ఆవశ్యకత,అమలులో చిత్తశుద్ధి అవసరం.డబ్బుపోయినా సరిపెట్టుకోవచ్చు.ఆరోగ్యాలు చెడి,రోగాలతో ఆసుపత్రుల పాలైతే ఆదుకునే నాథుడెవరు? ఖరీదైన వైద్యానికి తట్టుకోలేక, కిడ్నిలుచెడి, కేన్సర్,అల్సర్,ఉదర,శ్వాసకోశ వ్యాధులు పట్టి పీడిస్తే, వైద్యం చేయించుకునే స్థోమత లేక గతిస్తున్న మధ్య తరగతి ప్రజల దయనీయ గాథలు కంటికికనబడవు. చిరుప్రాయంలోనే కంటిచూపు పోవడం, పక్షవాతం, గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు ప్రబలుతుంటే భావితరాల భవితవ్యం ప్రశ్నార్థకమౌతున్నది. మనం త్రాగే నీరుకూడా కల్తీమయం, వ్యాపారమయమైపోయింది. పూర్వకాలంలో చెరువుల్లో,బావుల్లో నీటినిత్రాగి ఆరోగ్యంగా ఉండే మనం ప్రస్తుతం స్వచ్ఛమైనజలం పేరుతో విక్రయించేనీటిని తాగుతున్నాం.సరైన నాణ్యతా ప్రమాణాలు లేని నీటిని వినియోగించడంవలన ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తుతున్నాయి.నీటిలో ఉండే ఉప్పు,సీసంవంటి హానికారకాలతో పాటు ఆరోగ్యానికి ఉపకరించే ఖనిజాలు ఆర్.ఓ ప్రక్రియలో తొలగించబడతాయి.అయితే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వ్యాపార దృక్పథంతో నీటిని అమ్మడంనేరం, స్వచ్ఛమైన నీటిలో పిహెచ్ విలువ 7గా ఉంటుంది. వివిధ దేశాల్లో వినియోగించే స్వచ్ఛజలం పిహెచ్ విలువల్లో స్వల్ప మార్పులుంటున్నాయి.మన దేశం లో ప్రస్తుతం ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న ఆర్వోప్లాంట్లను తరచూ తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను కాపాడాలి. నీటిని పరీక్షించే కిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. భారతదేశం లాంటి ఎన్నోదేశాల్లో కల్తీ నియంత్రణ చట్టాలున్నాయి. వీటికితోడు వినియోగదారులు చట్టబద్ధమైన హక్కులపైన పోరాడితే ఒరిగేదేమీఉండదు. ప్రజల భాగస్వామ్యం, సమిష్టి బాధ్యత లేని ఏ ఉద్యమమైనా విఫలంగాకతప్పదు. ఆహార పదార్థాల కల్తీవిషయంలో కూడా ప్రజాస్పందన అవసరం. ప్రాణాలకు పెను ముప్పుగా ఏర్పడిన కల్తీ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరికట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైనచర్య.ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి. •

# గృహ కార్మికుల వ్యథలు తీరేదెన్నడు?

ఐ.ప్రసాదరావు

జమన కంటికి కనిపించే అనేక అసంఘటిత రంగంలో పనిచేసేవారిలో గృహ కార్మికులు ఒకరు. ప్రపంచ వ్యాప్తంగా 76 మిలియన్ల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు ప్రపంచ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) గణాంకాలు చెబుతున్నాయి. మనదేశంలో సుమారు 40లక్షల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల్లో చంటి పిల్లల సంరక్షణకు, ఇల్లు శుభ్రం చేయడానికి, పాత్రలు కడగడానికి, బట్టలు ఉతకడానికి, ఇస్త్రీ చేయడానికి, ఇంటికి కాపలా కాయడానికి, పెంపుడు జంతువుల సంరక్షణ నిమిత్తం, గార్డెనింగ్ చేయడానికి వృద్ధులను, అనారోగ్యవంతులకు సేవలు అందించడానికి, కారు డ్రైవర్లుగా, బయట నుంచి వస్తువులు తేవడానికి, కిరాణా, కూరగాయలు తేవడానికి ఇలా పలు పనులు చేయడానికి కొన్ని లక్షల మంది వివిధ కుటుంబాల్లో గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు ఈ ఉపాధిని వ్యక్తిగతంగా ఏదైనా సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పొందుతున్నారు. ముఖ్యంగా 24.7 సెలవులు, హక్కులు, సరైన వేతనాలు, సౌకర్యాలు లేకుండా పనిచేస్తూ తమ దైనందిన జీవితాన్ని దీనంగా గడుపుతున్నారు. కనీస వేతన చట్టం, పనిగంటలు కూడా వీరికి తెలియవు అంటే అతిశయోక్తికాదు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు, బడుగు బలహీన వర్గాల నుంచి అందునా బాలికలు మహిళలు ఈ వృత్తిచేపడుతూ తమ జీవిత అవసరాలు తీర్చుకోవడానికి గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల వయస్సు నుంచి వృద్ధాప్యం ఉన్నవారు వరకు ఈ వృత్తిలో ఉండుట గమనార్హం. పగలు రాత్రి తేడా లేకుండా, పనిగంటలు లేకుండా నెలకు ఇరవై వేల నుంచి నలభైవేల వేతనాల మధ్య పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కనీస వేతన చట్టం, మెటర్నిటీ చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం అమలు చేయాలి. ముఖ్యంగా అవగాహన కల్పించాలి. కేర్ సర్వీస్‌లో సేవలు అందిస్తున్న ఈ గృహ కార్మికుల పట్ల పలువురు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వీరికి సరైన వేతనాలు, పనిగంటలు, సక్రమంగా పనిచేయడానికి సరైన వసతులు ఏర్పాటు చేయాలి. గృహ కార్మికుల్లో మూడోవంతు అనగా 76.2 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. కేవలం ఒక వంతు మాత్రమే మగవారు గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిలో అధికశాతం అనగా 81 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. గృహకార్మికుల సంరక్షణకు సరైన చట్టాలు చేయాలి. అమలు చేయాలి. పోలీసులు, న్యాయవ్యవస్థ వీరి రక్షణకు కావలసిన చర్యలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాల ద్వారా వీరికి అవగాహన కల్పించాలి. పనిచేయించుకునే యజమానులు, సంస్థలు కూడా గృహ కార్మికుల సంరక్షణకు సరైన చర్యలు చేపట్టాలి. గృహకార్మికులు బానిసలు కారు అనే భావన మరువరాదు.అలాగే వివిధ రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లిన గృహకార్మికుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా గృహ కార్మికులుగా మన దేశ ప్రజలు కూడా మారకూడదు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందరికి అందుబాటులోకి తేవాలి. నైపుణ్యాలు అభివృద్ధిపరచాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అవసరమైన మేరకు సంక్షేమ పథకాలు అందించాలి. పరిశ్రమలు స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా ఈ గృహకార్మిక వ్యవస్థను సాధ్యమైనంత వరకూ తగ్గించవచ్చు. బడ్జెట్లో ఎక్కువ నిధులు మంజూరు చేయడమే చాలా సమస్యలకు పరిష్కారం. ఆత్మనిర్భర్ భారత్‌గా భవిష్యత్తులో భారత్ వెలుగొందుతుంది. •

# ప్రజావాక్కు

## తక్షణమే పదోన్నతులు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో పాఠశాలవిద్యాశాఖలో వివిధ స్థాయిల్లో అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిఓ నెం.5 ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల పదోన్నతులు ఇచ్చినప్పటికీ కేవలం రెండో మల్టీజోన్‌లో కోర్టుకేసు కారణంగా ఇవ్వలేదు.దీనివల్ల 750 జీహెచ్ఎమ్ పోస్టులు ఖాళీగా ఉంటూ విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో టీచర్ల ప్రమోషన్లు చేసి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఏ శాఖలో లేని విధంగా విద్యాశాఖలోనే ఏ పోస్టులో నియమింపబడిన టీచర్లు అదే పోస్టులోనే రిటైర్ అవుతున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వెంటనే రెండో మల్టీజోన్‌లో ఆగిపోయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల పదోన్నతులు చేపట్టి విద్యా ప్రమాణాలు కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

## రెజ్లింగ్ సమాఖ్యపై వేటు

భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గం అత్యుత్సాహ నిర్ణయంతో కేంద్రం స్పందించి సస్పెన్షన్ విధించింది. ఇటీవల జరిగిన డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ కొత్త ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. కొత్త కమిటీపై తీవ్రంగా స్పందించిన రెజ్లర్లు తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్న ట్లు ప్రకటించారు. రెజ్లర్ల పోరాటంతో పాటు సమాఖ్య ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ తక్షణమే స్పందించడం స్వాగతించదగ్గ నిర్ణయం.అయితే సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలు ఉంటేనే మహిళా రెజ్లర్లకు మెరుగైన రక్షణ ఉంటుందన్న మహిళా రెజ్లర్ల డిమాండ్ నెరవేరాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## దళిత దివ్యాంగులకు దళితబంధు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో దళితబంధు దరఖాస్తులు స్వీకరించడంతో గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా దళిత దివ్యాంగులు, దళిత తెలంగాణ ఉద్యమకారులు, దళిత ఉన్నత విద్యావంతులు దరఖాస్తులు చేసుకొని బ్యాంకులలో ఖాతాలు తెరిచి గ్రౌండింగ్ వర్క్‌పూర్తి చేశారు. ముఖ్యమంత్రి దీనికి నిధులు విడుదల చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## బుసలు కొడుతున్న ర్యాగింగ్

హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం అయిన హన్మకొండ జిల్లాలో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైనటువంటి విద్య నందిస్తున్న కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది.ఒకప్పుడు కాకతీయ మెడికల్ కాలేజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎక్కువగా ర్యాగింగ్ జరిగేది. ర్యాగింగ్ చేయబడ్డ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడాగలవు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ మహిళా హాస్టల్స్‌లో అధికంగా ర్యాగింగ్ జరుగుతున్నది. అన్ని విభాగాలకు పాకుతుంది.ముఖ్యంగా మహిళాహాస్టల్‌లోనే ఈ ర్యాగింగ్ అనేది సాగుతున్నట్లు తెలుస్తుంది.మొత్తం 84మంది సీనియర్స్ విద్యార్థినిలు ర్యాగింగ్ చేసినందుకుగాను వారిని సస్పెండ్ చేయడం యూనివర్సిటీ చరిత్రలోనే మొట్టమొదటిసారి .

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

## ఆన్‌లైన్ గేమ్స్‌తో బహుపరాక్!

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది.అదేమిటంటే కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లి దండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు.ఈ సంఘటనకు కేవలం ఆవిద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం.దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలోఉండి బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## పోటీతత్వం పెరగాలి

దక్షిణాది రాష్ట్రాలకు ప్రోత్సాహకం అవసరం అయితే డిలిమిటేషన్‌లో లోక్‌సభఅసెంబ్లీ ఎన్నికలసీట్ల పెంపు అనేది ఆయా రాష్ట్రాలు సామాజికంగా ఆర్థికంగా సాధించిన ప్రగతిపైన ఆధారపడి చేయాలి.పేదరికం తగ్గింపులో చేపట్టిన చర్యల ఆధారంగా చేపట్టాలి. జనాభా ఆధారంగా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేసిననేపథ్యంలో ఆయా రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధిని ఆధారంగా చేసుకుంటే రాష్ట్రాల మధ్య పోటీతత్వం నెలకొని రాష్ట్రాలు ముందడుగు వేస్తాయి.

-నైనిక, హన్మకొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కాంగ్రెస్ నెత్తిన పాలుపోసిన బిజెపి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

బిజెపి హిందుత్వ అజెండాను అమలు చేయడంలో, నాటి టిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవడంలో సరైన వ్యక్తిగా బిజెపి జాతీయ నాయకత్వం సంజయ్‌వైపు మొగ్గుచూపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షపదవి కోసం లక్ష్మణ్,డికె అరుణ, జితేందర్ రెడ్డి తీవ్రంగాపోటీ పడ్డారు. 2023లో రాష్ట్రంలో అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం, పార్టీ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించే నేతగా కరుడుగట్టిన హిందుత్వవాదిగా, దూకుడు స్వభావం గల ఓబిసి నాయకుడిగా బండి సంజయ్‌ను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నియమించారు. బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనదైన శైలిలో, భాగ్యలక్ష్మి టెంపుల్ వేదికగా బిఆర్ఎస్‌తో నువ్వా,నేనా అన్నరీతిలో పోటీపడి నాలుగు సీట్లను 48కి తెచ్చిన ఘనత బండి సంజయ్‌దే అన్న పేరుంది.ఆయన అధ్యక్షుడుగా దుబ్బాక, హుజురాబాద్ గెలుపు బిజెపిలో బండి గ్రాఫ్ అమాంతం పెరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ నేతలు అందులో మోడీ, అమిత్‌షా సైతం అభినందించే స్థాయికి ఎదిగారు. 2014లో కేవలం 4.2 శాతం ఉన్న పొత్తులో భాగంగా ఐదు సీట్లు సంపాదించింది.అదే 2018లో కాంగ్రెస్ ఓట్ షేర్ 28.4శాతం మాత్రమే. బిజెపి ఓట్‌షేర్ ఏడు శాతానికి పెరిగిన ఒకే ఒక సీటుకు పరిమితం అయింది.2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19.4శాతానికి పెరగడంతో బిజెపిజాతీయ నాయకత్వానికి ఆశలు చిగురించాయి.బండి సంజయ్ అధ్యక్షుడు అయిన తర్వాత కెసిఆర్‌కు ధీటైన వ్యక్తిగా ప్రజలు విశ్వసించడం మూలాన ఓట్‌షేర్ గ్రేటర్ ఎన్నికల నాటికి 35.5 శాతం పెరిగింది. 2023 ఎన్నికల్లో అధికారం తమదే అన్న ధీమాతో ముందుకు సాగింది. పెరుగుడు విరుగుడు కొరకే అన్నట్లుగా తెలంగాణబిజెపిలో అంతర్గతకుమ్ములాటలు పెరిగినాయి. అమృతమహోత్సవ కాలంలో ఎన్నడూలేని విధంగా ఎదుగుతున్న దశలో పార్టీ అధ్యక్షుడుబండి సంజయ్ వ్యవహారశైలిపై అప్పటికే సీనియర్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు కోకొల్లలు.ఇంకా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత పార్టీలో అధ్యక్షుడే టార్గెట్‌గా అసమ్మతి గొంతెత్తారు. ట్విట్టర్ వేదికగా రఘునందన్ రావుకు జితేందర్ రెడ్డి మద్దతు ప్రకటిస్తున్నట్టుగా తెలిపారు. కట్ చేస్తే ఎన్నికల్లో పుస్తెల తాడు అమ్మి గెలిచిన అని చెప్పే ఎంపి బండి సంజయ్‌కు ఓ పేపర్‌యాడ్ ఇచ్చేందుకు వంద కోట్ల రూపాయలు ఎక్కడినుండి వచ్చాయంటూ ప్రశ్న లేవనెత్తారు. అధ్యక్షుడంటే పవర్ సెంటర్ కాదని కేవలం సమన్వయకర్త అని ధర్మపురి అరవింద్ బండిమీద నిప్పులు చెరిగారు. ఆధిపత్యపోరు బిజెపి బలహీనం కావడానికి కారణం అయింది.దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ గెలుపు తర్వాత నిజంగానే బిజెపివైపు గాలి వీస్తోందని భావించి ఈటెల రాజేందర్ పార్టీలోకి వచ్చారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో యుద్ధ వాతావరణం మరిపించే విధంగా హోరాహోరి జరిగిన పోటీలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందే సరికి,ఇక కెసిఆర్‌ను ఢీకొట్టే బండి సంజయ్ అంటే జనాలు నమ్మారు. ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఖాళీ చేసి బిజెపి పక్కన చేరినారు.దక్షిణాదిన బిజెపిని ఎలాగైనా అధికారంలోకి తేవాలని అధిష్టానం అనేక ప్రయత్నాలు చేస్తుంటే, తెలంగాణ బిజెపిలో నాయకుల మధ్య ముసలం పుట్టింది. ఓబిసిలుగా చెప్పుకునే ఈటెల ఒకవైపు, అరవింద్ ఒకవైపు బండి సంజయ్ పక్కలో బల్లెంలా మారడం,బండి సంజయ్ మూలంగా గెలుపు పక్కన పెడితే అసలు ఎన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు దక్కవనే ఉచిత ప్రచారం అధిష్టానం నమ్మింది. ఓబిసి బిడ్డ బండికి ఉద్వాసన పలికింది. బండి సంజయ్ అధ్యక్ష పదవిపోవడం జీర్ణించుకోలేదు.దానితో లుకలుకలు మొదలైనాయనే విమర్శ ఉంది.బండి సంజయ్ మార్పుతో కాంగ్రెస్ నుంచి వచ్చిన వలస నేతలు సొంత గూటికి ఒక్కొక్కరు ఎలక్షన్ల సమయానికి చేరుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో గోషామహల్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే ప్రవక్తపై ఉద్దేశించిన వ్యాఖ్యలకుగాను గత యేడాది ఆగస్టులో రాజాసింగ్‌పై ఆపార్టీ నాయకత్వం సస్పెన్షన్ వేటేసింది. ముస్లిం ఓటుబ్యాంక్ కోసం హిందూత్వ పార్టీగా చెప్పుకునే బిజెపి సైతం రాజాసింగ్ సస్పెన్షన్ ప్రజలు జీర్ణించుకోలేదు. తెలంగాణ బిజెపిలో అగ్నిపర్వతం బద్ధలైనట్లుగా ఒక్కసారిగాఅంతర్గత కుమ్ములాటలను తెరపైకి తెచ్చాయి.త్వరలో బిజెపిఅధ్యక్షుడు మారిపోతున్నాడంటూ మీడియాలో వార్తల్లు. ఆరోపణలకు ఆజ్యంపోసినట్టుగా కిషన్ రెడ్డికి పట్టంకట్టారు. ఓబిసి అయినందునే ఆరుగాలం కష్టపడి పార్టీగ్రాఫ్ పెంచిన సంజయ్‌ను తొలగించి సూర్యాపేట సభలో అమిత్‌షా గెలిపిస్తే బిసిలను సిఎంగా చేస్తామని చెప్పిన మాటలను విశ్వసించలేదు.తులసివనం లాంటి బిజెపితో గంజాయి మొక్కలాంటి వ్యక్తులుచొరబడ్డారని అందుకే కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపి గెలవడం కష్టమని బిజెపి నాయకురాలు వ్యాఖ్యానించారు. బిజెపికి ఓబిసిలంటే గిట్టదనే ప్రచారం ఉంది. బండి రెడ్డి, వెలమ కులం అయితే ఇవి ఏమి అడ్డొచ్చేవి కాకపోయేవని బిసి సమాజం తప్పుపట్టింది. అందుకే ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని నమ్మి పట్టం కట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ఓటమికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేలవమైన నాయకత్వం కారణమనే భావన అందరిలో నెలకొంది.బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉంటే కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.బిజెపి జాతీయనాయకత్వం తీసుకున్న నిర్ణయంతో పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. విచిత్రమేమిటంటే నలుగురు ఎంపిలు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తే ఏఒక్కరిని అసెంబ్లీ గేట్ తాకనీయలేదు.దీనికికారణం రాష్ట్రనాయకత్వం స్వయంకృతా పరాధాలే. ఏడు దశాబ్దాల తర్వాత బిజెపికి జవసత్వాలు నింపిన బండి సంజయ్ మారడానికి బిఆర్ఎస్ పార్టీయే కారణమని బిజెపి నాయకులు సైతం చెవులు కొరకడం కన్పించింది. కవలం రెండుశాతం లోపే ఓట్ షేరింగ్ తేడా ఉన్నందున బండి సంజయ్ అధ్యక్షులుగా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు. •

26-12Pg5:Layout 1 1/1/02 6:10 AM Page 1



# 28 మందితో మధ్యప్రదేశ్ కేబినెట్

## 11 మంది ఒబిసి మంత్రులే..18 మందికి కేబినెట్ బెర్త్‌లు




**భోపాల్, డిసెంబరు 25:** మధ్యప్రదేశ్ కొత్తకేబినెట్ కొలువుదీరింది. మొత్తం 28 మంత్రులు సోమ వారం ప్రమాణ స్వీకారంచేసారు. వీరిలో 11 మంది ఒబిసి కేటగిరీకి చెందినవారే కావడం గమనార్హం. గవర్నర్ మంగుభాయ్ పటేల్ వీరందరిచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌తో పాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు జగదీష్ దేవ్‌డా, రాజేంద్ర శుక్లాలు కూడాప్రమాణం చేసారు. అలాగే కేంద్ర మాజీ మంత్రులు ప్రహ్లాద్ పటేల్; బిజెపి జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియాలుకూడా మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. వీరిలో 18 మంది కేబినెట్ బెర్త్‌ల్లోకి రాగా మిగిలిన 10 మంది జూనియర్ మంత్రులు లేదా సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. కొత్తకేబినెట్‌లో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు.

మాజీ సిఎం ప్రతిష్టాత్మకంగాప్రారంభించిన లాడ్లీ బెహనా యోజనా పథకంతోనే ఓటుబ్యాంకు భారీ ఎత్తున పెరిగిందని భావిస్తున్న బిజెపి కేవలం ఐదుగురికి మాత్రమే మహిళలకు అవకాశాలిచ్చింది. కొత్తకేబినెట్‌లో 12 మంది ఒబిసికి చెందినవారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌కూడా ఒబిసి కేటగిరీకి చెందినవారే కావడం గమనార్హం. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసుకోవాలని భావిస్తున్న బిజెపి వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని అందరికీ సమాన అవకాశాలిచినచంది. ప్రమాణ స్వీకారంచేసిన వారిలో నిర్మలా భూరియా, నారాయణ్ కుష్వాహా, నాగర్‌సింగ్ చౌహాన్‌లు కూడా ఉన్నారు. భూరియా గతంలో జూనియర్ ఆరోగ్యమంత్రిగా పనిచేస్తే కుష్వాహ్ జూనియర్ హోంమ ంత్రిగాపనిచేసారు. గిరిజన నాయులు సంపతీయ ఉయ్‌కే, విజయ్‌షా, కరణ్‌సింగ్ వర్మ, రాకేష్‌సింగ్; విశ్వాస్ సారంగ్, రాకేష్ శుక్లా,చైతన్య కశ్యప్, ఇందర్‌సింగ్ పర్మార్, ఉదయ్ ప్రతాప్‌సింగ్‌లు కూడా ఉన్నారు. వీరితో పాటుగానే ప్రధుమన్‌సింగ్ తోమర్ గత కేబినెట్‌లో ఇంధన మంత్రిగాపనిచేసారు. జలనవరులశాఖలో పనిచేసిన తులిసీ రామ్ సిలావత్, రెవెన్యూ, రవాణా మంత్రిగాపనిచేసిన గోవింద్‌సింగ్ రాజ్‌పుత్, ఐదల్‌సింగ్ కన్సానాలు ఉన్నారు. వీరు నలుగురు కూడా కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియాకు మద్దతుగా నిలిచి పార్టీని వీడి బిజెపిలోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీరివల్లనే కమల్‌నాథ్‌ప్రభుత్వం మధ్యప్రదేశ్‌లో కుప్పకూలింది.

ఇక జూనియర్ మంత్రులు స్వతంత్ర వ్యవహారాల కేటగిరీలో కృష్ణగౌర్, ధర్మేంద్ర భావ్ లోధి, దిలిప్ జైస్వాల్, గైతమ్ తేత్వాల్, లఖన్‌పటేల్; నారాయణ్ సింగ్ పవార్‌లు ప్రమాణంచేసారు. సహాయ మంత్రులుగా ననరేంద్ర శివాజీ పటేల్, ప్రతిమా బాగ్రి, దిలీప్ అహిర్‌వార్, రాధాసింగ్‌లు కూడా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. కొత్తపాత ముఖాలతోనే కొత్తకేబినెట్‌ను ఏర్పాటుచేసారు. మూడేళ్ల క్రితం కాంగ్రెస్‌నుంచి బిజెపిలోకి దూకినవారికి కూడా బిజెపి ఈసారి ప్రాధాన్యతనిచ్చింది. అలాగే చౌహాన్‌ప్రభుత్వంలో పనిచేసిన సీనియర్లకు కూడా పెద్దపీటవేసింది.

గత కేబినెట్‌లో పనిచేసి ఎన్నికల్లో ఓటమి పాలయినవారు 12 మందివరకూ ఉన్నారు. ఇతరత్రా పోటీచేసి గెలిచినవారిలో ఆరుగురికి మంత్రిపదవులు దక్కాయి. వీరిలో భూపేంద్రసింగ్, గోపాల్ భార్గవలున్నారు. వీరిలో భార్గవ తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భోపాల్‌లో మంత్రివర్గం మొత్తం 35 మందికి మించకుండా ఉండాలి.

కొత్తగా ఉఎన్నికైన వారికి మంత్రిపదవులు ఇవ్వడంలో హైకమాండ్‌తోను, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాతోను విస్తృత స్థాయి చర్చలుజరిపిన తార్వతనే వారికి ఛాన్స్ ఇచ్చారు. మొత్తం 230 స్థానాల్లో బిజెపి 163 స్థానాలను గెలచుకుంది. కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకే పరిమితం అయిన సంగతి తెలిసిందే. కేవలం ఎంపిలోనే కాకుండా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో కూడా కాంగ్రెస్‌ను గద్దెదించి బిజెపి మళ్లీ పగ్గాలుచేపట్టింది.



## బీజింగ్‌లో రికార్డుస్థాయిలో హిమపాతం!

**బీజింగ్, డిసెంబరు 25:** ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో సుదీర్ఘంగా హిమ పాతం, చలిని బీజింగ్ చవిచూసింది. డిసెంబరు 11వ తేదీ నుంచి ఇక్కడ 0 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవడం మొదలైంది. దాదాపు 300 గంటలు నిరంతరంగా మైనస్ డిగ్రీల్లోనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆదివారం బీజింగ్‌లోని నాంజియావ్‌లో ఉష్ణోగ్రత 0 డిగ్రీల సెల్సియస్ దాటింది. 1951 తర్వాత ఇంత సుదీర్ఘకాలం డిసెంబర్‌లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ సారి చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పడిపోయి -40డిగ్రీలకు కూడా చేరుకొన్నాయి. ఈ నెలలో చైనాలో చలి తీవ్రత దారుణంగా పెరిగింది. ఉత్తర చైనాలోని పలు నగరాల్లో గృహాలకు వెచ్చదనాన్ని ఇచ్చే సౌకర్యాలను పూర్తి సామర్థ్యం మేరకు వాడుకున్నారు.

హెనాన్ ప్రావిన్స్‌లో మంచు కారణంగా హీటింగ్ వ్యవస్థలు మొరాయించాయి. ముఖ్యంగా వాంగ్ ఫెంగ్ పవర్ ప్లాంట్‌లో సమస్య కారణంగా జియావ్‌ఝూ నగరంలోని హీటింగ్ వ్యవస్థలో సమస్యలు ఎదురయ్యాయి. పుయాంగ్, పింగ్‌డింగ్ షాన్ నగరాల్లోని ప్రభుత్వ భవనాల్లో హీటింగ్ వ్యవస్థలు నిలిచిపోయాయి. ఈ ప్రావిన్స్‌లో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు ఈ వారం -15 డిగ్రీలుగా ఉన్నాయి.

ఇక బీజింగ్ మెట్రో వ్యవస్థ కూడా చలికి తీవ్రంగా ప్రభావితమైంది. మంచు పరిస్థితుల కారణంగా ఇటీవల రెండు మెట్రో రైళ్లు ఢీకొనడంతో వందల మంది గాయపడ్డారు. గన్సు ప్రావిన్స్‌లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కూడా మంచు కారణంగా సహాయక చర్యలు మందకొడిగా సాగుతు న్నాయి. ఇప్పటి వరకు ఈ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 149కి పెరిగింది. గత వారం ఇక్కడ 6.2 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం విదితమే. భూకంపం కారణంగా 2లక్షల ఇళ్లు దెబ్బతినగా, 15వేల గృహాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు 1,45,000 మంది నిర్వాసితులయ్యారు. తాజాగా దేశంలో హిమపాతం వీరి సమస్యలను మరింత పెంచింది.

## దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరం

### క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఏసుక్రీస్తు జీవిత సందేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ కొనియాడారు. దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందడానికి యేసుక్రీస్తు పనిచేశారని చెప్పారు. సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారని కొనియాడారు. ఈఆలోచనలు దేశ అభివృద్ధికి మార్గ నిర్దేశం చేస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ మాట్లాడారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని మనం క్రిస్మస్‌గా జరుపుకుంటాం. ఆయన అందించిన జీవిత సందేశం, విలువలను గుర్తుంచుకోవడానికి ఇది ఒక సందర్భం. దయ, సేవ ఆదర్శాలతో ఆయన జీవించారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందే సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన కృషి చేశారు. ఈ ఆదర్శాలు మనదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా పనిచేస్తాయి అని ప్రధాని మోడీ అన్నారు. ప్రసంగంలో భాగంగా పోప్‌ను కలిసిన సమయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. చిరస్మరణీయ క్షణంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి సామాజిక సామరస్యం, సోదరభావం, వాతావరణ మార్పు, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలపై చర్చించామని ఆయన చెప్పారు.

## మహారాష్ట్ర మంత్రికి కొవిడ్ పాజిటివ్

**ముంబై, డిసెంబరు 25:** మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ధనుంజయ్ ముండేకు కొవిడ్ సోకినట్లు ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ తెలిపారు. అయితే వైరస్ ఇన్‌ఫెక్షన్ గురించి ఎవరూ భయపడనవసరం లేదని పవార్ అన్నారు. 'నా కేబినేట్ సహచరుడు ధనుంజయ్ ముండేకు కొవిడ్ పాజిటివ్ వచ్చింది. నాగ్‌పూర్‌లో జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరి రోజు ముండేకు కొవిడ్ నిర్ధారణ అయింది. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని పవార్ తెలిపారు. 'కొవిడ్ నిర్ధారణ అయితే వెంటనే మంత్రి హోం ఐసోలేషన్‌కు వెళ్లి చికిత్స తీసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం వేట

### రంగంలోకి ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే



**జమ్మూకాశ్మీర్, డిసెంబర్ 25:** భారత భూభాగంలో భారత సైనికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల నలుగురు జవాన్లు అమరులైన ఘటనతో మరింత అప్రమత్తమైన ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తోంది. డిసెంబర్ 21వ తేదీన రాజౌరీలో జరిగిన ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకునేందుకు చేపట్టిన గాలింపు ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాజౌరి, పూంఛ్ సెక్టార్‌లలో కొనసాగుతున్న ఉగ్రకార్యకలాపాలపై భారత సైన్యం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్వయంగా కాశ్మీర్ చేరుకుని సమీక్ష నిర్వహించనున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి, పూంఛ్ జిల్లాలో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా ఇండియన్ ఆర్మీ గాలింపు చేపట్టింది. దీనికోసం ఉగ్రవాదుల మధ్య కనెక్షన్లు ఉండకూడదని ఇవాళ మూడోరోజు కూడా ఇంటర్నెట్ సేవలను బంద్ చేశారు.

మరోవైపు ఇక్కడ కూంబింగ్ ఆపరేషన్లను కూడా సైన్యం ముమ్మరం చేసింది. ముఖ్యంగా ఇటీవల సైనిక వాహనాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతాలపై భద్రతా దళాలు కీలకంగా దృష్టి సారించాయి. ఇటీవల పూంఛ్ జిల్లాలోని దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతంలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై నలుగురైదుగురు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు భారత జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతంలో ముగ్గురు పౌరులు సైనిక కస్టడీలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన ఇండియన్ ఆర్మీ, అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దీనికి బాధ్యతగా కొందరు అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. సైన్యం చేపట్టిన దర్యాప్తు 72 గంటల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇక ఉగ్రదాడిలో మరణించిన సైనికులు వీరేంద్రసింగ్, గౌతమ్‌కుమార్ భౌతిక కాయాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి నివాళులు అర్పించారు.

ఇటీవల రెండు సైనిక వాహనాలపై ఉగ్రదాడి జరిగి నలుగురు జవాన్లు అమరులైన రాజౌరి సెక్టార్‌లో సోమవారం ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే పర్యటించనున్నారు. ఈ ప్రాంతంలో సైన్యం చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల తీరును ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. ఈ క్రమంలోనే ఉగ్రదాడిలో మృతి చెందిన సైనికులకు ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే నివాళి అర్పించనున్నారు. ఇక జమ్మూలోని నగ్రోటలో ఆర్మీ వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో ఆర్మీ చీఫ్ సమీక్ష జరపనున్నారు. ఏడాది వ్యవధిలోనే ఇక్కడ జరిగిన దాడుల్లో దాదాపు డజను మందికిపైగా సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్, మేజర్‌స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఇజ్రాయెల్, గాజా యుద్ధంతో బెత్లెహాంలో క్రిస్మస్ వేడుకలు రద్దు




**బెత్లెహాం, డిసెంబరు 25:** ఇజ్రాయిల్ గాజాలమధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న యుద్ధం కారణంగా గాజాపట్ల సానుభూతి తెలుపుతూ క్రీస్తు జన్మస్థలం బెత్లెహాంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు రద్దయ్యాయి. గాజాలో పెరుగుతున్న మరణాలు, విధ్వంసం ప్రపంచదేశాలను కలవరపరుస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నగరంలోనూ క్రిస్మస్ వేడుకలు నిలిపివేసారు. అయితే అక్కడకు చేరుకున్న లాటిన్ మతపెద్దమాత్రం గాజాలోని పాలస్తీనియన్లపట్ల సానుభూతి పలుకుతూ శాంతి సందేశం ఇచ్చారు. ఓపక్క భీకరయుద్ధం జరుగుతున్న తరుణంలోక్రిస్మస్ వేడుకలకు ప్రజలే దూరంగా ఉంటున్నారు. క్రీస్తు జన్మస్థలం అయిన బెత్లెహాం నగరం పూర్తిగా ఎడారిగా మారిపోయింది.

క్రిస్మస్ ట్రీలు ఏర్పాటుకాలేదు. చర్చి పెద్దలు కూడా ఎలాంటి అనవసర వేడుకలు నిర్వహించవద్దని, గాజా ప్రజలకు సానుభూతిగా కొనసాగాలని సందేశం ఇచ్చారు. జెరూసలమ్ చర్చి పెద్ద పీయర్‌బాట్టిస్టా పిజ్జాబాల్లా బెత్లెహాంకు వచ్చారు. సాంప్రదాయంగా ధరించే నలుపు, తెలుపు దుస్తులు ధరించి ఆయన శాంతి సందేశం ఇచ్చారు. మా హృదయాలన్నీ గాజాచుట్టూనే ఉన్నాయని, గాజాలోని క్రైస్తవ ప్రజానీకానికి ఎలాంటి హాని కలుగకూడదన్నదే తమ అభిమతమని అన్నారు.

సిస్టర్ నబిల్లా సలాహ్ గాజాలోని కేథలిక్ హోలిచర్చినుంచి వచ్చిన ఆమె మాట్లాడుతూ అన్ని క్రైస్తవ వేడుకలను రద్దుచేసినట్లు తెలిపారు. ట్యాంకులు, బాంబులు, తుపాకులమోతమధ్య మా చర్చిగంటలను ఎలా మోగించగలమని, ఎలా వేడుకలు నిర్వహించుకోగలమని ఆమె ప్రశ్నించారు. ఎవరికీ సంతోషం లేదని, క్రిస్మస్ ట్రీలు లేవని, ఎలాంటి అలంకరణలు లేవని, ఫ్యామిలీ డిన్నర్‌లు ఎకనకడా లేవని ఆమె వాపోయింది.

## హమాస్ సొరంగంలో బందీల మృతదేహాలు

**జెరూసలెం, డిసెంబరు 25:** హమాస్ చెరలో ఉన్న మరో ఐదుగురు బందీలు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను హమాస్‌కు చెందిన సొరంగంలో గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించేందుకు ఇజ్రయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఐడిఎఫ్ దళాలు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలోనే హమాస్‌కు చెందిన ఒక సొరంగంలో ఐదుగురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ రక్షణ దళాలు గుర్తించాయి. వీరికి ఇజ్రాయెల్ సైన్యం నివాళులర్పించింది. మృతదేహాలను ఇజ్రాయెల్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

కాగా ఈ సొరంగానికి సంబంధించిన విడియోను కూడా సైన్యం ఎక్స్‌లోపోస్టుచేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం ముగ్గురు బందీలనుకాల్చేసిన విషయంవిదితమే. ఇది తమకు అంతులేని విషాదమంటూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## షాపులన్నీ కన్నడ భాషలో బోర్డులు పెట్టాల్సిందే

### బెంగళూరు చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు

**బెంగళూరు, డిసెంబరు 25:** బెంగళూరు మహానగరంలోని అన్ని షాపులు కూడా వారి బోర్డుల్లో కనీసం 60శాతం కన్నడభాషలో ఉండాలని మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలు జారీచేసింది. హిందీ వర్సస్ కన్నడ వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో బెంగళూరు కార్పొరేషన్ షాపర్లకు ఈ ఆదేశాలు జారీచేసింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికే కమిషనర్ తుషార్ గిరినాథ్ ఈమేరకు సోమవారం అందరికీ ఉతనతర్వులు జారీచేస్తూ ఆదేశాలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కన్నడ రక్షా వేదికసంస్థ కార్యక్రమంలోప్రసంగిస్తూ కన్నడ భాషపైఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నగరంలో 1400 కిలోమీటర్లమేర ప్రధాన రోడ్లు, ఉప మార్గాలు ఉన్నాయని, అన్నింటిలోను వాణిజ్య కార్యకలాపాల షాపులు ఉన్నాయని, వీటిని జోన్ల వారీగా సర్వేచేసామని తెలిపారు. సర్వే తర్వాత వారికి నోటీసులు జారీచేసామని, 60 శాతం కన్నడభాషలో బోర్డులుండాలని చెప్పామన్నారు. వారికి వచ్చేఏడాది ఫిబ్రవరి 28వరకూ గడువు ఇచ్చామని, కన్నడ భాషలోనే నేమ్‌ప్లేట్‌లు ఉండాలని, అలా చేసిన తర్వాత వాటిఫోటోలతో నివేదికలను సంబంధిత జోనల్ కమిషనర్లకు పంపించాలనిసూచించారు. గడువు తేదీ తర్వాత వాటి లైసెన్సులు సస్పెండ్‌చేయడం జరుగుతుందని లేదా పూర్తిగా రద్దు అయినా చేస్తామనిచీఫ్ కమిషనర్ చెప్పారు. కర్ణాటకలో కొన్ని షాప్‌ల సైన్‌బోర్డులు కొన్ని కన్నడ భాషలోను మరికొన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఉన్నాయి. షాప్‌కీపర్లు ప్రస్తుత ఉత్తర్వులను పెద్దగా పట్టించుకోవడంలేదు ఎందుకంటే అందరూ మూడుభాషల్లో నేమ్‌ప్లేట్లు పెడుతున్నందున ఇబ్బంది ఏముంటుందని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పగ్గాలుచేపట్టినప్పటినుంచి కూడా రాష్ట్రంలో ఎవ్వరైనా సరే కన్నడ భాషను నేర్చుకోవాలని, మనందరం కన్నడిగులమని, ఈప్రాంతంలో విభిన్న భాషలు మాట్లాడేవారంతా కూడా ఉన్నారని, వారంతాకూడా కన్నడ భాషను నేర్చుకోవాల్సిందేనని అన్నారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లలో స్థానిక భాషను నేర్చుకోకుండా అక్కడ మనుగడ కష్టంగా మారుతోంది. అయితే కన్నడ నాడులో మాత్రం కన్నడ మాట్లాడలేక పోయినా మనగలుగుతున్నారని అన్నారు. మన భాషను ఇతరులకు నేర్పడం కంటే వారిభాషలను ముందు మనం నేర్చుకుంటున్నామన్నారు. అంతకు ముందు కూడా సిద్దరామయ్య తన హయాంలో కన్నడాభాషను విరివిగా ఉపయోగించాలనికోరారు. అంతేకాకఉండా బెంగళూరులోని మెట్రో స్టేషన్లలో హిందీపేర్లను టేపులు వేసి కప్పిన ఆందోళన కూడా తెలిసిందే.

# క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజ కుటుంబీకుల భోజనం ఇదే!



**శాండ్రింగ్‌హామ్, డిసెంబరు 25:** క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజకుటుంబం విందు వినోదాలతో చాలా ఖరీదైన వంటకాలను ఆరగిస్తారని చాలా మంది అనుకుంటుంటారు. కానీ అది నిజం కాదని మాజీ చెఫ్ డారెన్ మెక్‌గ్రాడీ తెలిపారు. బ్రిటన్‌లోని సామాన్యుల ఇళ్లలో పండుగ రోజు ఏ వంటలైతే ఉంటాయో అవే రాజకుటుంబీకులూ స్వీకరిస్తారని తెలిపారు. ఈ విషయంలో వాళ్లు చాలా సంప్రదాయంగా వ్యవహరిస్తారని వివరించారు. 1980, 1990లలో శాండ్రింగ్‌హామ్‌లో క్రిస్మస్ వేడుకల్లో రాజకుటుంబీకులకు డారెన్ మెక్‌గ్రాడీ స్వయంగా వంట చేసి వడ్డించేవారు. ఇటీవల ఆయన 'ఓకే' అనే మ్యాగజైన్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే..

క్రిస్మస్ ముందురోజు రాజకుటుంబీకులంతా శాండ్రింగ్‌హామ్‌కు చేరుకోవడంతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఆ రోజు మధ్యాహ్నం తేనీరు, రుచికరమైన శాండివిచ్‌లు, కేక్‌లతో విందు భోజనాలు ప్రారంభమవుతాయి. తర్వాత కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ పలకరింపులుంటాయి. రాత్రి భోజనంలో చేపల వంటకాలు, సలాడ్, శాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌లో పెంచిన లేడి మాంసం వంటివి వడించేవాళ్లం. డెజర్ట్ కింద 'టార్టే టాటిన్' లేదా రాణి ఎలిజబెత్-11కు అత్యంత ఇష్టమైన 'చాకొలెట్ పర్ఫెక్షన్ పై' ఉండేవి. డ్రింక్స్ విషయంలోనూ రాయల్ ఫ్యామిలీ చాలా సంప్రదాయంగా ఉండేది. సాయంత్రం 'జిన్', 'డుబోనెట్'తో డ్రింక్స్ ప్రారంభిస్తారు. రాయల్ సెల్లార్‌లోని సైనికుడొకరు రాత్రి భోజన సమయంలో షాంపైన్, ఫైన్ వైన్స్ సర్వ్ చేసేవారు. భోజన సమయంలో కుటుంబీకులంతా కొన్ని నియమాలను కచ్చితంగా ఆచరించేవారు. రాణి వచ్చే వరకు ఎవరూ కూర్చునేవారు కాదు. అలాగే ఆమె తినడం ప్రారంభించేవరకు మిగతా ఎవరూ భోజనాన్ని స్వీకరించేవారు కాదు. వీటిలో చాలా నియమాలు ప్రస్తుత రాజు ఛార్లెస్-111 హయాంలోనూ కొనసాగుతాయని అనుకుంటున్నా. తర్వాత అదే రోజు రాత్రి నేను సాఫ్ట్ డిస్కోకు డిజెగానూ వ్యవహరించేవాణ్ని. రాత్రి ఒంటిగంట వరకు అది కొనసాగేది. ఒకసారి ఈ డిస్కో వేడుకకు ప్రిన్సెస్ డయానా కూడా వచ్చారు. క్రిస్మస్ రోజు ఉదయం అల్పాహారంతో భోజనాలు ప్రారంభమయ్యేవి. రాజకుటుంబంలోని మహిళలంతా వాళ్ల పడక గదుల్లోనే తర్వాతి కార్యక్రమాలకు సిద్ధమవుతూ అల్పాహారాన్ని స్వీకరించేందరు. మధ్యాహ్నం సరిగ్గా 1:15 గంటలకు భోజనానికి కూర్చునేవారు. స్థానికంగా నోర్ఫోక్ ప్రాంతంలో పెంచిన టర్కీ కోళ్లతో చేసిన వంటకం ఇందులో ప్రధాన ఆకర్షణ.

రాణి ఎలిజబెత్-11కు వడ్డించే వంటకాల్లో అల్లం ఉపయోగించేవాళ్లం కాదు. అలాగే ఘాటుగా ఉండే ఉల్లిని కూడా వాడేవాళ్లం కాదు. ప్రజలతో మాట్లాడేటప్పుడు ఎలాంటి వాసన రావొద్దని ఆమె ఉల్లికి దూరంగా ఉండేవారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 2:30 వరకు వంట చేసేవాళ్లం. తర్వాత రాణి ప్రసంగానికి హాజరయ్యేవాళ్లం. ప్రస్తుత రాజు ఛార్లెస్-111 కూడా ఈ సంప్రదాయాలన్నింటినీ కొనసాగిస్తారని అనుకుంటున్నా. ముఖ్యంగా సేంద్రియ ఆహారాన్ని ఆయనెక్కువగా ఇష్టపడతారు. పైగా దిగుమతి చేసుకున్న వాటి కంటే స్థానిక వస్తువులు, సరుకులు, కూరగాయలనే ఉపయోగించాలని ఆయన చెబుతుంటారు.

అయితే రాయల్ కుటుంబంలో ఇప్పుడు కొంతమంది తమ వ్యక్తిగత ఆహార అలవాట్లకు అనుగుణంగా వంట చేయించుకుంటున్నారు. కానీ నేను పనిచేసిన సమయంలో అలా ప్రత్యేకమైన నియమాలేమీ ఉండేవి కాదు. క్రిస్మస్ రోజు రాణి సమక్షంలో ఏది వడ్డిస్తే అందరూ అది తినాల్సిందే. ఒకవేళ నచ్చకపోతే మానేయడం తప్ప నచ్చిన వంటకం వడ్డించడం అనే సంప్రదాయం ఉండేది కాదు. క్రిస్మస్ రోజు రాత్రి ఏదైనా స్వీట్‌తో విందు భోజనాలు ముగిసేవి.

## పట్టాలు తప్పిన అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్

**అజ్మీర్(రాజస్థాన్), డిసెంబరు 25:** రాష్ట్రంలోని అజ్మీర్‌జంక్షన్‌లో అజ్మీర్ సీల్దా ఎక్స్‌ప్రెస్‌లోని నాలుగు కోచ్‌లు ఈ ఉదయం 7.50 గంటలకు మదార్ రైల్వే యార్డ్ వద్దసేఫ్టీబ్రేక్‌లను వదులుతున్నపుడు బోల్ ఓవర్ కారణంగా పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు, డిఆర్‌ఎం స్పాట్‌కు చేరుకుని నాలుగు కోచ్‌లను మళ్లీ పట్టాలపైకి తెచ్చే ఏర్పాట్లు ముమ్మరంచేసారు. ఎలాంటిప్రాణనష్టం జరగలేదని సిపిఆర్‌ఒ కెప్టెన్ శశికిరణ్‌చెప్పారు. రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలగలేదన్నారు. రెండోలైను గుండా రైళ్లు వెళుతున్నాయని చెప్పారు. నిర్వహణ నిమిత్తం రైలు మదార్‌యార్‌నడకు వెళుతుండగా 12988 అనే నెంబరుగల రైలు పట్టాలు తప్పిందని సమాచారం వచ్చిందన్నారు. కాగా ఇదేనెలలో ముంబయికి 100 కిలోమీటర్ల దూరంలో ఉనన కసారా సెంట్రల్‌రైల్వే నెట్‌వర్క్‌లోని టిజిఆర్-3 స్టేషన్‌మధ్య 24వ తేదీన గూడ్స్‌రైలులోని ఏడు లోడ్ అయిన వ్యాగన్లు పట్టాలు తప్పాయి.

అంతకుముందు కూడా బాంద్రా టెర్మినస్ జోధ్‌పూర్ సూర్యనగరిఎక్స్‌ప్రెస్‌పట్టాలు తప్పింది. జోధ్‌పూర్ డివిజన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్రా సెక్షన్‌మధ్య పట్టాలు తప్పింది.ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 11 కోచ్‌లు దెబ్బతి న్నాయి. జోధ్‌పూర్ డిజవిన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్ర సెక్షన్‌మధ్య ఈ ఘటన జరిగింది.

## దేశంలో కరోనా తాజాకేసులు - 628

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 628 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,09,248కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,860మంది కోలుకోగా 4054మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,334కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,135కి చేరగా,80,23,418మంది వరకు కోలుకున్నారు.1,48,564 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,13,721కి చేరింది.అందులో 68,38, 529 మంది కోలుకున్నారు. 72,064 మంది మరణించారు.

26-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1





శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

## భక్తులతో కిటకిటలాడి శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిటలాడింది.దీంతో భక్తులు దర్శనానికి తిప్పలు పడ్డారు. పార్కింగ్‌కు వాహనదారులు పడిగాపులు పడ్డారు.క్యూలైన్లలో పర్యవేక్షణ లేక తోపులాట తొక్కిసలాట చోటు చేసుకుంది.క్యూలైన్లలో చంటి బిడ్డలు, వృద్దులు గంటల తరబడి నిరీక్షించటంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జనసముద్రంగా ఉందని తెలిసినా ఆలయ ఇఓ అందుబాటులో లేకపోవటంతో అందుబాటులో ఉన్న సిబ్బంది విఐపిల సేవలకే సరిపోయారు. ఉదయం నుంచి ఆలయ కంచుగడప వద్ద చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షిస్తూ కాపలాకాసారు.కానీ ప్రయోజనం లేదు. ఎందుకు ఇలా జరుగుతుందో పాలకులు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఆలయానికి రెగ్యూలర్ ఇఓ లేకపోతే రద్దీ రోజుల్లో ఏదైనా జరిగితే పరిస్థితి ఏమిటన్నది సమీక్షించుకోవాలి. మూడు రోజుల వరుస సెలవులతో తండోపతండాలుగా భక్తులు కదలి వచ్చారు. ఉదయం అభిషేకాలకు విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.సోమవారం ఓ వైపు మృత్యుంజయునికి అభిషేకాలు,మరో వైపు స్వామి అమ్మవార్ల కళ్యాణం కార్యక్రమాలతో ఆలయంలో సందడి చోటు చేసుకుంది.రోజురోజుకు స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణానికి ప్రాధాన్యతపెరుగుతుంది .గతంలో ఆలయమే నిత్యకళ్యాణం నిర్వహించేది. కానీ నేడుదానిని కూడా ఆర్జితసేవగా మార్చారు. దాంతో వచ్చిన భక్తులు అభిషేకాలకు అవకాశం లేకుంటే కళ్యాణోత్సవానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

## అద్భుతం శ్రీవిద్య శ్రీపతి భరత నాట్యం

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతం,అనితర సాధ్యం,అద్భుతం అన్న రీతిలో శ్రీవిద్య శ్రీపతి భారత నాట్య ప్రదర్శన జరిగింది. విజయవాడ సమీప ఎన్టీఆర్ జిల్లా నందిగామలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్దానం సాధించిన ముక్కోటి మహామండపంలో ఈ ప్రదర్శన జరిగింది.ఆదిభట్ల నారాయణదాస్ వేదికు(కొతాయిపందిరి) ఉత్సవాల్లో పాల్గొన్నారు. 130ఏళ్ళకుపైగా ఇక్కడ శ్రీచెన్నకేశవసా ్వమి వారి ఆలయ ప్రాంగణంలో ముక్కోటి ఉత్స వాలకు ఏర్పాటు చేసిన వేదికపై శ్రీవిద్యశ్రీపతి ప్రదర్శన జరిగింది,అత్యంత అపూర్వమైన రీతిలో శంభో శివ శంబో నృత్యంతో సహా లబ్ధిప్రతిష్టలు చేసిన అనేక నాట్య అంశాలను ఆమె ప్రదర్శించి రసజ్ఞుల హృదయాలని ఆకట్టుకుంది, అరితేరిన నటిమణులు మాదిరిగా ఆమె నాట్య విన్యాసాలు సాగాయి.పద్మశ్రీ శోభానాయుడు, సరళ వంటి నాట్య మయూరిలు ప్రదర్శించిన ఈ వేదికపై శ్రీ విద్య నాట్య మయూరంగా అందించిన ప్రదర్శనలు మరువలేనివి.విద్యా శ్రీపతి దూరదర్శనో బి' గ్రేడ్ నాట్యకారిణి,పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ శిష్యురాలు.అద్భుత ప్రదర్శన చేసిన నిర్వహకులు ఘనంగా సత్కరించారు.ఈ వేదికపై నేటి నుంచి దుర్భాకుల రఘునాధశర్మ అవధాని,వసుమర్తి సాయిచరణ్, శుక్ల యజుర్వేదం,దర్భాకుల కుమార శర్మ అవధానిచే కృష్ణ యజుర్వేద పారాయణం, అసుతోష్ శర్మ సామవేద పారాయణం, మాదిరాజు శ్రీనివాస రాజేష్‌కుమార్ ఆధ్వరణ వేదపారాయణం కార్యక్రమాలు జరుగుతాయి.



# నేడు కలశజ్యోతి ఉత్సవం

### తరలి రానున్న అశేషభక్తజనం, ఏర్పాట్లు పూర్తి



విరాళమందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దుర్గమ్మను భక్తులు కలశజ్యోతులతో నేడు ఆరా ధిస్తారు. సోమవారం మార్గశిర పున్నమి సంద ర్భంగా సత్యనారాయణపురం జగద్గురు శ్రీ శృంగేరి పీఠ పరిపాలిత శివరామకృష్ణక్షేత్రం (రామకోటి) నుండి సాయంత్రం 6 గంటలకు ఊరేగింపుగా బయలుదేరి భక్తులు జ్యోతులతో దుర్గమ్మ ఆలయానికి చేరుకుంటారు. ముందుగా శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీ గంగాభవానీ సమేత దుర్గామల్లేశ్వరు లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అక్కడినుండి ఊరేగింపు బయల్దేరి నగరవీధులగుండా శ్రీ స్వామి అమ్మవార్లను దుర్గమ్మఆలయానికి పల్లకీలో భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకొస్తారు. శ్రీ స్వామి అమ్మవార్ల వెంట తరలివచ్చే భక్తజనంతో పాటు గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, భూత, ప్రేత, పిశాచ వేషధారణలతో పాటు కోలాహలంగా నగరవీధులు అపరకైలాసంలా పరిఢవిల్లుతాయి. ఈ సందర్భంగా కలశజ్యోతుల ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళంగా డి నాగమణి, ర్యాన్ లు సోమవారం అధికారులకు అందజేశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన వేమిరెడ్డి తిరుమల్‌రెడ్డితో పాటు వారి కుటుంబసభ్యులు రు.1,01,116లను విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటుచేసిన అధికారులుఅనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం,మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన అశేష భక్తజనం

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. నిత్యపూజలైన ఖడ్గమాలార్చన,లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీ హోమం,శాంతికళ్యాణం, ఇతరసేవలు అన్ని యాధావిధిగా అర్చకస్వాములు నిర్వహించారు. ఇఓ భక్తులకు ఇబ్బందులుకలుగకుండాచర్యలు తీసుకున్నారు.

## కాకాని వెంకటరత్నంకు ఎపిసిసి నివాళి

**విజయవాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కాకాని వెంకటరత్నంకు ఏపిసిసి ఘన నివాళులర్పించింది. విజయవాడ ఆంధ్రరత్న భవనంలో సోమవారం కాకాని వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకాని వెంకటరత్నం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన నేత అని ఏపిసిసి చీఫ్ రుద్రరాజు అన్నారు. అనంతరం క్రిస్‌మస్ సందర్భంగా కేకును కట్‌చేశారు. సోనియాగాంధి తరపున ఏపి కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, ఉపాధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, సిటి అధ్యక్షుడు గుర్నాథం, లీగల్‌సెల్ అధ్యక్షుడు కుషిదా, పఠాన్‌ఖాజా, సంజీవరెడ్డి, ధనేకుల మురళి, తదితర నేతలు పాల్గొన్నారు.



## నేను వైఎస్సార్సీ నుంచి గెలవకపోవటమే మంచిదైంది..

### సీనియర్ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ రాజకీయ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వ్యాఖ్యలు సోమవారం ఎపి రాజ కీయాల్లో సంచలనం రేపాయి. వివరాలిలా ఉన్నాయి. పర్చూరులో వైకాపా నుంచి తాను పోటీ చేసి గెలవకపోవటమే మంచి జరిగిందని సీనియర్ నేత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. తాను గెలిచిఉంటే,, రోడ్ల





నిర్మాణం చేపట్టలేదని, తనను ప్రజలు నిలదీశేవారని అన్నారు. తాజాగా ఆయన కారంచేడులో స్థానిక ప్రజలతో మాట్లాడారు. రాష్ట్రంలో వైకాపా పాలనలో కారంచేడులో ఏ రోడ్డుకూడా మరమ్మతులకు నోచుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి ఉంటే కనుక ఈ రహదారులపై ఇంత స్వేచ్ఛగా తిరిగేవాడిని కాదన్నారు.. దేవుడి దయతో పర్చూరులో తాను ఓటమి పాలవటం మంచిదైందన్నారు. నా కుమారుడిని ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తామని చెప్పారని అన్నారు. జగన్ పెట్టిన నిబంధనలకు తలొగ్గలేక తాను తిరస్కరించానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే రాజకీయాలంటే పరస్పర విమర్శలు, ఒకరికొకరు తిట్టుకోవటం జరుగుతోందని వ్యాఖ్యానించారు. అంతేకానీ ప్రజలకు ఒరిగింది ఏమీలేదని డాక్టర్ దగ్గుబాటి చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.

## మడకశిర తహాశీల్దార్ సస్పెన్షన్‌పై సిఎస్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మడకశిర తహాశీల్దార్ ముర్షావలి సస్పెషన్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండలం మడకశిర తహాశీల్దార్ ముర్షావలి, అవినీతి అంశంపై మాట్లాడినందుకు సస్పెండ్ చేశారన్నారు. ఏ కారణంతో అయినా లంచం తీసుకోవటం సమర్ధనీయం కాదని, అయితే ముర్షావలి లేవనెత్తిన సమస్యపైన ప్రభుత్వం దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ముర్షావలి వివరించారని తెలిపారు. వ్యవస్థలు ఎంత నిర్వీర్యం అయ్యాయో తద్వారా తెలుస్తోందన్నారు. వీడియో ద్వారా ముర్షావలి వెల్లడించిన సమస్య పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిపెట్టకుండా సస్పెండ్ చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ చర్యల చూస్తుంటే వ్యాధికి కాకుండా వ్యాధి లక్షణాలకు చికిత్స చేస్తున్నట్టు ఉందని పేర్కొన్నారు. ముర్షావలి సస్పెషన్ ఆర్డర్‌ను ఉపసంహరించుకుని సమస్యకు మూలంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలన్నారు. ముర్షావలి ప్రకటన ద్వారా పరిస్థితుల గురించి తెలుసుకుని, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## దేశంలో 63 కొవిడ్ జెఎన్-1 కేసులు

### గోవాలో అత్యధికంగా 34 కేసులు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 25:** దేశంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకు 628 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 4,054కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆదివారం కేరళకు చెందిన ఓ వ్యక్తి మరణించగా, మొత్తం మరణాల సంఖ్య 5,33,334కు చేరింది. ఇప్పటి వరకు కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,50,09,248కు పెరిగిందని తెలిపింది. కేరళలో ఒక్క రోజులో 128 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో యాక్టీవ్ కేసుల సంఖ్య 3,128కు చేరింది. తాజా మరణంతో కలిపి ఇప్పటి వరకు రాష్ట్రంలో 72,064 మంది చనిపోయినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది.

మరోవైపు కోవిడ్ సబ్‌వెరియంట్ జెఎన్1 కేసులు ఆదివారం నాటికి 63కు చేరుకున్నాయి. ఇందులో గోవాలో అత్యధికంగా 34 కేసులు,మహారాష్ట్రలో 9,కర్ణాటకలో 8, కేరళలో 6,తమిళనాడులో రెండు, తెలంగాణలో రెండు చొప్పున నమోదయ్యాయి. మహారాష్ట్రలో కొత్తగా 50 కోవిడ్ కేసులు రాగా, అందులో కోవిడ్ సబ్‌వెరియంట్ జెఎన్.1 కేసులు 9 వెలుగు చూసినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. తాజాగా నమోదైన 9 జెఎన్.1 రకం కేసులతో కలుపుకుంటే కొత్త ఉపరకం కేసుల సంఖ్య 10కి చేరినట్లు వివరించింది. కొత్త వేరియంట్‌లో సోకిన వారిలో థాణేలో ఐదుగురు,పుణె నగరంలో ఇద్దరు కాగా, పుణె జిల్లాలో ఒకరు, అకోలా సిటీలో ఒకరిలో జెన్.1 వేరియంట్ గుర్తించినట్లు తెలిపింది. అయితే, జెఎన్.1 వేరియంట్ సోకిన అందరూ కోలుకుంటున్నట్లు చెప్పింది. తాజా కేసులతో కలిపి రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకు నమోదైన కోవిడ్ కేసుల సంఖ్య 81,72,135కు చేరింది. జెఎన్.1కేసులపెరుగుదలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ చెప్పారు. ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేశామని, పరీక్షలను పెంచామని తెలిపారు. దేశంలోమ కేసులుమ పెరిగినప్పటికీమ,అందులో 92శాతం మంది రోగులు ఇంట్లోనే చికిత్స పొందుతున్నట్లు వివరించారు. ఆసుపత్రిలో చేరేవారి సంఖ్యలోమ పెరుగుదల లేదని, చేరిన వారంతా ఇతర ఆరోగ్యమ సమస్యలతో వచ్చిన వారేనని చెప్పారు.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు వాయిదా?

### ఇంకా ఎలాంటి ఏర్పాట్లు చేయని టిఎస్‌పిఎస్‌సి

### గందరగోళంలో అభ్యర్థులు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 6, 7 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్ష వాయిదా పడినట్లు సమాచారం. ఇప్పటికే రెండుసార్లు ఈ పరీక్ష వాయిదా పడింది. ఇప్పటి వరకు గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా పలు చర్యలు చేపట్టిన నేపథ్యంలో...చైర్మన్ సహా పలువురు సభ్యులు రాజీనామా చేశారు.

రాజీనామా చేసిన సభ్యుల స్థానంలో ఇంకా ఎవరినీ నియ మించలేదు. కాగా, తెలంగాణలో గ్రూప్ 2 కేటగిరీలోని 783 పోస్టులకు 5 లక్షల 50 వేల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అయితే, గ్రూప్ 2 పరీక్ష నిర్వహించే తేదీని రీ షెడ్యూల్ చేస్తారా లేక కొత్త పోస్టులను కూడా చేర్చి రీవైజ్డ్ నోటిఫికేషన్ ఇస్తారా అనే అంశంపై తెలంగాణ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. మరోవైపు, గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు సంబంధించి ముందుగా ప్రకటించిన తేదీకి కేవలం 10 రోజులు మాత్రమే సమయం ఉండటంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. గతంలోనూ ఈ పరీక్ష రెండు సార్లు వాయిదా పడింది. దీంతో ఇంకా ఎన్నిసార్లు ఈ పరీక్షను వాయిదా వేస్తారంటూ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పరీక్ష తేదీ దగ్గర పడుతుండటంతో ఎంతో కష్టపడి ప్రిపేర్ అయిందంతా వృధానేనా అని ప్రశ్నిస్తున్నారు.

## తెలంగాణలో మరింత పెరిగిన చలి తీవ్రత

### పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గాయి. మూడు రోజుల పాటు వాతావరణ కేంద్రం రాష్ట్రంలోని 28 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈశాన్యం, ఉత్తర దిశల నుండి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు భారీగా మంచు కురుస్తుండటంతో చలి తీవ్రంగా ఉంటోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలోన ఉదయం 11 అయితేనే కాని బయటకు రాలేని పరిస్థితి ఉత్పన్నమైంది. రాష్ట్రంలోని కోహిర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోవడం పట్ల ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రెండు మూడు రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలకు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## ప్రపంచ శాంతి సదస్సుకు రావాలని ఆహ్వానం

### సిఎం రేవంత్‌తో కెఎ పాల్ భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ శాంతి సదస్సుకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ కోరారు. సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి సదస్సు నిర్వహనకు కావాల్సిన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని కేఏపాల్ తెలిపారు. సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులను సైతం ఆహ్వానించినట్లు వివరించారు. పలు దేశాల నుంచి వేల మంది ప్రతినిధులు ఈ సందస్సుకు హాజరు కానున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు.

# టిఎస్ ఆర్టీసి బస్సుల్లో పురుషులకు రిజర్వ్‌డ్ సీట్లు?

### కర్ణాటక తరహాలో అమలుకు యోచన

### ప్రతి 55 సీట్లలో 20 సీట్లు రిజర్వ్‌పై కసరత్తు

### డిపో మేనేజర్ల అభిప్రాయాలు సేకరిస్తున్న ఉన్నతాధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణం పథకం టీఎస్‌ఆర్టీసీకి చుక్కలు చూపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. దీంతో ఈ పథకం ప్రారంభం నుంచే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో భారీ సంఖ్యలో ప్రయాణించడం ప్రారంభించారు. నానాటికీ పెరుగుతున్న మహిళల ఉచిత ప్రయాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు టీఎస్‌ఆర్టీసీపై ఒత్తిడి పెరుగుతోంది. దీంతో ఒకప్పుడు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో రిజర్వ్ చేసిన మాదిరిగానే కొన్ని సీట్లను పురుషులకు కేటాయించే ఆలోచనలో ఆర్టీసీ యాజమాన్యం ఉన్నట్లు సమాచారం. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణాలతో పెరుగుతున్న రద్దీతో పురుషులు బస్సెక్కే పరిస్థితి ఉండటం లేదు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజూ ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం కార్లు, జీపులు, ఆటోలు వంటి ప్రైవేటు రవాణా వ్యవస్థపై ఆధారపడే మహిళలు ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. దీంతో పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల టిక్కెట్ తీసుకుని ప్రయాణిస్తున్నప్పటికీ తమ సీట్లను సైతం మహిళలే ఆక్రమిస్తుండటంపై పురుషులు కండక్టర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. మరికొన్ని చోట్ల పురుష, మహిళా ప్రయాణికుల మధ్య వాగ్యుద్ధాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. దీంతో మహిళల తరహాలోనే పురుషులకు సీట్లు రిజర్వ్ చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని ఆర్టీసీ అధికారులు పరిశీలిస్తు న్నారు. ఇందుకోసం ప్రతీ బస్సులో మొత్తం 55 సీట్లలో కనీసం 20 సీట్లు రిజర్వ్ చేసే సాధ్యాసాధ్యాలపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి అధికారులు సమాచారం కోరారు. ముఖ్యంగా డిపో మేనేజర్ల అభిప్రాయాలను సంస్థ ఉన్నతాధికారులు సేకరిస్తున్నారు. ఈ సమాచారం అంతా వచ్చాక పురుషులకు సీట్లు రిజర్వ్ చేసే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. మరోవైపు, ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయిస్తే వ్యతిరేకత వస్తుందా అనే అంశంపై సైతం ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

ఇదిలా ఉండగా, తెలంగాణలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలుకు ముందు టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇదే తరహా పథకం అమలులో ఉన్న కర్నాటకలోనూ అధ్యయనం చేసి వచ్చారు. కర్నాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్టీసీని నాలుగు విభాగాలుగా విభజించారు. అక్కడ కొన్ని చోట్ల ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు ప్రత్యేకంగా సీట్లు రిజర్వ్ చేయడంతో పాటు మరికొన్ని చోట్ల పురుషుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతున్న అంశాలనూ పరిశీలించారు. దీంతో సమస్య మరింత తీవ్రతరం కాకముందే ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో టీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉన్నట్లు సమాచారం.

## రాజనీతి, దేశం పట్ల ప్రేమలో వాజ్‌పేయిది ఉన్నతమైన స్థానం: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు.వాజ్‌పేయి తో తనఅనుబంధాన్ని ఆయన జయంతి సందర్భంగా గుర్తుచేసుకుంటూ ట్వీట్ చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కీర్తించే వ్యక్తిత్వం ఉన్న నేత వాజ్‌పేయి అనిపేర్కొన్నారు. వాజ్‌పేయితో గడిపిన ప్రతి క్షణం నేను నేర్చుకోవటానికి లభించిన గొప్ప అవకాశం అన్నారు.రాజనీతి, దేశం పట్ల ప్రేమలో వాజ్‌పేయి ఉన్నతమైన స్థానం పొందారని చంద్రబాబు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో

# విజయఢంకా మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు

### 93 పతకాలు కొల్లగొట్టిన క్రీడాకారులు

### 64 స్వర్ణపతకాలు, 21 రజిత పతకాలు, 8 కాంశ్య పతకాలు

### ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్ కైవశం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** కర్నూల్‌లో జరిగిన ఏపి స్టేట్ 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట క్రీడాకారులు నాలుగు కేటగిరుల్లో 93 పతకాలు కొల్లగొట్టి విజయ దుందుభి మ్రోగించారు. కర్నూల్ నగరంలోని డిఎస్‌ఏ స్విమ్మింగ్‌పూల్‌లో ఆదివారం రాష్ట్ర స్థాయి ఈతల పోటీల్లో మాస్టర్స్ ఆక్వాటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన ఈటోర్నమెంట్స్‌ను కర్నూల్ నగర మేయర్ బివై రామయ్య, రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ ప్రారంభించారు. ఈపోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్స్ స్విమ్మర్లు 14 మంది మహిళలు, 18 మంది పురుషులు మొత్తం 31 మంది పాల్గొన్నారు. పోటీలు, ఫలితాల వివరాలను సోమవారం స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఏ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కార్యదర్శి కలాలి రమేష్, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ విలేకరులకు వివరించారు. మొత్తం 93 పతకాలు కొల్లగొట్టి క్రీడాకారులు విజయదుందుభి మ్రోగించారు. వీటిలో 64 స్వర్ణపతకాలు, 21 రజిత పతకాలు, 8 కాంశ్య పతకాలు సాధించారు. ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్‌ను సైతం కైవశం చేసుకున్నారు.



కర్నూల్‌లో జరిగిన 6వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో విజయదుంధుభి మొగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్ల జట్టు

**విజేతలు వీరే:** ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్‌స్ట్రోక్ విభాగాల్లో 400, 200, 100, 50 మీటర్లు, ఐఎమ్ వయసుల వారీ కేటిగిరుల్లో వీరు తలబడ్డారు. గంజి మోహన్‌బాబు (75+) 3 బంగారు పతకాలు, 1 రజితం పతకం, దిడ్డి పాండురంగారావు (65+) 4 బంగారు, కస్తాల ఏసుమణి (60+) 4బంగారు,భోగిరెడ్డి వననాగ లక్ష్మి (55+) 4 బంగారు, యన్నాకుల రాంబాబు (55+) 1 బంగారు, 1 రజితం, 1 కాంశ్యం, యన్నాకుల ఉషారాణి (50+) 1 బంగారం, 1 రజితం, 1 కాంశ్యం, ఏనుగుల సీతారావమ్మ (50+) 3 బంగారం, 1 రజితం, యలగందుల భవానీ (50+) 1 రజితం, 1 కాంశ్యం, పరిణం రమాదేవి (45+) 3 బంగారం, 1 రజితం, కలాలి నరేష్ (35+) 1 బంగారం, 2 రజితాలు, కలాలి అరుణకుమారి (35+) 3బంగారం, 1 రజితం, కూరపాటి సరితాదేవి (40+) 2 బంగారం, 2 రజితం, రాయూడి నీహారిక (25+) 4 బంగారం, దాసరి లక్ష్మిదుర్గ (30+) 4 బంగారం, కాలూరి వెంకటనారాయణరెడ్డి (25+) 3 బంగారం, 1రజితం, దగ్గుపాటి అశోక్ (30+)3 బంగారం, 1రజితం, యంత్రాతి రామారావు (35+) 2 బంగారం, 1 రజితం, 1 కాంశ్యం, సురేంద్రనాథ్ (20+) 1 కాంశ్యం, చింతపల్లి వీరయ్య, ఇసాక్ (35+) 2 రజితం, 2 కాంశ్యం, పర్చా లక్ష్మణరావు (55+) 1 పసిడి, 1 రజితం, తుమ్మడపు తిరుపతిరావు (20+) 2 బంగారం, 2 రజితం, తుమ్మడపు నాగమణి (40+) 3 బంగారం, 1 రజితం, పర్చా అనంతలక్ష్మి (50+) 1 బంగారం, 1 రజితం, గోపనబోయిన శ్రీనివాసరావు (35+) 4 బంగారం, ముచ్చు నాగేశ్వరరావు (35+)2 బంగారం, ఎం వెంకటేశ్వరరావు (20+) 4 బంగారం పతకాలు సాధించారు. కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, టీమ్ మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ ఆధ్వర్యంలో స్విమ్మర్లు ఈపతకాల పంట పండించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సహాకారంతో రాంకో సిమెంట్స్ యాజమాన్య ఆర్థిక వితరణతో పోటీలకు వెళ్ళినట్లు వారు తెలిపారు. కాగా విజేతలైన స్విమ్మర్లను ప్రభుత్వవిప్ ఉదయభాను, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీ కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కృష్ణాస్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విజిలెన్స్ డిఎస్‌పి మోటపోతుల కిషోర్‌బాబు, కర్నూల్ టోర్నమెంట్స్ నిర్వాహక ప్రతినిధి జె లక్ష్మీనారాయణరెడ్డి, డ్రీమర్స్ స్విమ్మర్స్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, కృష్ణా స్విమ్మర్స్ అధ్యక్షులు పి పాండురంగారావు, స్విమ్మర్లు డాక్టర్ సామినేని దీవక్‌కుమార్, కుర్ర శ్రీనివాసరావు, చిట్యాల మోహన్‌రావు, అప్పన అయ్యప్ప, కృష్ణా స్విమ్మర్స్ పూర్వ అధ్యక్షులు జూటూరి అప్పారావు, రాటకొండ శ్రీనివాసరావు, గోగిశెట్టి మహేష్, చెరుకూరి రమేష్, సీనియర్ స్విమ్మర్ కొల్లి మార్షల్ స్టాలిన్, యలదండి శ్రీనివాసరావు, అల్లి శ్రీనివాసరావు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభినందనలు తెలియజేశారు.



విశాఖ నగరంలో ఈస్ట్ పాయింట్ కాలనీలో వేంచేసిన శ్రీ సాయిబాబా దేవాలయంలో సోమవారం ఉదయం దత్త జయంతి సందర్భంగా శ్రీ దత్త స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఆడారి ఆనంద్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన శరగడం సురేష్



8లో

# విశాఖ వాసుల కల నెరవేరనున్నదా?

## ఎనిమిదేళ్లుగా ముందుకెళ్లని మెట్రో ప్రాజెక్టు -ప్రభుత్వం ఆలోచన ఏమిటీ?

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

మెట్రో రైలు ప్రాజెక్టు విశాఖ వాసులకు నెరవేరని కలగానే మిగిలిపోయింది. ఎనిమిదేళ్లుగా ప్రభుత్వాలు విశాఖను ఊరిస్తున్నాయి.మెట్రో రైలు ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వాలు కేవలం పత్రికలకు ప్రకటనల ఎ పరిమితమవుతున్నాయి. 2015 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పోరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎనిమిదేళ్లుగా మెట్రో రైలు ప్రాజెక్టు పనులు ఒక్కటి కూడా మొదల పెట్టలేదు. ఈ కార్పోరేషన్ ఏర్పాటయ్యాక, విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్రం ఆమోదించింది. ఆ తర్వాత 2017లో కేంద్రం కొత్త మెట్రో రైలు విధానాన్ని మిగతా 8లో



## దంతెవాడ సుక్మా సరిహద్దులో ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సలైట్లు మృతి



8లో

## 3వ వార్డులో ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో ముత్తంశెట్టి



8లో

## ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మికి శ్రీచక్ర నవ వర్ణార్చన



9లో

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

### ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మీడియా సమావేశం : రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆడుదాం ఆం ధ్ర అనే కార్యక్రమం ఈనెల 26వ తేదీన ప్రారంభిస్తున్న నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవనుందని అన్నారు. దేశ చరిత్రలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఆటలు నిర్వహించడం అనేది ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మిగతా 8లో



### 26న స్వర్గీయ ఆడారి తులసిరావు

## కాంస్య విగ్రహం ఆవిష్కరణ



### విశాఖ డైరీ ట్రస్ట్ హాస్పిటల్ క్యాన్సర్ బ్లాక్ ప్రారంభం -వెల్లడించిన ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త


మంగళవారం మధ్యాహ్నం కేంద్ర పశుసంవర్ధక శాఖ పాడిపరిశ్రమల మత్స్య శాఖ మంత్రి పుర్షోత్తమ్ రూపాల చేతుల మీదుగా స్వర్గీయ ఆడారి తులసి రావు కాంస్య విగ్రహాన్ని విశాఖ డైరీ ప్రాంగణంలో ఆవిష్కరిస్తారని అనంతరం 1.30గంటలకు అనంతరం షీలా నగర్‌లోని విశాఖ డైరీ ట్రస్ట్ హాస్పిటల్ నందు క్యాన్సర్ బ్లాక్‌ను మిగతా 8లో

## నాగులాపల్లి, తిమ్మరాజుపేట గ్రామాల చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ప్రగడ



8లో

## కరోనా కేసులు పెరిగితే నైట్ కర్ఫ్యూ తప్పదు



విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

కరోనా మహామ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో నైట్ కర్ఫ్యూ తప్పాదు అని ప్రభుత్వ సంకేతాలు వస్తూన్నాయి. దేశంలో వేగంగా కరోనా కొత్త వేరియంట్ జేఎన్-1 మిగతా 9లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రిస్టియన్ సోదరసోదరీమణులకు కేక్‌లు పంపిణీ చేసిన కెకె రాజు



8లో

### ప్రభుత్వ పాఠశాలలకు

## హైస్పీడు ఇంటర్నెట్

### పేదోడి ఆరోగ్యానికి పెద్ద భరోసా : ఎంపీ విజయసాయి రెడ్డి



8లో

## జయహో 12వ వార్డులో ఎంపీ ఎంవివికి ఘనస్వాగతం



ఆరిలోవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జయహో కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. 7వ రోజు పాదయాత్రలో ప్రజలు ఆయనకు నీరాజనాలు పట్టారు. 8కిలోమీటర్ల మేర మొదలయిన పాదయాత్ర విశాఖలో ప్రజలు ప్రతి అడుగుకు ప్రజలు నీరాజనాలు పడుతున్నారు. ఆరిలోవ, కనక దుర్గానగర్, మిగతా 8లో

## చంద్రనగర్ రైల్వే అండర్‌పాస్ సంపూర్ణం

### అయిదు దశాబ్దాల సమస్యకు పరిష్కారం -డిఆర్ఎం, సిబ్బందికి గణబాబు అభినందనలు



గోపాలపట్నం, డిసెంబరు 25, ప్రభాతవార్త

అయిదు దశాబ్ధాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరింది. నగరానికి అనుసంధానంగా వున్నప్పటికి రైల్వే ట్రాకు ప్రతిబంధకంగా వున్న గ్రామాల కష్టాలకు మోక్షం లభించింది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జిల పథకం మిగతా 8లో

### మునగపాకలో అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షకు

## ప్రగడ నాగేశ్వరరావు మద్దతు



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక లో 14రోజుల నుంచి అంగన్‌వాడి కార్యకర్తల నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్షకు సోమవారం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చేతకాని తనం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలను రోడ్డుపై పడేటట్లు చేశారు. ఎన్నికల ముందు మిగతా 8లో

## కొత్తపేట గ్రామంలో చర్చ్ ప్రార్థనలలో పాల్గొన్న సుకుమార్ వర్మ (తేజ)



విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ) రాంబిల్లి మండలం కొత్తపేట గ్రామంలో చర్చ్ ప్రార్ధనలలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఎమ్మెల్యే, తేజ వారి మిగతా 8లో



జివిఎంసీ 1వ వార్డులో ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చర్చ్ పాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షులు తెలిపారు. ఈకార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు భీమిలి నియోజకవర్గం ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# క్రీస్తునామం..ప్రజలకు శాంతి,సమాధానం..!

### మండలంలో భక్తిశ్రద్ధలతో 'క్రిస్మస్'వేడుకలు



కొయ్యూరు, డిసెంబర్25, ప్రభాతవార్త

యేసుక్రీస్తు నామస్మరణతోనే ప్రజలకు శాంతి, సమాధానం లభిస్తాయని పలువురు దైవవక్తలు బోధించారు. సోమవారం మండలంలోని అని గ్రామాల్లోని పలుచర్చిలలో స్థానిక క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్‌వేడుకలను నిర్వహించుకున్నారు. మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో యునైటెడ్‌చర్చి, ఫెలడెల్ఫియా, పెంతుకోస్తు, ఒలీవలప్రార్ధనామందిరం, క్రైస్తచర్చి తదితర క్రైస్తవప్రార్ధనా మందిరాల్లో స్థానిక పాస్టర్ల నేతృత్వంలో క్రైస్తవభక్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. అతిథులను ఆహ్వా నించి ప్రేమవిందు ఏర్పాటుచేసి, క్రీస్తువిశ్వాసులకు మాత్రం దేవుని వ్యాఖ్యవిందు అందించారు. పలుచర్చిల్లో పాస్టర్లు బోధిస్తూ– మానవులు దేవునిపట్ల విశ్వాసం కలిగియుండాలన్నారు. దేవుని అనుగ్రహంలేనిదే భూమిపై ఎటువంటి కార్యం జరగదన్నారు. దేవునిపట్ల ప్రేమాభిమానాలు, విశ్వాసం కలిగియుండటం వలన ప్రజలకు శాంతి,సమాధానం లభిస్తాయన్నారు. అది యేసుక్రీస్తు నామంతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా విశ్వాసులు ప్రత్యేకప్రార్ధనలు చేసారు. కిస్మస్ వేడుకలతో పలుగ్రామాల్లో క్రైస్తవప్రార్ధనామందిరాలు ఆధ్యాత్మికతతో సందడిగా మారాయి.

# ప్రజలపక్షాన పోరాడే ఏకైకపార్టీ 'సిపిఐ'

### వ్యవస్థాపక దినోత్సవంలో మండల కార్యదర్శి ఇరువాడ దేవుడు

కొయ్యూరు, డిసెంబర్25, ప్రభాతవార్త



ప్రజాసమస్యలపై నిత్యం స్పందిస్తూ, ప్రజలపక్షాన నిలబడి పోరాడే ఏకైకపార్టీ సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ మండలకార్యదర్శి ఇరువాడదేవుడు అన్నారు. సోమవారం మండలంలోని అంతాడ పంచాయితీ, మునసల గ్రామంలో సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అల్లూరిజిల్లా సిపిఐ కార్యవర్గసభ్యుడు ఉల్లిసత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పార్టీజెవడాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మండలకార్యదర్శి ఇరువాడదేవుడు మాట్లాడుతూ–ఈరోజు ప్రభుత్వం కొండపోడుభూములకు పట్టాలు మంజూరు చేస్తుందంటే అది కేవలం సిపిఐ పోరాట ఫలితం మాత్రమేనన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో సిపిఐ పోటీచేస్తుందని, దీనికి ప్రతికార్యకర్త దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గిరిజన సమాఖ్య మండలకార్యదర్శి పొటుకూరి దారమల్లేసు, ఉల్లి విజయ్‌కుమార్. సమిడి చంటిబాబు, లోచెల లక్ష్మణరావు, ఉల్లి దేవ, పాంగి విజయ్, సుర్ల అర్జునరావు, పాంగి కళ్యాణ్, పొటుకూరి గంతయ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మోకాళ్లపై నిల్చుని 'అంగనవాడి'నిరశన




కొయ్యూరు, డిసెంబర్25, ప్రభాతవార్త

తమకు పనికి తగిన వేతనాలు పెంచాలంటూ, ఉద్యోగభద్రత కల్పించాలంటూ సిఐటియు నేతృత్వంలో గతకొన్నిరోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న అంగనవాడివర్కర్లు, హెల్పర్లు 15వరోజైన సోమవారం మోకాళ్లపై నిల్చుని నిరశన వ్యక్తంచేసారు. తమను ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో తాము కాళ్లుండి కూడా మోకాళ్లపై నిల్చునే పరిస్థితి ఏర్పడిందన్నారు. న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అంగనవాడివర్కర్లు, హెల్పర్లు కోరుతున్నారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు తాము అందోళనలు ఆపేదిలేదని హెచ్చరించారు. సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో జరుగుతున్న ఈ నిరశనల్లో అంగనవాడివర్కర్లు,హెల్పర్ల యూనియన్‌నేతలు ముత్యాలమ్మ, అచ్చియమ్మ, జిపిరమ్యలత, డివిరమణమ్మ, రాజేశ్వరి, బేబీరాణి, దివ్యకుమారి,చింతల్లి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ మాతో కలసి రావాలి

### పవన్‌ను సిఎంను చేస్తా -రేవంత్‌రెడ్డి నన్ను పెడచెవిని పెడితే మూల్యం చెల్లించుకోక తప్పదు -ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్



విశాఖసిటీ డిసెంబర్ 25, ప్రభాతవార్త

ప్రజలందరికీ మేర్రీక్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్ చాలాందికి మేర్రీక్రిస్‌మస్ అంటే తెలియదని అన్నారు. ఆయన ఆశీలమెట్టలో గల ప్రజాశాంతి పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సుమారు 2వేల సంత్సరాల క్రితం జన్మించారని 33 సంత్సరాలు ఆయన జీవించి తరువాత ఆయన శిలువ వేయబడి న తరువాత వారం రోజుల తరువాత బ్రతికి వచ్చి అందరికీ కనిపించారని తిరిగి 2 వేల సంత్సరాల తరువాత వస్తానని చెప్పారని ఆయన రాకకోసమే అందరూ ఎదురు చూడాలని తెలిపారు. ప్రభువు బ్రతికి ఉన్నాప్పుడు ఎన్నో అద్భుతాలు చేసారని మృతిచెందిన లాజరస్ ను బ్రతికించడం, కళ్ళులేనివారికి కళ్ళు ప్రసాదించేవారని, కాళ్ళు ,చేతులు లేనివారికి అవి తెప్పించారని అటువంటి అద్భుతాలు చేసి ప్రజలను రక్షించేందుకు ఆయన తన రక్తాన్ని చిందించిన మహావ్యక్తి అని ఆయన తెలిపారు. అటువంటి క్రిస్‌మస్ కోసం ముందురోజు రాత్రినుండి ఆయన ప్రార్ధనలో ఉండాలేతప్పా రాత్రి మధ్యం సేవించి రోడ్డు పై పిచ్చి కేకలు వేస్తూ , వాహానాలు అతివేగంగా డ్రైవ్‌చేస్తూ మరణించడం కాదని ఆయన తెలిపారు. దేశంలో కరోనా వైరస్ తీవ్ర రూపం దాల్చుతుందని వైద్యులు హెచ్చరిస్తూన్నారని గతంలో ఎందో మందిని కోల్పోయం అని తిరిగి అటువంటి రోజులు రాకూడదని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని మోదీ ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు. పవన్‌కళ్యాణ్ బీజేపీ తో కలసి వెళ్ళుతున్నారని ఆంధ్రలో తెలుగుదేశం పార్టీ అని అంటున్నారని పూర్వం ఒక పాట ఉన్నాట్లు పుట్టింటోలు తరిమేసారు, కట్టుకున్నోడు వదిలేసాడు అని పాటలాగా అయిపోతుందని బీజేపీ, టిడీపీ ఇద్దరూ ఆయనను మోసం చేస్తారని తనతో వస్తే పవన్‌కు ముఖ్యమంత్రిచేసి తాను ఎంపీగా ఢిల్లీకి వెళ్ళి విదేశాంతగ మంత్రి పదవి తీసుకొని దేశానికి నిధులు తీసుకొని వస్తానని ఆయన చెప్పారు. తెలంగాణాలో ఒక శాతం ఓటు బ్యాంకు ఉన్నా కాంగ్రెస్ గెలిచిందని ఆంధ్రలో తనపార్టీ గెలవడం ఖాయమని ఆయన స్పష్టం చేసారు. రేవంత్‌రెడ్డి డిసెంబర్ 13న కలసి ఈనెల 30న గ్లోబల్ పీస్ సమ్మెట్‌కు వస్తానని చెపా ్వరని అది ఇప్పుడు ముఖ్యమంత్రి అయిన తరువాత పెడచెవిన పెడుతున్నారని నీవు రాజశేఖర్‌రెడ్డికన్నా గొప్ప వ్యక్తివి కావని అది గుర్తు పెట్టుకొని మెలగాలని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి ఐదు సంత్సరాలు పాలించారని నీవు ఐదు నెలలు కూడా పాలించలేవని హెచ్చరించారు. సతీష్‌కుమార్‌ను పట్టుకొని నీవు వెళ్ళుతున్నావని వారు దొంగలు అని ఆ సత్యం తెలుసుకోవాలని సూచించారు.

# మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళులు అర్పించిన భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధనేష్



విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖపార్లమెంటు జిల్లా ఎస్.కోట నియోజకవర్గం కో కన్వీనర్ చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో విశాఖ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరంగదానేష్ ముఖ్యఅతిధిగా కొత్తవలస మండలం లో కొత్తవలస కూడలిలో వివేకానంద విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేసి వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ధానేష్‌మాట్లాడుతూ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జయంతి సుపరిపాలన దినోత్సవం సందర్భంగా కొత్తవలస మండల భారతీయజనతా పార్టీ కొత్తవలస మండల నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సూపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. వాజ్‌పేయి సుపరిపాలన అందించారని పలువురు గుర్తు చేసుకున్నారు.

# ప్రజలు సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు సోమవారం ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవిం చారు వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబందిత అదికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# దంతెవాడ సుక్మా సరిహద్దులో ఎన్‌కౌంటర్

ముంచంగిపుట్టు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ సుక్మా సరిహద్దు ప్రాంతంలోని తుమ్మాపాల్, డబ్బాకున్నా గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్యజరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. ముగ్గురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సమయంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నక్సల్స్ సంబంధిత సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కాటేకళ్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దబ్బకున్న గ్రామ సమీపంలోని కొండ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్ రాజ్ పి. మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.30గం.ల ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ సమయంలో భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం ఆ ప్రాంతంలో ఉందని ఆయన చెప్పారు. ఆ సమయంలో నక్సలైట్లతో ఎదురుకాల్పులు జరిగాయి. రాష్ట్ర పోలీసు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), బస్తర్ ఫైటర్స్‌లోని రెండు విభాగాల సిబ్బంది ఆపరేషన్‌ను ప్రారంభించారని సుందర్‌రాజ్ పి.చెప్పారు. ఈ ఆపరేషన్ దంతెవాడ సుక్మా అంతర్ జిల్లా సరిహద్దులోని తుమ్‌క్‌పాల్ పోలీస్ క్యాంపు నుంచి దబ్బకున్న వైపు సాగుతోంది.

# ఆడారి ఆనంద్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన శరగడం సురేష్

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చొరవతో వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో విశాఖ పశ్చిమ నియోజకవర్గం క్లస్టర్ -4 యువజన విభాగం మండల అధ్యక్షులుగా నియమించబడ్డ శరగడం సురేష్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీలో మీరు నియోజకవర్గంవిభాగాన్ని ముందుకు నడిపే బాధ్యత తీసుకోవాలని అన్నారు. పార్టీలో చురుగ్గా పనిచేస్తూ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర్ రావు, గునిశెట్టి శ్రీనివాస్ రావు, గొర్లె అప్పలస్వామి నాయుడు వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మునగపాకలో అంగన్‌వాడీ కార్యకర్తల దీక్షకు..

7వ పేజీ తరువాయి..

జగన్‌రెడ్డి ఇచ్చిన హమీలను విస్మరించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తప్పనిసరిగా చంద్రబాబునాయుడు అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేస్తారు న్యాయం చేసే విధంగా తెలుగుదేశ పార్టీ చర్యలు చేపడుతుందని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీను, తెలుగు యువత యలమంచిలి నియోజకవర్గం అధ్యక్షుడు పెంటకోట విజయ్, భీమరశెట్టి శ్రీను, దాడి ముసిలినాయుడు టెక్కలి పరశు రామ్, దాడి శివ, పెంటకోట శ్రీరామమూర్తి మొల్లేటి సత్యనారాయణ ఆడారి కన్నబాబు పాల్గొన్నారు.

# నాగులాపల్లి, తిమ్మరాజుపేట గ్రామాల చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ప్రగడ

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మునగపాక మండలం నాగులాపల్లి తిమ్మరాజుపేట చర్చిలో జరిగిన క్రిష్మస్ వేడుకల్లో తెలుగుదేశంపార్టీ నాయకులతో కలిసి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని అక్కడకు విచ్చేసిన క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావుతో పాటు ఈకార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీను, తెలుగు యువత యలమంచిలి నియోజకవర్గం అధ్యక్షుడు పెంటకోట విజయ్, భీమరశెట్టి శ్రీను, పెంటకోట శ్రీరామమూర్తి అడారి కన్నబాబు, పి రాజు నాయుడు మళ్ల వరహా నరసింగరావు పాల్గొన్నారు.

# విశాఖ వాసుల కల నెరవేరనున్నదా?

7వ పేజీ తరువాయి..

తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం డీపీఆర్‌ను సవరించి పంపించాలని అదే ఏడాది ఆగస్టులో పాత డీపీఆర్‌ను కేంద్రం వెనుక్కిపంపింది.విశాఖ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి 2017లో డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించింది. 2017లో రూపొందించిన డీపీఆర్ ప్రకారం 8,300 కోట్లతో 42.5 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిరి ్మంచేలా ప్రాజెక్టు రూపొందించారు. 2018లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ డీపీఆర్‌ను మార్చారు. అయితే, ఆంధ్రప్రదేశ్ నుంచి విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి ఎటువంటి డీపీఆర్ రాలేదని కేంద్రం చాలా సార్లు ప్రకటించింది. 2019 డిసెంబర్‌లో ఈ ప్రాజెక్టు పురోగతి పై అప్పటి మున్సిఫల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ కదలిక లేదు. టీడీపీ హయాంలో 42.5 కిలోమీటర్ల మేర చేపట్టే పనుల కోసం డీపీఆర్ రూపొందించి, ఆ ప్రాజెక్టు కోసం టెండర్లు ఆహ్వానిస్తే అయిదు కంపెనీలు బిడ్లు వేశాయి. ఈ ప్రాజెక్టు పనులు అప్పగించాలని చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడం, 2019 సార్వత్రిక ఎన్నికలు రావడంతో బిడ్డింగ్ ప్రక్రియ ఆగిపోయింది. 2023, సెప్టెంబర్‌లోమెట్రో ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పాత టెండరు రద్దు చేసింది. ఈ ప్రభుత్వం కొత్త డీపీఆర్‌ను తయారు చేసింది. కార్పొరేషన్ అధికార యంత్రాంగంతో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.జవహర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక సమస్యలను పరిష్కరించి 2024 జనవరికి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశిం చారు. 2019కి ముందు వైజాగ్ మెట్రో రైలు ప్రాజెక్టు పొడవు 42.5 కిలోమీటర్లు కాగా, 76.9 కిలో మీటర్లుకు పొడిగించారు. భోగాపురం, అనకాపల్లి, పెందుర్తి ప్రాంతాలకు ప్రాజెక్టును విస్తరించారు. దీంతోపాటు ఆధునాతన ట్రామ్ వ్యవస్థను కూడా ప్రతిపాదించారు. 60 కిలోమీటర్ల మేర ట్రామ్ లైన్‌స ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి కొత్త డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)ను ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన విషయం పాఠకులకు తెలిసిందే.2024 జనవరి 15న విశాఖలో మెట్రో రైల్ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త డీపీఆర్ ప్రకారం 14,309 కోట్ల రూపాయలతో 76.5 కిలో మీటర్ల మేర నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. 2021 అంచనాల ప్రకారం విశాఖలో జనాభా 25 లక్షలకు మించి ఉంది. మెట్రో రైలును ప్లాన్ చేసిన శివారు ప్రాంతాలకు కూడా కలుపుకుంటే మొత్తం జనాభా 41 లక్షలకు దాటనున్నది. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించే సమయంలో రాష్ట్రంలో విశాఖ, విజయ వాడలలో మెట్రో రైలు ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తామని అప్పట్లో కేంద్రం రీఆర్గనైజేషన్ చట్టంలో పేర్కొంది. దీంతో అప్పటి నుంచి మైట్రో రైలు దిశగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. 2018 నాటికి తొలిదశ పనులు పూర్తి చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. ఆ తర్వాత అసలు మెట్రోకు సంబంధించిన వార్తలు పెద్దగా చూసింది లేదు. ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ది ఉన్నట్లు కనిపించడం లేదు. ఎందుకంటే సార్వత్రిక ఎన్నికల ముందు డీపీఆర్ ఆమోదించడం నిర్లక్ష్యానికి కనిపిస్తోందని, గత ప్రభుత్వం కూడా ఈ విధంగా వ్యవహరించిందని నగర వాసులు వ్యాఖ్యానిస్తున్నారు.

# 26న స్వర్గీయ ఆడారి తులసిరావు ....

7వ పేజీ తరువాయి..

ఆయన ప్రారంభిస్తారు. మధ్యాహ్నం కార్యక్రమం అనంతరం ఉత్తరాంధ్ర జిల్లాల పా ఉత్పత్తిదారులతో పరిశ్రమలతో ముఖాముఖి సమావేశం అవుతారని తెలిపారు. ఈకార యక్రమంలో విశిష్ట అతిధులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు గుడివాడ అమర్నాధ్, సీదరి అప్పల రాజు, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరిసింహారావు, లోకసభ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఈకార్యక్రమానికి నగర మేయర్ డిప్యూటీ మేయర్లు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, అందరూ హాజరువతున్నారని తెలిపారు.

# 3వ వార్డులో ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జీవీఎంసీ నగర 3వ వార్డులో ఉన్న ఆంధ్ర బాపిస్ట్ చర్చిలో సోమవారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చర్చ ఫాదర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు భీమిలి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

7వ పేజీ తరువాయి..

నిలవనుందని అన్నారు. దేశ చరి త్రలోనే ఒక రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి ఆటలు నిర్వహించడం అనేది ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ ఆడుదాం ఆంధ్రకు ఇప్పటివరకు సుమారు కోటి 40లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దీని ద్వారా గ్రామీణ లేద పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి యువతలో ఉన్న నైపుణ్యాన్ని తీసేందుకు పురుషులు మహిళల విభాగంలో ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా ఈకార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందించటమే కాకుండా మనిషిలో సానుకూల దృక్పథం ఏర్పడుతుందని అన్నారు ఈకార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల దృష్టి మళ్ళించేదుకే టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. నగరంలో ఉన్న పలు వ్యాపారస్తులను బిల్డర్లను బెదిరించి ప్రజల దృష్టి మళ్ళించే విధంగా అయ్యన్నపాత్రుడు , ఇతర టిడిపి నాయకులు అసత్యప్రచారం చేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మన ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ది కోసం అహర్నిషలు కృషిచేస్తున్నారని ఈక్రమంలో మూడు రాజధానులు ప్రతిపాదన తీసుకొచ్చి విశాఖ పరిపాలనా రాజధానిగా చేస్తుండడం ద్వారా ప్రభుత్వం పైన మంచి సానుకూలదృక్పథం ఉందని అన్నారు. ఇటువంటి తరుణంలో ప్రజల దృష్టి మళ్లించేందుకు స్థానిక వ్యాపారస్తులను బిల్డర్‌లను బెదిరించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యుల పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. లోకేష్ చేసిన పాదయాత్ర అట్టర ఫ్లాప్ కావడంతో విశాఖ ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# కొత్తపేట గ్రామంలో చర్చ్ ప్రార్ధనలలో పాల్గొన్న సుకుమార్ వర్మ (తేజ)

7వ పేజీ తరువాయి..

సొంత నిధులతో క్రిస్టియన్ సోదరీమణులకు కానుకలుగా చీరలు అందజేయడం జరిగింది ఈసమావేశంలో తేజ మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ నిస్సహాయల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమాగుణం వంటి సందేశాలతో విశ్వ మానవాళికి దారి చూపిన కరుణామయయుడు జీసస్ పుట్టినరోజు సందర్భంగా క్రైస్తవ సోదరసోదరమణులు కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చర్చి ఫాదర్ తేజకి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాంబిల్లి మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# చంద్రనగర్ రైల్వే అండర్‌పాస్ సంపూర్ణం

7వ పేజీ తరువాయి..

రూపంలో వేలాది మంది గ్రామస్థుల రాకపోకలకు మార్గం సుగమం అయ్యింది. స్థానిక ఎమ్మెల్యే గణబాబు చొరవతో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా సాగిపోయి సోమవారంకు సంపూర్ణంగా పూర్తయ్యాయి. రైల్వే ట్రాకు ఆవలి చంద్రనగర్, ఆదర్శ నగర్, యల్లపువానిపాలెం తదితర గ్రామాల రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గోపాలపట్నంకు ఆనుకుని వున్న గ్రామాలైనప్పటికి రైల్వే ట్రాకుల కారణంగా తీవ్ర జాప్యానికి గురయ్యేవారు. ఇటీవలి కాలంలో కేంద్రప్రభుత్వం అండర్‌పాస్ బ్రిడ్జిల నిర్మాణంపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా చంద్రనగర్ వద్ద రైల్వేట్రాకుల వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు. మూడు భారీ క్రేన్‌ల సాయంతో ప్రికాస్టింగ్ విధానం ద్వారా ముందుగానే సమకూర్చుకున్న ట్రాకులను గంటల వ్యవధిలోనే ఏర్పాటు చేసి రైళ్ళ రాకపోకలకు వీలుకల్పించారు. డిఆర్‌ఎం సౌరవ్‌ప్రసాద్ దగ్గరుండీ పనులను పర్యవేక్షించారు.

### గణబాబు అభినందనలు....

ఆది నుంచి చంద్రనగర్ రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి పనులపై ప్రత్యేక దృష్టి సారించి రైల్వే అధికారులతో పలు దఫాలుగా చర్చించి ఒప్పించిన పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఈ సందర్భంగా హర్షం వెలిబుచ్చారు. డిఆర్‌ఎం సౌరభ్‌ప్రసాద్ అలాగే బ్రిడ్జి నిర్మాణంలో పాల్గొన్న సిబ్బందికి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా గణబాబు మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిదిలో రామ్మూర్తిపంతులు పేట, మర్రిపాలెం, పాతగోపాలపట్నం, ఎస్ఎస్1, ఎస్ఎస్2 ప్రాంతాలలో అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జిలను నిర్మించడం జరిగిందన్నారు.

### మరో బ్రిడ్జి నిర్మించాలి...

కాగా చంద్రనగర్‌లో నిర్మించిన ప్రస్తుత బ్రిడ్జి వెడల్పుతో కొన్ని సమస్యలున్నాయని, ఒకేమారు ఎదురెదురు రాకపోకలకు ఇబ్బందులున్నాయని పేర్కొంటూ మరో బ్రిడ్జి నిర్మాణానికి చొరవ చూపాలని డిఆర్‌ఎం సౌరభ్‌ప్రసాద్‌ను గణబాబు కోరారు. ట్రాఫిక్ జాం అయ్యే పరిస్థితిని సత్వరమే అధిగమించాలంటే మరో అండర్‌పాస్‌ను ఏర్పాటు చేయాల్సి వుందని సూచించారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిఆర్‌ఎం లెవెల్ క్రాసింగ్ పనులు పూర్తయ్యేలోపే నిర్మాణం చేసేలా చొరవ చూపుతానని హామి ఇచ్చారు. ఎన్నో ఏళ్ళుగా రైల్వే ట్రాకు సమస్య పరిష్కారం ఎదురుచూస్తున్న గ్రామస్థులు ఇటు రైల్వే అధికారులకు, అటు గణబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు క్రిస్టియన్ సోదర, సోదరీమణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం నియోజకవర్గంలో గల క్రిస్టియన్ సోదర సోదరీమణులకు కేకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్ కుమార్‌రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# జయహో 12వ వార్డులో ఎంపీ ఎంవివికి ఘనస్వాగతం



7వ పేజీ తరువాయి..

న్యూ అంబెద్కర్ నగర్, ప్రజాశాంతినగర్ రాజీవ్ నగర్ నెహ్రూ నగర్, దుర్గానగర్, ప్రాంతాలలో పాదయాత్రగా ఆయన గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు విశాఖ స్థానిక జీవీఎంసీ 12వ వార్డు కార్పొరేటర్ అక్కారమాని రోహిణి రామన్ తో కలిసి సోమవారం 7వ రోజు 8కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం పాదయాత్రకు ప్రజలు ఆప్యాయతో స్వాగతం పలుకుతూవారి సమస్యలను తెలుసుతున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 7వ రోజు 12వ వార్డులో తొలి రోజు పాదయాత్రలో భాగంగా రపజలు దారి పొడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడి పాలనలో అన్ని వార్గల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. ఈ రాష్ట్రానికి మళ్లా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ముదుకు సాగుతున్నారు. ఈ రాష్టానికి జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈకార్యక్రమంలో తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, చొక్కర శేఖరరావు బొండా శ్రీనివాసరావు సత్తి మంద రెడ్డి బోణీ శివ రామకృష్ణా సుబ్బారెడ్డి, సూర్యారావు సుజాత, రత్నం అర్జున మెహన్, రొంగలి శ్రీను సంతోష్, రాజలమ్మ, సుజాత, కొండమ్మ, వరహాలు, కృష్ణారావులు రాజలమ్మ పలు కార్పొరేటర్లు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, వివిధ అనుభంద సంఘాల నాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు ...

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి


డిజిటల్ లెర్నింగ్ అంతరాయం లేకుండా కొనసాగేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించనున్నదని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి తెలిపారు. సోమవారం సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో 40వేలపైగా పాఠశాలలను ఇంటర్నెట్ పరిధిలోకి తెచ్చారని, ఇప్పటికే 8,700 పాఠశాలలకు నెట్ సదుపాయం అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు జియో ద్వారా ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నూరుశాతం డిజిటలైజేషన్ దిశగా ప్రభుత్వ పాఠశాలలు మారనున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్ ఆర్యోగశ్రీ పథకం కింద 25 లక్షల రూపాయల వరకు జగన్ ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 3,257 ప్రొసీజర్స్‌లో 25 లక్షల వరకు ఉచిత చికిత్స అందించనున్నట్లు ఆయన చెప్పారు. చికిత్స అనంతరం విశ్రాంతి సమయానికి ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. ఇప్పటివరకు 1.04 లక్షల ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్రాన్ని పీడుస్తున్న శనిజగన్

### పులివెందులలో కూడా అభివృద్ధి శూన్యం -చంద్రబాబుకి పదవులు కొత్తకాదు...

### ఆయన ఆలోచన అంతా తెలుగుప్రజల గురించే : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



చంద్రబాబుకి పదవులు కొత్తకాదని ఆయన రికార్డును ఎవ్వరూ బద్దలు కొట్ట లేరని అతని ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే అని తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. సోమవారం విజేఎఫ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలలో (చక్రాయపేట, వేంపల్లి, లింగాల, వేముల, తొండూరు) కనపడని అభివృద్ధి సింహాద్రి పురంలో కనబడిందంటే అర్ధ చేసుకోవాలని చెప్పారు. సింహాద్రిపురం అంత అభివృద్ధి చేశాడంటే వాళ్ల తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు జరగని అభివృవృద్ధి ఇప్పుడు జరిగిందటే ఆలోచించుకోవాలన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి అనేది శూన్యం అన్నారు. ఈ నాటుగున్నర ఏళ్లలో వులివెందులలో ఉన్నవి పడగొట్టడం, పెట్టడం ఇవి స్థిరంగా ఒక్కపని కూడా సక్రమంగా సైకో జగన్‌చేయడం లేదని ఆయన దుయ్యబట్టారు. పులివెందుల నియోజకవర్గ ప్రజలకు యువతకు ఉపాధి కూడా చూపించలేదని ఒక్క ఉద్యోగం కూడా లేదని వులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే విగ్రహాలు పెట్టడం, కూల్చడం కాదని రెండు రోడ్డు వేయడం అని పాడిపరిశ్రమ అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు. ఏ అభివృద్ధి కూడా నోచుకోలేదని రాష్ట్రంలో రైడీయిజం పెంచి పోషించారని ఆయన ఆరోపించారు. అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే మీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఇదిలా ఉండగా క్రిస్మస్ సందర్భంగా షర్మిల తన సోదరుడు జగన్‌కి కాకుండా చంద్రబాబు, లోకేష్‌కు క్రిస్మస్ కానుకలు గ్రీటింగ్స్ పంపించడాన్ని ప్రకారం చూస్తే, జగన్‌కు ఆయన కుటుంబ సభ్యుల ఆదరణ ఏమాత్రం ఉందో అర్ధం చేసుకోవచ్చు అని ఆయన ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బొడేపూడి దొరబాబు, డాక్టర్ పవూర్ నికుంజ్, బిసి సెల్ నాయకులుదువ్వి పరమేవ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేసిన కెఏ పాల్



విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మేరీక్రిస్‌మెస్ సందర్భంగా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కె.ఎ.పాల్ తెలుగుశక్తి అధ్యక్షులు బి.వి.రామ్ తో కలసి నగరంలో రోడ్డు ప్రక్కన ఉన్నావారికి దుప్పట్లు, బట్టలు, భోజనం పేకెట్లు పంపిణీ చేసారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశం అనంతరం ఆర్‌టీసీ కాంప్లేక్స్ వద్ద రోడ్డు పై ఉన్నా వారికి అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మేరీ క్రిస్‌మస్ రోజు అందరూ ఆనందంగా ఉండాలని ఎవ్వరూ భోజనం లేకుండా ఉండకూడదని ఆయన తెలిపారు. మధ్యరాత్రిలో అదే రోడ్డులో వెళ్ళుతుండగా కనీసం కొంత మంది పై దుప్పటి కూడా లేకుండా పడుకున్నారని అది చూసి చలించిపోయానని తాను ఎన్నోరోజులు పాటు దుప్పటి కూడా కప్పుకోకుండా రైల్వే స్టేషన్‌లో పడుకున్నానని ఆబాధలు తనకు తెలుసునని ఆవేదన వ్యక్తం చేసారు. తాను రాజకీయాలలోకి వచ్చింది పేదరికం నిర్మూలన చేసేందుకే అని ఎంపీ అయి విదేశాంగమంత్రి అయిన తరువాత విదేశాల నుండి డబ్బుతీసుకొని వచ్చి ఇటువంటి వారిని పూర్తి స్థాయిలో ఆదుకోవటానికి ప్రయత్నిస్తానని తెలిపారు. తన వద్ద వంద రూమ్‌లు ఉన్నాయని కరోనా వైరస్ కారణంగా ప్రభుత్వం ఆ రూమ్‌లు వాడుకోవచ్చునని స్పష్టం చేసారు.

### సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో

## చేయి చేయి కలుపుదాం చేతనైన సాయం చేద్దాం

అనకాపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



అనకాపల్లి ఎన్టీఆర్ అనుమతి నందు , వెంకుపాలెం వృద్ధాశ్రమం నందు సోమవారం సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో రోగులకు బాలింతలకు, పిల్లలకు సుమారు రెండు వందల మందికి పైగా రోగులకు వివిధ రకాల ఫ్రూట్స్ బ్రెడ్, గ్లూకోస్ అందించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.హిమశేఖర్ విద్యాసంస్థల చైర్మన్ కె పరమేష్ పాల్గొని మాట్లాడుతూ సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షులు పి సురేష్‌ని, సంఘ సభ్యులను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరి సేవా భావం కలిగి ఉండటం చాలా అవసరం అని పేర్కొన్నారు. సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో జరగాలి అని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం తరుపున ఇబ్బందులలో ఉన్నవారికి సహాయ సహకారం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో సంజీవని స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు కె గోపికృష్ణ నాగశివ, శేషు,పూర్ణ, మళ్ళ సాయి, జగన్, భాగ్యలక్ష్మి, రాధా రమేష్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్‌పేయి 99వ జయంతి ఉత్సవాలు

### ఉన్నత విలువల నిండుకుండ : డాక్టర్ శిష్టా లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ ప్రకృతి చికిత్సలయం మహారాణి పేట ఆవరణలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన లక్ష్మీనారాయణ ముందుగా వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భాషా ప్రవీణుడు కవి, సాత్వికుడా సంస్కృతి సాంప్రదయాలకు, విలువలకు కట్టుకబడిన ప్రపంచ నేత వాజ్‌పేయి అని అన్నారు. గ్వాలియర్ లో 1924 డిసెంబర్ 25న జన్మించారని రాజనీతి శాస్త్రంలో ఎంఏ పట్టా పొందారని అనానరు. ఆయన పుట్టినరోజును సుపరిపాలన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది వీరు పదిసార్లు లోకసభకు రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు.భారత విధేశాంగ శాఖ మంత్రిగా భారత ప్రధానిగా ఉన్నత విలువలు కలిగిన పరిపాలనను అందించారు. దేశాన్ని అనేక రంగాలలో తీర్చిదిద్దారని నదుల అనుసంధానకర్తగా కృషి చేశారని నాలుగు లైన్ల జాతీయ రహదారుల విస్తరణ వీరి కార్యదీక్షకు ఒక ఉదాహరణ అని అన్నారు. ఈకారయక్రమంలో ఎస్ శ్రీలక్ష్మి, ఎస్ మహేష్, ఏపీ బిజెపి వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, నగర బిజెపి ఉపాధ్యక్షురాలు టి గిరిజ, యువ మోర్చా త్రినిధి గేదెల శ్రీహరి, బెంగాలి నుంచి వచ్చిన అభిమానులు, దీపంఖానంది. అర్పిత నంది, రూపాంకానంది, పుష్పితనంది, మానిసి నంది ప్రతిమాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ కల్గిన ఉద్యోగులకు బహుమతులు

ఆరిలోవ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

2011లో భారతీయ టెక్కీలచే స్థాపించబడిన ఎవల్యూటిజ్ కార్స్, చికాగో లోని ఒక ఐటి కన్సల్టింగ్ కంపెనీ ప్రధాన కార్యాలయం కలిగి ఉందని, దీని భారతీయ కార్యకలాపాలు 2013లో విశాఖపట్నంలో ప్రారంభమయ్యా యని తర్వాత వివిధ ప్రాంతాల్లో దాని కార్యా లయాలను విస్తరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు.ఎవల్యూటిజ్ తన విజయవంతమైన భారతీయ ప్రయాణంలో 10వ సంవత్సరాన్ని విశాఖపట్నంలో జరుపుకుందని అట్టహాసంగా అన్‌మేజ్ 2023 ఈవెంట్‌ను ఈ నెల నిర్వహించిందన్నారు. ఎవల్యూటిజ్ ఈ దశబ్దకాలంలో అసాధారణమైన మైలురాళ్ళను సాధించిన సందర్భంగా, కంపెనీకి ప్రశంసనీయమైన ఐదు సంవత్సరాలను అంకితం చేసిన క్రమశిక్షణ కల్గిన ఉద్యోగులకు 15 బ్రాండ్ - న్యూ కార్లను, సెలవుతో కూడిన ఉచిత అంతర్జాతీయ టూర్ ప్యాకేజిని అందించిందని తెలిపారు. సరికొత్త టాటా నిక్సన్‌ని అందుకున్నందుకు నేను గర్వపడుతున్నానని ఎలల్యూటిజ్ భారత ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ కిరణ్ కుమార్ కడగను అన్నారు.


### కరోనా కేసులు పెరిగితే నైట్ కర్ఫ్యూ తప్పదు

7వ పేజీ తరువాయి..

విస్తరిస్తోంది. ఉత్తరప్రదేశ్, కేరళలో కేసులు ఎడుగురు మృతి చెందారు. దీంతో ఆర్టీపిసిఆర్ టెస్టులు పెంచాలని రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే సూచించింది. శబరిమలై నుండి వస్తూన్నా స్వాములు కూడా జాగ్రత్తలు పాటించాలని, ఏయిర్‌పోర్టులో వైద్యపరిక్షలు నిర్వహిస్తున్నామని, జలుబు, దగ్గు ఉన్నవారు జాగ్రత్తలుపాటిస్తూ కుటుంబసభ్యులకు కూడా దూరంగా ఒక గదిలో ఐసొలేషన్‌లో ఉండాలని జీవిఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. కేసులు పెరగడంతో ఆలయాలకు వెళ్ళే భక్తులు ఒకే దగ్గర గుంపులు గుంపులుగా ఉండవద్దని దూరం పాటించాలని వైరస్ లక్షణాలు ఉన్నావారు మాస్కులు దరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు కూడా వైరస్ వచ్చిన వారికి వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని వారికి కావలసిన ఆక్సిజన్‌కూడా ఉందని ప్రభుత్వ వైద్యులు తెలిపారు.

## గాజువాకలో నేడు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం

గాజువాక డిసెంబర్25,ప్రభాతవార్త



గాజువాక ఆదర్శ మైదానంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభించనున్నట్లు సోమవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు, మండల పార్టీ అధ్యక్షులు, వార్డు అద్యక్షులు, సచివాలయ కన్వీనర్ గృహ సారధులు తదితరులు పాల్గొనాలని ఆయన కోరారు.

## 5జి ఎక్సలెన్స్‌ని అందించే రెడ్‌మి 13సి 5జి

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

షవోమి ఇండియా భారతదేశంలో రెడ్‌మి 13సి సిరీస్‌తో తన స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూనే రెడ్‌మి ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి తీసికొస్తున్నట్లు ప్రకటించింది. రెడ్‌మి 13సి సిరీస్ కేవలం స్మార్ట్‌ఫోన్ మాత్రమే కాదు ఇది మార్పుకు ఉత్తేరకం ఈ పరికరం అత్యాధునిక సాంకేతికతతో సరసమైన ధరలో వినియోగదారులకు లభిస్తుంది. యాక్సెస్ కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తుంది. రెడ్‌మి హృదయంలో శక్తివంతమైన మీడియా టెక్ డైమెన్సిటీ 6100ప్లస్ ప్రాసెసర్‌తో ఇది మెరుపు వేగంతో పనితీరు ను 2.2 గిగాహెడ్జ్ గరిష్ట వేగంతోఅంతరాయం లేని మల్టీ టాస్కింగ్ ను నిర్ధారిస్తున్న అత్యాధునిక 5జి చిప్‌సెట్ ను కలిగి ఉంది. పుష్కలమైన మెమరీ స్టోరేజ్ రెడ్‌మి 13సి 5జి బి వరకు రామ్‌ని అందిస్తుంది మీ పరికరం అత్యంత డిమాండ్ ఉన్న అప్లికేషన్‌లు గేమ్‌లను కూడా సులభంగా నిర్వమించగలదని ప్రస్తుతం షవోమి వినియోగదారులు రూ. వేయి తక్షణ తగ్గింపును పొందవచ్చు ఐసిఐసిఐ క్రెడిట్, డెబిట్ కార్డులతో వేయి లేదా రెడ్‌మి 13సి 5జి 8జిబి వేరియంట్ పూ వేయి ఎక్స్ఛేంజ్ బోనస్ ఈజీ ఫైనాన్స్ ప్రోగ్రామ్ కింద కూడా వస్తుంది.ఇది సరసమైన ధళర వద్ద స్టైలిస్ డిజైన్ ఆకట్టుకునే కెమెరా సామర్ధ్యాలు విశ్వసనీయ పనితీరు అందిస్తుంది. బడ్జెట్ ను అధిగమించకుండా ఫీచర్ రిచ్ పరికరాన్ని కోరుకునే వినియోగదారులు కోసం రెడ్‌మి ఒక అద్భుతమైన ఎంపిక అని చెప్పవచ్చు

## గాజువాకలో భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

### క్రైస్తవు భక్తులతో కిటకిటలాడిన చర్చలు

గాజువాక డిసెంబర్24,ప్రభాతవార్త



క్రిస్మస్ వేడుకలను క్రైస్తువుసోదరులు భక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. గాజువాక లోని ప్రతీ చర్చిలో క్రిస్మస్ సందడి నెలకొంది. సోమవారం యేసు క్రీస్తు పుట్టిన దినం కావడంతో క్రైస్తువులు ఉదయం నుంచే చర్చిల వద్దకు చేరుకోని ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. దీంతో ప్రార్ధన మందిరంలలో ఆధ్యాత్మిక వాతావరణ నెలకొంది. క్రీస్తు జననాన్ని తెలియజేసే పసువులు పాకలను, క్రిస్మస్, ట్రీని ఆకర్షణీయంగా ఉంచారు. క్రిస్మస్ తాతయ్య వేషదారులు ఇంటింటికి వెళ్లి సందడి చేశారు. చిన్నారులు కేరింతలు కొడుతూ, సరదాగా కబుర్లు చెబుతూ ఆటల్లో మునిగి తేలారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపుకుంటూ సంబరాలు చేసుకున్నారు. చర్చి ఫాధర్స్ క్రిస్మస్ వేడుక యొక్క విశిష్టతను తెలియజేస్తూ... విశ్వంలోని మానవులంతా ఒక్కటేనని, అందరికీ దేవుడు ఒక్కరేనని, బైబిల్, ఖురాన్, భగవద్గీతలో సారంశం ఒక్కటేనని అంతా ప్రేమగా ఉండాలని అన్నారు. వారి వారి మతాలకనుగుణంగా వివధ రుపాలలో దేవుడుగా కొలుచుకుంటారని, పాపులపై ప్రేమగా మెలగాలని, దయ, ప్రేమ, ఆప్యాయతలు ఒకరిపై ఒకరు చూపుకోవాలని, పాపాలను విడనాడి ప్రపంచశాంతి కోసం ప్రతీ ఒక్కరూ పరితపించాలని ఫాదర్స్ క్రైస్తువులకు ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తువు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇంటక్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు......

స్టీల్ ప్లాంట్ ఇంటక్ యూనియన్ ఆధ్వర్యంలో స్టోర్స్ జంక్షన్‌లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు కేక్ కట్ చేసి ఉక్కు ఉద్యోగులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కు మంచి జరగాలని, రానున్న కాలంలో మంచి జరుగుతుందని ఆకాంక్షించారు. ఉక్కు ఉద్యోగులు ఐక్యంగా ఉండి ప్లాంట్‌ను కాపాడుకునేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కారు రమణ, జీ.వీ. సుబ్బయ్య, గొందేశి ప్రభాకర్ రెడ్డి, బి.ఎం.కె. నాయక్, మంత్రి గోపినారాయణ, రమణమూర్తి, పి.పోతారెడ్డి, పీ.వీ.నగేష్. దేముడు, పోలిపల్లి, ఆర్.జగదీష్‌కుమార్, గంగవరం గోపి, ఎస్.ఎస్.రెడ్డి, బాలస్వామి ఎస్‌వీ రమణ పాల్గొన్నారు.

## ఒకరిపై ఒకరు ప్రేమభావంతో మెలగాలి.. అదే యేసు ప్రభువు సిద్ధాంతం

### నగర వైకాపా ప్రధాన కార్యదర్శి పత్నిరావు

గాజువాక డిసెంబర్25,ప్రభాతవార్త



జీవీయంసీ 60వ వార్డు అశోక్ నగర్ యేసు క్రీస్తు మందిరంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చర్చి ఫాదర్ కె. విజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా పత్నిరావు మాట్లాడుతూ క్రిస్తు పుట్టిన రోజు క్రిస్మస్ దినాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఒకరిపై ఒకరు ప్రేమభావంతో మెలగాలి అదే యేసు ప్రభువు సిద్ధాంతం అని అన్నారు. చర్చి ఫాదర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఒకరిపై ఒకరు ప్రేమగా మెలగాలని, ప్రతీ ఒక్కరినీ సన్మార్గంలో నడిపించేందుకు ఏసు ప్రభువు అనేక భోధనలు చేసారని అన్నారు. యేసు భోదనలు మనమంతా పాటించాలని అన్నారు. దయ, ప్రేమ, అప్యాయతలను ఒకరిపై ఒకరు చూపాలని యేసు ప్రభువు కోరుకునేవారని అందుకే యేసు మనందరకు దేవుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర,సోదరీమణులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా కొత్తపాట విడుదల

గాజువాక డిసెంబర్25,ప్రభాతవార్త



గాజువాక హోలీ క్రాస్ చర్చి ఆవరణలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. 'నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చి ఉన్నాను' అని యేసు నామమును భక్తి శ్రద్ధలతో స్మూరిస్తూ క్రైస్తవ సోదరీసోదరులు 2023 సంవత్సరం యేసు జన్మ క్రిస్మస్ సందర్భంగా కొత్త పాటను విడుదల చేసారు. అనంతరం నిర్వహించిన పోటీలలో ఆటలు,పాటలు, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తదితర పోటీలలో ప్రధమ, ద్వీతీయ స్థానంలో గాజువాక హోలీ క్రాస్ క్యాథలిక్ చర్చ్ 11 బహుమతులతో ఓవరాల్ ఛాంపియన్ షిప్ గెలుచుకుందని చర్చి ఫాదర్ ఆర్ జి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## నేటి నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు




విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త .

రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మికంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు మంగళవారం నుండి ప్రారంభం కానుంది. ఉదయం 10 గంటలకు మధురవాడ పరిధిలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడా మైదానంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పార్లమెంట్ సభ్యులు , శాసనమండలి సభ్యులు , జిల్లా కలెక్టర్ , జాయింట్‌కలెక్టర్, అర్జున అవార్డు గ్రహితలు తదితరులు పాల్గోనున్నారు.

## ముగిసిన క్రెడాయ్ ఎక్స్‌పో




విశాఖసిటీ, డిసెంబర్ 25, ప్రభాతవార్త .

క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ యొక్క మూడు రోజుల ప్రోపర్టీ ఎక్స్‌పో సోమవారం తో ముగిసింది. నగర వాసులతో పాటు ఉమ్మడి ఉత్తరా ంధ్ర వాసులు ,తెలుగురాష్ట్రాల ప్రజలు కూడా రావడంతో మంచి స్పందన వచ్చింది, ముగింపు సభకు ముఖ్యఅతిధిగా పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ పాల్గోని ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఇళ్లను అందించడంలో క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ సభ్యుల కృషిని ప్రశంసించారు. నగర అభివృద్ధికి పుష్కలంగా అవకాశం కల్పిస్తోందని , ఇది భవిష్యత్తుకు ఆశాకిరణమని అన్నారు. నగరం అన్ని రంగాల లో అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. బిఆర్.రాజు స్మారక అవార్డు ఆ ంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఆర్కిటెక్చర్‌లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు అందించబడిందని అన్నారు. వారు సలాదిసామ (1వ సంవత్సరం), సోవిత్‌ఖద్కా (2వ సవంత్సరం), బత్తుల జగదీష్‌రెడ్డి (3వ సంవత్సరం) అవార్డులు అందజేశారు. అంతకుముందు విశాఖ విజన్ (బులెటిన్), అసోసియేషన్ యొక్క దిపత్రికను విసిసిఐ చాప్టర్ వైజాగ్‌కి చెందన సుదర్శన్ స్వామి విడుదల చేసారు. కార్యక్రమానికి అధ్యక్షులు ధరే ఒదర్ వరద అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కె.రాజు చైర్మన్, వి.శ్రీను . ప్రతిష్టాత్మకమైన వార్షిక కార్యక్రమానికి గ్రౌండ్‌గా విజయవంతం చేసినందుకు పాల్గోన్న వారందకీ ఎక్స్‌పో కార్యదర్శి కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు ఎగ్జిబిటర్లకు జ్ఞాపికలను అందజేశారు. లక్కీ డ్రాలో లక్కీ విజేతలకు 5 గ్రాముల బంగారు నాణేలను బహుకరించారు. చాప్టర్ జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం నగరంలో వివిధ చర్చిల్లో భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు చేస్తున్న క్రైస్తవ సోదరీ సోదరులు

## ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ చక్ర నవ వర్ణార్చన

విశాఖపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మార్గశిర మాసోత్సవములు-2023 సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 13న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవవర్ణార్చన, లక్ష్మీహోమం, వేద పారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించారు. ధర్మప్రచార మాసోత్సవాలు ఈనెల 19 నుండి 25 సా.6.00గం.లకు ఎం.లలిత, లలిత డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం ఏర్పాటు చేయుట జరిగిందని అందులో భాగముగా ఈ నెల 26న సా.6గం.లకు చెళ్ళపిళ్ళ మహర్షి, విశాఖపట్నం వారిచే బుర్రకథ, ఎస్.ఆనంద్‌కుమార్ రాజప్పనాయుడు వీధి, విశాఖపట్నం వారిచే రాజిబాబు మ్యాజిక్ మాట్లాడే బొమ్మ కార్యక్రమం ఏర్పాటు చేయుట జరిగిందని 25న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 28 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

### భక్తులకు ఉచిత అన్నదాన సౌకర్యం...

మార్గశిర మాసోత్సవముల సందర్భముగా శ్రీ అమ్మవారిని దర్శించుకొను భక్తుల రద్దీ దృష్ట్యా ఈనెల 13 నుండి 11 జనవరి వరకు భక్తుల సౌకర్యార్థము ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్త రోడ్డు వద్ద గల శ్రీ జగన్నాధ స్వామి వారి ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేయడమైనదని అందులో భాగంగా 25న 2000 మంది భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ చేయుట జరిగిందని తెలిపారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకములు ఉదయం 5గం.ల నుండి 6గం.ల వరకు, మధ్యాహ్నం 11.30ని.ల నుండి 12.30ని..ల వరకు (ప్రతీ గురువారముల మినహా మిగిలిన రోజులలో) సాయంత్రం 5.30ని.ల నుండి 6.30ని.ల వరకు పై పూజ సమయంలో అమ్మవారి దర్శనములు నిలుపుదల చేయబడునని తెలిపారు.

## సర్వ మానవాళికి లోక రక్షకుడు యేసు క్రీస్తు

### మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

### -ఘనంగా నిబంధన ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ టీవీ వేడుకలు

పాడేరుడిసెంబర్25, ప్రభాతవార్త



సర్వ మానవాళికి లోక రక్షకుడు యేసుక్రీస్తు అని ఆయన శాంతి స్థాపనకు ఈ లోకానికి మానవ రూపుడై కన్యక గర్భాన జన్మించారు అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ అన్నారు. సోమవారం పాడేరు సిల్వర్ నగర్ నిబంధనప్రార్ధన మందిరం దైవజులు వైవై రత్నం ఆధ్వర్యంలో యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ప్రత్యేకత గురించి దైవజనుడు వైవై రత్నం మాట్లాడుతూ క్రీస్తు యేసు ప్రతీ వారి హృదయంలో ఉంటే అదే నిజమైన మీరు దేవునికి ఇచ్చే క్రిస్మస్ కనుక అని ప్రతీ మానవుడు యేసు మార్గంలో నడవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. చిన్నారులు వేసిన స్కిట్‌లు అలరించాయి. క్రిస్మస్ డాన్సులు చిన్నారులు వేశారు. అనంతరం స్కిట్‌లు డాన్సులు గెలుపొందిన వారికి బహుమతులు రవికుమార్ రమణ మాస్టారు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కెవి రమణ, దైవజనుడు సుమంత్ కుమార్, అశోక్ కుమార్, సత్యరావు, అజయ్ పాల్, హేమలత, భీమరాజు రాణి, రిబ్కా, కారుణ్య జాస్మిన్, రినా, మోహన్ మేరీ, చంద్రిక, జయ, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి జయంతి



పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త

కీ.శే.మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి జయంతి పాడేరులో బిజెపి నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కీ.శే.మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయి సందర్భంగా పాడేరు అంబెడ్కర్ జంక్షన్ వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బీజేపీ జెండాను నాయకులు ఎగరవేసారు. ఇరాడపల్లి పంచాయతీ బొక్కెలు, వంతడపల్లి గ్రామంలో అటల్ బిహార్ వాజపేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేచి నివాళులర్పించి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమహేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకురాలు కురుసా పార్వతమ్మ, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి, రైల్వే బోర్డ్ సభ్యులు పెనుమాక రవి కుమార్, రాష్ట్ర మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యనారాయణమ్మ, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుములు గోపాల్ పాత్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా సోషల్ కో కన్వీనర్ నందోలి శివ కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి దూరు గంగాద్రం, ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకినాడలో 27 నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు

పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త



ఈ నెల 27,38,29, తేదీలలో కాకినాడలో జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.చిన్నారావు కోరారు.అల్లూరి జిల్లా పాడేరు ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల సమస్యల పైన చర్చిస్తారన్నారు. గిరిజన ప్రాంతంలో బీఇడీ, పీజీ కాలేజీలు ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయి టీచర్ పోస్టులో నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలన్నారు. గిరిజన విద్యార్థుల మృతులపై విచారణ చేపట్టి, మృత్యువాత తగ్గడానికి తగ్గు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామన్నారు. ఈ సభకు ముఖ్య వక్తలుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెవిస్ లక్ష్మణరావు, ఐళ్ల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ విఠలపు బాలసుబ్రహ్మణ్యం హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలను విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధవులు సహకరించి జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.చిన్న రావు, జిల్లా ఉపాధ్యక్షులు పి.సింహాద్రి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా వాజ్‌పేయి జయంతి



పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు జిల్లా బిజెపి కార్యాలయంలో మాజీ ప్రధాని కీర్తిశేషులు అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకుని, సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ నగర కార్పొరేటం, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరావు వాజ్‌పేయి గురించి సుపరిపాలన దినోత్సవం గురించి మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు సరభ వేమన బాబు, జిల్లా కార్యదర్శి వి.అబ్బులు, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, అలాగే మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తన్నుల సత్యవతి, అరకు విస్తారక్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాతో క్రీడాకారులకు ప్రోత్సాహం


### ఆడుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు,డిసెంబర్25, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం లభించనుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు జరగనున్న ఆడుదాం ఆంధ్రా పోటీల పోస్టర్‌ను భాగ్యలక్ష్మిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ లోకల్ టాలెంట్‌ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలకు శ్రీకారం చుట్టారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఇదివరకు ఎప్పుడూ చూడని విధంగా ఈ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు ఉండనున్నాయని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,22,13,094 మంది ఆడుదాం ఆంధ్రాకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అందులో 69,78,283 మంది పురుషులు, 52, 34, 713 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో ఉన్నారన్నారు. ఈ పోటీల్లో భాగంగా క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ ఖోఖో, వాలీబాల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నారని చెప్పారు. క్రికెట్ లో 14,33,113 మంది, బ్యాడ్మింటన్‌లో 3,46,835 మంది, వాలీబాల్‌కు 7,00,463 మంది, కబాడీకి 7,82,817 మంది ఖోఖోకు 6,90,829 మంది రిజిస్టర్ అయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సహకరించండి



పాడేరు, డిసెంబర్25,ప్రభాతవార్త

పాడేరు మండలం వనుగు పల్లి పంచాయితీ వనుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వాములు సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ పాన్గి సత్తిబాబు, మండల పోరం అధ్యక్షుడు బద్నాయిని రాంబాబు, కోపరిటీవ్ ఉపాధ్యక్షురాలు వనుగు సావిత్రమ్మ అధ్వర్యంలో ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన ప్రణాళికపై వనుగుపల్లి గ్రామంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు.వనుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సీనియర్ నాయకులు స్వాముల సుబ్రమణ్యం అధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మెంబర్ పూజారి నారాయణమ్మ, వనుగు దేముళ్ళ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయబద్ధమైన కోర్కెలు అమలు చేయాలి

### అంగన్వాడి కార్యకర్తలకు అండగా టిడిపి అండగా నిలుస్తుంది
### -యలమంచిలి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు డిమాండ్



మునగపాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అంగన్వాడీల న్యాయబద్ధమైన కోర్కెలు ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని యలమంచిలి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రం మునగపాకలో అంగన్వాడీలు చేపట్టిన 14వ రోజు నిరసన శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారికి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కూలీలు సైతం 700 నుండి 1000 రూపాయలు రోజువారి వేతనం అందుకుంటుంటే నిత్యావసర వస్తువులు ఆకాశాన్నంటిన ఈ రోజుల్లో రూ. 11,500 అంగన్వాడీలకు కుటుంబాన్ని పోషించుకోవ టానికి ఏమాత్రం సరిపోదు అన్నారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26,000 డిమాండ్ చేయడం న్యాయబద్ధమైందన్నారు. నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అంగన్వాడీలను మోసం చేశారని దుయ్యబట్టారు.అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి వారి అనుమతి లేకుండా తాళం కప్పలు విడగొట్టి చట్టాన్ని చేతిలో తీసుకోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమస్యల పట్ల చేస్తున్న ఆందోళనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు ఎప్పుడు పిలిచినా తమ సహకారం అందజేస్తామని సభాముఖంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు దాడి ముసలి నాయుడు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రి సాయి కృష్ణ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు,క్లస్టర్ ఇన్చార్జి మొల్లేటి సత్యనారాయణ, దాడి శివ, ఆడారి కన్నబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి, జయలక్ష్మి, హేమలత, సరస్వతి, తులసి లక్ష్మి, చంద్రమౌళి వెంకట సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పైల



మాడుగుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త

కె కోటపాడు మండలం దాలివలస చర్చిలో పాస్టర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమ, అభివృద్ధికి సిఎం జగన్ పెద్దపీట

### ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



మాడుగుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమానికి వారి అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి గుడి ముత్యాల నాయుడు సోమవారం దేవరపల్లి మండలం చింతలపూడి శివారు బోడి గరువు, నేరెళ్లపూడి గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సమ్మెద నుండి బోడి గరువు, నేరెళ్లపూడికి రూ. 2 కోట్లతో నిర్మించనున్న రోడ్డుకు ఆయన శంఖుస్థాపన చేశారు. అలాగే బోడి గరువులో 25 లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి కూడా భూమి పూజ చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక తొలిసారిగా పర్యటించిన వ్యక్తిగా మంత్రి నిలిచిపోతారు. 5 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణించి గ్రామాలలో పర్యటన చేశారు. దట్టమైన అటవీ ప్రాంతంలో నడుమ లోతు గెడ్డలు దాటి, గుట్టలు ఎక్కి తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సిఎంకు గిరిజన సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శివారు గిరిజన ప్రాంతాలకు సైతం రహదారులు రవాణా సౌకర్యాలు కల్పనకు పెద్దపేట వేశారని దానిలో భాగంగానే ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అలాగే మారుమూల గ్రామాలకు సైతం విద్య వైద్య సౌకర్యాలు కల్పించడం జరిగిందని అర్హులేని ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు ఇంటికా చేర్చడం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పీటిసి కర్రి సత్యం, అనకాపల్లి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, మండల మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, కొప్పుల్ వెలమ డైరెక్టర్ వి.సింహాచలం నాయుడు, మండల పార్టీ యువజన అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, స్థానిక సర్పంచ్, ఎం.పి.టి.సి.పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆడదాం ఆంధ్ర

### చోడవరం నియోజవర్గంలో పాల్గొంటున్న 25 వేల మంది క్రీడాకారులు



చోడవరం, డిసెంబరు 25, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు నిర్వహించ నున్నట్టు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోలెల్లా 29 రాష్ట్రాల్లో ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలాంటి కార్యక్రమం అది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలు ఉంటాయని వివిధ క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతారని చెప్పారు. క్రీడ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంలో భాగంగా ఆడదాం ఆంధ్ర ప్రభుత్వం తృతీయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఈనెల 26న వైఎస్ఆర్ జిల్లాలో ప్రారంభిస్తుండగా అన్ని జిల్లాల్లో యథ ప్రకారం ప్రారంభమవుతాయని చెప్పారు. చోడవరం నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నుంచి సుమారు 25 వేల మంది క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనే దుకు పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందు సంబంధించి మంగళ వారం ఉదయం చోడవరం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏడు సచివాలయం సంబంధించిన క్రీడాకారుల క్రీడా పోటీలు ప్రారంభం చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. చోడవరం మండలం సంబంధించి 730 జట్లు నమోదు కాగా మొత్తం 6 168 మంది క్రీడాకారులు హాజరవుతున్నట్లు తెలిపారు. క్రీడలకు ఏపీ పుట్టినిల్లు అయితే చోడవరంలో కూడా జాతీయస్థాయి క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. కబడ్డీ ఇత్యాది పోటీలను తిలకించి విజయవంతం తో చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, ఎండిఒ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి



హుకుంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గంలోని హుకుంపేట మండల కేంద్రాం వేదికగా ఈ నెల 29న నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్రను నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపిడీవో కార్యాలయం ఎంపిపి చాంబర్ వద్ద మండల నాయకులు, సర్పంచ్లు, ఎంపిటీసీలు పార్టీ శ్రేణులతో ఎంపిపి కూడా రాజుబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతానికి సంబంధిత నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, జే సీ ఎస్ మండల ఇంచార్జ్ కే.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దర్మయ్య దొర, సర్పంచ్లు, ఎంపిటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు



గాజువాక, డిసెంబర్ 25,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం, నూతన కమిటీ ఏర్పాటు ఈ నెల 24న విస్సర్జ అవాస్, గాజువాక లో జరిగింది. ఈ ఎన్నికలు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ అనిల్ ద్వివేది, ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్లు అవిటి రమణమూర్తి, సీనియర్ కౌన్సిలింగ్ విశాఖపట్నం బార్, రిటర్నింగ్ అధికారులు పృథ్వీ రాజ్, స్వామిలు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా టి.హర్ష వర్ధన్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా తైక్వాండో శ్రీను, షేక్ అబ్దుల్ సలాంలు, జనరల్ సెక్రటరీగా ఎల్ టి చంద్రమౌళి, జాయింట్ సెక్రటరీలుగా బి వామన చారి(ప్రసాద్), యస్ గురుస్వామిలు, ట్రెజరర్గా ఎం.లక్ష్మి నారాయణ, ఈ..సి మెంబర్లుగా ఎం.శ్రీనాథరావు, పి.బాలకృష్ణ, వి.మనిషి, టి.ధనుం జయలు, టి.శంకర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 నుండి 2027 వరకు ఈ కమిటీ కొనసాగుతుందని ఈ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లం మురళీకృష్ణ, సెక్రటరీ పొన్నూరు గణేష్ కుమార్, ట్రెజరర్ చవల చంద్ర శేఖర్, భగత్, తైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి



హుకుంపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలం కేంద్రంలో బిజెపి మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాకినాడ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న జెండా నెగరవేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన మనిషిగా రాజకీయ దృఢ సంకల్పం కలిగిన వ్యక్తిగా ముద్ర వేసుకున్నారన్నారు. ప్రధాన మంత్రి సడక్ యోజన పథకం కింద మారుమూల ప్రాంతాల సైతం రహదారుల సౌకర్యం కల్పించి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు పొందారనీ, అదే కాక కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై యుద్ధం ప్రకటించి భారత సైనికులు ఆత్మ విశ్వాసాన్ని నింపి విజయం సాధించిన మహత్తర శక్తిగా ఆమె అభివర్ణించారు. ఆయన ఆశ సాధనాలు కోసం మనమందరం పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాంగిరాజు రావు, నాయకులు మండల అధ్యక్షులు వంతాల గాసన్న ఆధ్వర్యంలో మండల నాయకులు అందరూ కలిసి జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిపించడమైనది.

## నిష్కలంక రాజకీయ వేత్త మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

ప్రధానిగా దేశానికి అటల్ బిహారి వాజ్ పేయి అందించిన సేవలు ఎనలేనివని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. వాజ్ పేయి జయంతి కార్యక్రమం పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా నరసింగరావు పాల్గొని వాజ్‌పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన పరిపాలనా కాలంలో ఆర్థిక, మౌలిక సంస్కరణలు చేపట్టారని అన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం చాలా వృద్ధి చెందింద న్నారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు భారతదేశానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించారని కీర్తించారు. భారత రత్న వాజ్పయి పుట్టిన రోజుని కేంద్ర ప్రభుత్వం సుపరిపాలనా దివస్ ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ లక్కరాజు సోంబాబు, దీనంకొండ కృష్ణంరాజు, బొండా యల్లాజీరావు, గూటూరు శంకరరావు,బాటా శ్రీనివాస్, శశిధరన్ పిల్లై, నాగేశ్వరరావు, అప్పలరాజు, పేర్ల అప్పారావు, జానకిరామరాజు, వెంటరావు, రంజిత్, శ్రీనివాస్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.. చీరలు దుప్పట్లు పంపిణీ చేసిన కేఎన్ఆర్



గాజువాక,డిసెంబర్ 25,ప్రభాతవార్త

గంగవరం చర్చిలో ఫాదర్ శామ్యూల్ ఆధ్వర్యంలో ఘణంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిధిగా బీజేపి కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఏసు క్రీస్తు పుట్టినరోజుని ప్రపంచ వ్యాప్తంగా వున్న క్రైస్తవులు క్రిస్మస్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని అన్నారు. 2023 సంవత్సరాల క్రితం ఒక పేద వడ్రంగి కుటుంబంలో పసువుల దొడ్డిలో పుట్టిన ఏసు ప్రభువు దైవ దూత అని అన్నారు. ప్రపంచంలో అధిక సంఖ్యలో మానవులు ఏసు క్రీస్తుని నమ్ముతారని అన్నారు. బైబిల్, కురాన్, భగవత్ గీత సారాంశం ఒకటేనని అన్నారు. మానవత్వాన్ని సేవా ప్రేమా గుణాన్ని అందరూ అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



## 6 నుంచి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభం

నర్సీపట్నం, డిసెంబర్ 25,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని 17 సచివాలయాలలో ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభం కానున్నాయని మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పెదబొడ్డేపల్లి ఏపిఆర్ఎస్ పాఠశాల వద్ద జరుగు ఈ పోటీలను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభిస్తారన్నారు. కావున వార్డు మెంబర్లు, కోఆప్షన్ మెంబర్లు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 14వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

నర్సీపట్నం, డిసెంబర్ 25,ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నంలో అంగన్వాడీలు చేపట్టి సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరింది. క్రిస్మస్ సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియం వద్ద అంగన్వాడీలు కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ పండగ పూట కుటుంబ సభ్యులతో అనందంగా గడపాల్సిన తాము రోడ్లపై నిరసన చేపట్టాల్సిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం తమకు జీతాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, మీడ్డేమీల్ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్న, సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులు వి.సామ్రాజ్యం, కృష్ణవేణి పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో మనుధర్మ శాస్త్ర దహన దినం



నర్సీపట్నం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

నర్సీపట్నం దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర దహన దినంను నిర్వహించారు. సోమవారం సాయంత్రం నర్సీపట్నంలోని అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అన్ని రకాల అసమానతలు, ముఖ్యంగా కులవ్యవస్థకు మనధర్మ శాస్త్రమే మూలమని, దీంతో 1927 డిసెంబరు 25న అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేశారన్నారు. అప్పటి నుంచి ఈ మనువాదానికి వ్యతిరేకంగా దహన దివాస్‌గా ప్రకటిస్తూ మనువాదానికి వ్యతిరేకంగా మనస్మృతిని తగలబెట్టడం జరిగిందన్నారు. బ్రాహ్మణ వ్యవస్థ వలన దళితులకు సరైన గౌరవం దక్కనివ్వకుండా చేయడం రాజ్యాంగాన్ని కాలరాసే పరిస్థితి దాపరించిందన్నారు. ఇప్పటికైనా దళితులకు స్వేచ్ఛ స్వాతంత్రాలను, హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, అంబేద్కర్ ఇండియా మిషన్ డివిజన్ నాయకులు అల్లంపల్లి ఈశ్వరరావు, దళిత బహుజన పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కిడారి మల్లేశ్వరరావు, విదసం నాయకులు ఎల్లాజీ, సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు ఈరెల్లి చిరంజీవి, మర్రి నాగరాజు, బలిఘట్టం అంబేద్కర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ రోజైనా జగనన్న మనసు మారాలి..

### అంగన్వాడీలు నిరసనలో భాగంగా ప్రార్థనలు



గొలుగొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ పండగ రోజైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి మనసు మారాలని అంగ న్వాడీలు ప్రార్థనలు చేశారు. కొనసాగుతున్న నిరసన దీక్షలో భాగంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి మా జగనన్న మనసు మారి ఇచ్చిన మాట నెరవేర్చాలని ఉన్నారు. అంగ న్వాడీలను అన్యాయం చేయెుద్దంటూ వేడుకుం టూ 15 రోజులుగా నిరసన తెలియజేస్తూ తమ డిమాండ్ల ను వినిపించారు. న్యాయపరమైన డిమాండ్లు పాదయాత్రలో ఇచ్చిన హామీలు తప్ప అధికంగా ఏమీ కోరలేదని మా జగనన్న అర్థం చేసుకోవాలని విన్నవించారు. మండల కేంద్రంలో కార్యాలయానికి ఎదుట నిరసన దీక్ష కొనసాగిస్తున్న శిబిరం వద్దే కేకు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి మనసు మారాలని మత పెద్దలచే ప్రార్థన నిర్వహించారు. సిఐటియుగా ఉన్న అంగన్వాడి యూనియన్ నాయ కులు భ్రమరాంబ, మంగతాయరుతో పాటు గొలుగొండ, నాతవరం అంగన్వాడి, టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## అరట్లకోట చర్చిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



పాయకరావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని అరట్లకోట ఎఎంబి చర్చిలో క్రిస్టమస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో సంఘ విశ్వాసులు ఆలయానికి విచ్చేసి క్రీస్తు యేసుకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా చర్చి బిషప్ కె సుధాకర్ రాజు క్రిస్టమస్ కేకును కట్ చేసి అభిమాన విశ్వాసులకు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో యువతీ, యువకులు క్రిస్టమస్ గీతాలాపనతో శ్రోతలను మైమరిపించారు. ఇందులో సండే స్కూలు విధ్యార్థులు, యూత్ సభ్యులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. క్రిస్మస్ డే సందర్భంగా యువకులు బాణా సంచా కాల్చి సందడి చేశారు. గ్రామంలోని పలు వీధుల్లో కేరల్స్ తిరిగారు. సంఘ విశ్వాసులు కొత్త వస్త్రాలు ధరించారు. తమ గృహాలలో పిండి వంటలు తయారు చేసుకున్నారు. చర్చి బిషప్ కె సుధాకర్ రాజు క్రీస్తు ప్రభువు ఆవశ్యకత వ్యాఖ్యా సందేశాన్ని చర్చికి విచ్చేసిన ఆహుతులకు అందజేశారు.యేసు క్రీస్తు జన్మదినం ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పెద్ద సంఖ్యలో సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## పేదల పక్షానే..భారత కమ్యూనిస్టు పార్టీ

గొలుగొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాలు సందర్భంగా గింజర్తి.. తాళ్ళచీడికాడలో అరుణ పతాకా విష్కరణ నిర్వహించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శిలు మేకా భాస్కరరావు, జి.రాధాకృష్ణ మాట్లాడుతూ దోపిడీ దారులకు, పెత్తందారులకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. ఈ దేశంలో దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం బ్రతికే ఉంటుందన్నారు. అమాయక ప్రజలను మాయ మాటలు చెప్పి రాజ్యాంగాన్ని కూనీ జెసి ప్రజాధనాన్ని ప్రభుత్వాలు దోచేస్తు న్నాయన్నారు. పేదల పక్షాన నిరంతరం ఉద్యమ పోరాటాలు చేస్తూనే అవినీతిని ఎండగడుతుందని స్పష్టం చేశారు. శాఖ కార్యదర్శిలు కె.రాంబాబు, పి.బాలరాజు, ఏఐవైఎఫ్ సిహెచ్.భరత్ కుమార్, కె.అప్పలనాయుడు, ఎన్.నాయుడు, పెద్ద, ఎన్.దేవుడు,కె.లక్ష్మణరావు, దుర్గ, కళావతి, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గొలుగొండ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని చర్చిల్లో వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశారు. ఆదివారం అర్ధరాత్రి నుండే క్రిస్మస్ను ఆహ్వానిస్తూ ప్రార్థనలను నిర్వహించారు. విద్యుత్ అలంకరణలతో చర్చిల ప్రాంగణాలు దివ్యకాంతులుగా వెలుగొం దాయి. ప్రత్యేక ప్రార్థనలతో రాత్రంతా క్రిస్టియన్స్ గడిపారు. సోమవారం ఉదయం నుండి ప్రార్థనలు కొనసాగిస్తూ మధ్యాహ్నం విందు భోజ నాలు కూడా ఏర్పాటు చేశారు. ఇక్కడే కుటుంబంతో సహా ప్రార్థనలో పాల్గొని ఉల్లాసంగా గడిపారు. ఏఎల్ పురంలో సర్పంచ్ లోచల సుజాత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గొలుగొండ, జోగుంపేట చీడిగుమ్మల, పాకలపాడు తోపాటు అన్ని గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఆహ్లాదంగా జరిగాయి.

## పేటలో ఘనంగా ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### పట్టణంలో శోభయమానంగా చర్చిల అలంకరణ -విశ్వాసకుల గీతాలాపన
### సాంస్కృతిక కార్యక్రమాలతో మారుమ్రోగిన క్రీస్తు చర్చిలు



పాయకరావుపేట, డిసెంబర్ 25, ప్రభాతవార్త

యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా పాయకరావుపేట పట్టణం సహా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న క్రీస్తు చర్చిలలో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న పలు చర్చిలలో పాస్టర్లు క్రిస్టమస్ కేకును కట్ చేసి అభిమాన విశ్వాసులకు క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఇందులో పలు పాఠశాలల విధ్యార్థులు, యూత్ సభ్యులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. క్రిస్మస్‌డేను పురస్కరించుకొని చర్చిలలో యువకులు బాణా సంచా కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా అన్ని చర్చిలను శోభయమానంగా అలంకరించడంతోపాటు ఏసు విశ్వాసకులు ఆయా గ్రామంలోని వీధుల్లో కేరల్స్ నిర్వహించారు.

## ప్రమాదవశాత్తు ఇంటి బాల్కనీ నుంచి పడి యువకుడు మృతి

పాయకరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త



రెండు అంతస్తు బాల్కనీలో నడుస్తుండగా ప్రమాదవశాత్తు పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఒకటి పట్టణంలోని బృందావనంలోని పండరీపురం వీధిలో జరిగింది. గత రాత్రి జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జోగారావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బృందావనంలోని పండరీపురం వీధికి చెందిన పెద్దిరెడ్డి మాధవరావు(32) తన ఇంటి పైన బాల్కనీలో నడుస్తుండగా అకస్మాత్తుగా కళ్ళు తిరిగి రెండవ అంతస్తు నుండి నేల మీద పడిపోవడంతో అతని తలకు కుడివైపున బలమైన గాయమైంది. ఈ సంఘటన జరిగిన క్షతగాత్రుని బంధువులు సమీపంలోని తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అప్పటికే మధవరావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. మృతిని భార్య పెద్దిరెడ్డి గంగా శేష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

## నాన్నగారి సంకల్ప బలంతోనే ముందుకు వెళ్తున్నా

### ఆయన ఆశయాల సాధన దిశగా ఈ నాలుగున్నరేళ్లుగా పనిచేస్తున్నా: కీ.శే.చిట్టినాయుడు
### -12వ వర్ధంతి కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త

తన తండ్రి, పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి చిట్టి నాయుడు సంకల్ప బలమే తనను ముందుకు నడిపిస్తుందని తండ్రి ఆశయాలు సాధించే దిశగా ఈ నాలుగున్నరేళ్లుగా తాను శాసనసభ్యులుగా ప్రజలకు సేవలు అందిస్తున్నానని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కొట్టగుల్లి చిట్టినాయుడు 12వ వర్ధంతి వేడుకలు పాడేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్బ నరసింగరావు, కొట్టగుల్లి సుబ్బారావు కీ.శే.చిట్టినాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, కొట్టగుల్లిసుబ్బారావు, కుటుంబసభ్యులు చిన్ని, ట్రైకార్ చైర్మన్ బల్లిబాబు తదితరులు చేతుల మీదుగా పేదలకు రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తన తండ్రి కీ.శే.చిట్టినాయుడు తమకు దూరమై 12 సంవత్సరాల పూర్తయిందని భగవంతుడు తమ కుటుంబానికి తీరని లోటును మిగిల్చారని భాగ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మీ అందరి దయ, ఆశీర్వాదం, మీరు చూపించిన ప్రేమతోనే మీ స్థాయిలో ఈ స్థాయికి రాగలగం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఇంతకాలం మమ్మల్ని ఆదరిస్తున్న నియోజక వర్గ ప్రజలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఏజెన్సీలోనే మచ్చలేని నాయకుడిగా అందరినీ పేరు పెట్టి పిలిచే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న మాజీ ఎమ్మెల్యే తన తండ్రి చిట్టినాయుడు అని తెలియజేసేందుకు తాను ఎంతో గర్వపడుతున్నట్లు ఆమె చెప్పారు. తండ్రి బాటలోనే తాను నడుస్తున్నానని ఆమె చెప్పారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయన ఆశీర్వాదం మనందరి పైన ఉండాలని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లిని ఆయన ఎంతగా పూజించే నీలకంటేశ్వర స్వామిని కోరుకున్నట్లుగా ఎమ్మెల్యే అన్నారు. కీ.శే.చిట్టినాయుడు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు భాగ్యలక్ష్మి తెలిపారు. ఎమ్మెల్యే సోదరీ చిన్ని, కొట్టగుల్లి సుబ్బారావు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, రాంబాబు, మాజీ ఎంపిపి సేదరి మంగ్లన్నదొర, మార్కెట్ చైర్మన్ సూరిబాబు, కుటుంబసభ్యులు, సర్పంచ్ బాకూరు వెంకటరమణ, కుమార స్వామి, రొబ్బి రాము, బలరాం మజ్జి పుసర్లగోపి, అనీల్, శివరాత్రి నాగేశ్వర రావు, పెరురిరామకృష్ణ, నాగేంద్ర నవీన్, నాగేష్, మినుములు కన్నాపాత్రుడు, సుశీల, చిట్టి నాయుడు అభిమానులు, వైఎస్ఆర్సిపి శ్రేణులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మార్గం నడిపించే వాడే క్రీస్తు.. క్రీస్తు ఆశీస్సులు మనందరిపై ఉండాలి

### సర్వోన్నతమైన చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రిస్మస్ పండుగ వేడుకలు క్రైస్తవులు ఘనంగా నిర్వహించనున్నారు. చర్చిలు క్రైస్తవ సోదరీ సోదరీమణులు చర్చిలు వెళ్లి ప్రత్యేక ప్రార్దనాలు నిర్వహించి క్రిస్మస్ జేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించికుంటు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పాడేరు డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న సర్వోన్నత దేవుని మందిరం చర్చిలో పాస్టర్ పి.ఎలీషారావు అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. చర్చిలో చిన్నారుల ఆటపాటలతో క్రీస్తుని ఆరాధిస్తూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీస్తు జన్మదినం సందర్భంగా పాస్టర్ ఎలీషారావు, టిడిపి పార్టీ డివిజన్ నాయకులు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, మనోహర్, రత్నం, మోద శ్రీనివాసరావు, నూకరాజు పలువురు చేతుల మీదుగా క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పాపుల రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు అని సర్వ మానవాళికి నిజ దేవుడు ఏసుక్రీస్తు అని క్రీస్తుని నమ్మిన వారు నుంచి దూరమవుతున్నారని క్రీస్తు సన్నిధికి వెళితే ప్రేమ ఆప్యాయత అనురాగం ప్రతి ఒక్కరిలో అలవర్చు కొంటున్నారని భూమి మీద పాపం పెరుగుతుందని అందువల్లే యేసుక్రీస్తు ప్రభువు దేవుడు మానవ రూపంలో జన్మించి పాపుల నుండి రక్షణ కల్పించే దేవుడిగా ఒక్క ఏసుక్రీస్తు ప్రభువే ఉన్నారని క్రీస్తుని నమ్మిన వారు ఎవరు పాడవలేదని క్రీస్తు సన్నిధికి వస్తే సంతోషం మనశ్శాంతి దొరుకుతుందని సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. పాస్టర్ ఎలీషారావుతో పాటు సంఘ పెద్దలు మనోహర్,రత్నం, శ్రీనివాస్ రావు నూకరాజు క్రైస్తవ సోదరీ,సోదరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పాడేరు కారుణ్య సెంట్రల్ చర్చిలో బైబిల్ అధ్యాపకులు దైవ కృప ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## 14వ రోజుకు చేరిన అంగన్వాడీ దీక్షలు

పాడేరు, డిసెంబర్25, ప్రభాతవార్త



అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ చేపట్టిన సమ్మె సోమవారంతో 14వ రోజుకు చేరుకుంది. క్రిస్మస్ సందర్భంగా సమ్మె దీక్ష శిబిరం వద్ద క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అంగన్వాడీ సమ్మెను ప్రభుత్వం తక్షణమే విరమింప జేసీ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అంగన్వాడీ కోరారు.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన కార్యక్రమం



పీఎం పాలెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి 99వ జన్మదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం స్థానిక వుడా కాలనీ రోడ్డు 8వ వార్డులో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవరావు జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వీట్లు పంచిపెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎనిమిదో వార్డు ప్రెసిడెంట్ నాగరాజు కామేశ్వరరావు బీజేవైఎం డిస్టిక్ సెక్రెటరీ సాయికిరణ్ తదితరులు కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

## క్రీస్తు రాక ఈ లోకానికి శుభసూచకం

### ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశం : బిషప్ డా.కె.ఆర్.సింగ్ - బోయపాలెం,పరదేసిపాలెం నేతన్య చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పీఎం పాలెం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఆకాశంలో తోకచుక్క ఉద్భవించగానే ఈ విశ్వానికి వెలుగులా మన జీవితాలు మార్చడానికి వచ్చిన దేవుడే యేసుప్రభు అని బిషప్. డా.కె. ఆర్.సింగ్ అన్నారు. విశాఖలోని పరదేసిపాలెం, బోయపాలెం నేతన్య చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్రమైన రోజున ప్రత్యేక ప్రార్ధనలు చేయడానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఆరాధన ప్రార్ధనల్లో పాల్గొన్న నేతన్య సంస్థల అధ్యక్షులు బిషప్.డా. కె.ఆర్. సింగ్ దైవ సందేశం చేశారు. దేవుడు తన కుమారుడైన యేసు ప్రభువును భూమిపైకి పంపించిన రోజే క్రిస్మస్ అని, క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ పండుగ అని చెప్పారు. క్రీస్తు రాక ఈ లోకానికి శుభసూచకమన్నారు. ప్రేమ, శాంతి, ఐక్యతే క్రిస్మస్ సందేశమని చెప్పారు. ప్రభువైన యేసు ఈలోకాన్ని ఎంతగానో ప్రేమించాడనీ, ఆయన ఆచార్యకర్త, ఆలోచన కర్త గల దేవుడు అని, ఈ సమాజానికి అధిపతి అని చెప్పారు. లోకంలోని ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలన్నదే ప్రభువు అభిమతమన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి శాంతి, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని నడుచుకోవాలని సూచించారు. ప్రభువుకు మరణం లేదని, ఆయన మాటల్లో జీవముందని చెప్పారు. సమాజ రక్షకుడిగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు. ప్రభువు చూపిన మార్గాలను అనుసరించడం ముఖ్యమని పేర్కొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభములు కలుగాలని ఆయన ప్రార్ధనలు చేసారు.

## పద్మశాలి సభ్యుల ఆత్మీయ కలయిక



చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

సంక్షేమ సంఘం కార్యవర్గం, సంఘ గౌరవ సభ్యులు అందరూ చోడవరం బానయ్య కోనేరు పద్మశాలి సంఘం బిల్డింగ్ నందు సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి చోడవరం పద్మశాలీ కుల సంఘ సభ్యులు అందరూ సమావేశం అయి కులపెద్దలతో కలిసి కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రతీ రోజు సంఘం భవనం నందు సంఘం సభ్యులు అందరూ సమావేశం అవుటకు గాను, ప్రతీ ఆదివారం తప్పని సరిగా సభ్యులు అందరూ సంఘం భవనంలో ఉదయం 10గం. నుండి 12 గం. వరకు సమావేశం అయ్యి సంఘం అభివృద్ధికి, సంఘ భవనం అభివృద్ధి కొరకు పలువురి సలహాలు తీసుకొని అభివృద్ధి కార్యక్రమం చేయుటకు గాను అందరూ తీర్మానించడమైంది. పద్మశాలీ సంఘం, ప్రెసిడెంట్ పప్పు రాజు, వైస్ ప్రెసిడెంట్ చప్పాకొండలరావు మాట్లాడుతూ ఇక నుంచి పద్మశాలీ కుల సభ్యుల మధ్య ఐక్యతను తీసుకువచ్చి పద్మశాలీ పేదల సంక్షేమం కోసం కృషి చేసి వారిని అభివృద్ధి వైపు నడిపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చెరకు రైతుల బకాయిలను వెంటనే చెల్లించాలి

### ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ ఎండితో సమావేశం అయిన జనసేన బృందం -పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధం అని హెచ్చరిక

చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



గోవా షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి చెరుకు సప్లై చేసిన 24,000 మంది రైతులకు చెల్లించాల్సిన రూ.12 కోట్ల బకాయిలను సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తానని హామీ ఇచ్చిన గ్రాంట్‌ని సెప్టెంబర్ నెలలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఉపముఖ్యమంత్రి శాసనసభ్యులు ధర్మశ్రీ హామీ ఇచ్చినప్పటికీ 90 రోజులు కావస్తున్న వారికి పేమెంట్ చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ రైతుల పక్షాన పలుమార్లు ఫ్యాక్టరీ ఎండిని కలిసి మొరపెట్టుకున్నప్పటికి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రైతులకు పేమెంట్ జరగ లేదు. ఈ రోజు పార్టీ నాయకులతో ఎండిని కలిసి రైతులకు బకాయిలు చెల్లించని ఎడల జనసేన పార్టీ రైతుల పక్షాన ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని ఈనెల 27వ తారీకు లోగా పేమెంట్లు చెయ్యకపోతే నిరవధిక నిరాహార దీక్షకు దిగుతామని జనసేన పార్టీ తరఫున వారికి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు గూనూరు సూర్యనారాయణ, కర్రి రమేష్, దాడి వెంకట అప్పారావు, డి ఎస్ నాయుడు, తుమ్మపాల రమేష్, బుదిరెడ్ల అరుణ్, గెంజి శంకరరావు, మాలి నాయుడు, ఉదయ్ వంశి పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాలు



చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

బుచ్చయ్య పేటమండలంలో గ్రామం వడ్డాది గ్రామంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం కామ్రేడ్ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు చేత ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నలేని పోరాటాలు చేస్తూ బడుగు బలహీన వర్గాల గురించి, కార్మికులు హక్కులు గురించి నిరంతరం పోరాటం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే సిపిఐ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రావాడ వరహాలు వరి సూరిబాబు గనివాడ రాము రావాడ రాము, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సూచన మేరకు జనవరి 6 వరకు సమ్మె వాయిదా : ఏఐటీయూసీ

యలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

జనవరి 6కు మున్సిపల్ సమ్మె వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నదని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు తెలిపారు. మున్సిపల్ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో ఆఫీస్ సిబ్బందిగా డ్రైవర్లుగా విభిన్న రంగాల్లో పనిచేస్తున్న పర్మినెంట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని ప్రధానంగా సమ్మె నోటీసు ఏడవ తారీఖున రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మికి సిడిఎంఏ కోటేశ్వరరావుకు అందజేశామని దీనిపై 14న చర్చలు జరిపి 21వ తారీఖున మినిట్స్ జేఏసీ ఇచ్చారని ఆమోదించిన వాటిపై జీవో ఇవ్వాలని కోరామని ప్రభుత్వం మరో పది రోజుల్లో గడువు కావాలని అడిగిన నేపథ్యంలో ఐదో తేదీ వరకు గడువు ఇవ్వటం జరిగిందని అప్పటివరకు దశలు వారీగా ఆందోళన చేసి గడువు లోపల సమస్యలు పరిష్కరించే కానీ ఎడల జనవరి 6 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు జేఏసీ తీర్మానించారని ఏసుదాసు తెలిపారు.

## 300 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్



యలమంచిలి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నేటికి 300 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిత్యం మధ్యాహ్నం పూట సుమారు రోజుకు 300 మందికి అన్న క్యాంటీన్ ద్వారా మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నట్లు టిడిపి వర్గాలు తెలియజేశాయి. ఎన్నార్ఐ మహిళా విభాగం కోమటి జయరాం వారి ప్రోత్సాహంతో యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు సూచనల మేరకు ఈ అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఐదు రూపాయలకే తిన్నంత భోజనం సమకూర్చిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలియజేశారు. ఇక్కడ ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్న వారు తిరిగి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లో తిరిగి ప్రారంభమవుతాయని మాలాంటి వారికి ఎంతో ఉపయోగ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న వారిలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు గొర్ల నానాజీ సెక్రటరీ ఆడారి రమణబాబు ఎడారి ఆదిమూర్తి కార్యకర్తలు ఉన్నారు.

## దివంగత నేత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు



నక్కపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచారు. కోసూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాజపేయి రాజకీయ చాతుర్యం కలిగిన వ్యక్తి నాటి నుండి నేటి వరకు రాజకీయాల్లో ఉండే వారికి ఆదర్శప్రాయుడిని కొనియాడారు. అటువంటి నాయకులు అరుదుగా ఉంటారు. ప్రతిపక్షాల సైతం మెచ్చుకునే ఏకైక నాయకుడు వాజ్‌పేయిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకలపాటి రవిరాజు దూలి నూకరాజు పోలినాటి నానాజీ, ఈగల వెంకటేశ్వరరావు, కనకరాజు, వాసు మాస్టారు సేనాపతి సూర్యారావు, అప్పలరాజు, విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై ఆదిదేవుడు



నక్కపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు సందర్భంగా ఆదివారం ఉదయం అశ్వ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా ఉదయం గరుడాద్రి పర్వతంపై గల కల్కి వేంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి ఆలయంలోనూ ఉపాలయాలలోనూ నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించారు. అనంతరం తిరుప్పళ్ళియెళ్లైచ్చి తిరుప్పావై సేవాకాలం నిర్వహించిన తర్వాత స్వామివారి ఉత్సవ మూర్తులకు నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్ఠి నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను అశ్వ వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపజేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్



సన్నిధిలో నీరాజన మంత్రపుష్పములు, తిరుప్పావైలోని నోత్తుచ్చువరక్కమ్ పొగిగిన్ర అమ్మనాయ్ పదవ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. తరువాత తీర్థ గోష్ఠి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా మూడవ రోజు ద్రవిడ వేద ప్రబంధ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, నండూరి వెంకట రాజగోపాలాచార్యులు, ఇల్లింద వెంకట గోపాలచార్యులు, నండూరి వెంకట అప్పల రంగాచార్యులు, దేవస్థానం సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు, యు.వి. రంగనాథ స్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఆ.. గ్రామాలకు వెళ్లాలంటే నరకమే రహదారిని పట్టించుకోలేని పాలకులు, అధికారులు..

నక్కపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త



పేరు గొప్ప.. ఊరుదెబ్బ.. అన్న చందంగా ఈ రహదారిలో ప్రయాణం ఆ విధంగా ఉంది. మండలంలోని ఉపమాక నుంచి సిహెచ్ఎల్ పురం మీదుగా హెట్టిరో రహదారుని కలుపుకొని జానకయ్య పేట గ్రామానికి వెళ్లేందుకు ఈ రహదారి మీదే వెళ్లాలి ప్రస్తుతం ఈ రహదారి పరిస్థితి చూస్తే ప్రయాణం చేయాలంటే నరకమే కనిపిస్తుంది. చుట్టూ పేరుకుపోయిన ముళ్ళతొప్పులు రహదారి మొత్తం గోతులమయం ఏదో ఆ రహదారిలో వెళ్దాం అనుకుంటే పేరుకుపోయిన తుప్పలు ఎక్కడ కళ్ళుకి తగిలి కల్లు పోతాయో అనే భయం వెంటాడుతుంటే మరోపక్క వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఇది ఒక భాగమైతే ఈ రహదారి మీదుగా నిత్యము రాకపోకలు కొనసాగించే నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ కాలనీ ప్రజలు పరిస్థితి మరి దారుణంగా ఉంది మరి కొద్ది రోజుల్లో ఈ రహదారి విషయంలో పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోకపోతే మరోపక్క పూర్తిగా రహదారి మూసివేయాల్సిందే! ఈ రహదారిలోనే కొంతమంది హెటిరో కంపెనీకి నిత్యము రాకపోకలు కొనసాగిస్తారు. కొద్దిరోజుల్లో జరిగే ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు ఆ గ్రామాల నుంచి ఈ రహదారి మీదుగా ప్రయాణించాల్సి ఉంది అటువంటి ఈ ప్రాధాన్యత గల రహదారి ప్రస్తుతం తుప్పల తోనే గుంతలతోని కనిపిస్తుంది. ఎవరికైనా అనారోగ్యం వచ్చినా గర్భిణులకు ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నా ఈ రహదారి పరిస్థితి చూస్తే ఇంక చెప్పాల్సిన అవసరం లేదు అటువంటి ఈ ప్రాధాన్యత కలిగిన రహదారిని అటు పాలకులు ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న కలవట్లను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు పట్టించుకుంటారు లేక గాలికి వదిలేస్తారు వేచి చూడాల్సిందే..!

## అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు.. కళకళలాడిన మందిరాలు..



నక్కపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో క్రిస్మస్ పండుగను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. ముందు రోజు అర్ధరాత్రి నుంచి విద్యుత్ కాంతులతో చర్చులు కళకళ లాడాయి. ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రీస్తు జన్మదినాన్ని అనేకమంది ప్రజల మధ్య జరుపుకున్నారు. కేక్ కట్ చేసి క్రీస్తు నేడు పుట్టిన అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లిపూడి, జి.జగన్నాధపురం వేంపాడు, నక్కపల్లి, పెద్ద తీనార్ల, ఉపమాక, కాగిత, గుడిచర్ల, దేవవరం, ఉద్దండపురం, గునుపూడి తదితర గ్రామాల్లో పాస్టర్లు జాన్ డేవిడ్, వి.జయరాజు, గంట రాజు, మాసరాజు, స్టీవెన్ పాల్, అబ్రహం, రాజబాబు, శాంతిరాజు, రతన్‌రాజు తదితరులు క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. చిన్నారులు వేషధారణలు పలువురు నాకట్టుకున్నాయి.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా దాడిశెట్టి..



నక్కపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఉపాధ్యాయ సంఘం ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మండలంలోని చిన్నదొడ్డిగళ్ళుకు చెందిన దాడిశెట్టి కొండలరావును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మండలానికి ఈ అవకాశం కలిపించిన జిల్లా శాఖకు ఎపిటిఎఫ్ నక్కపల్లి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గౌరవ అధ్యక్షులు ఫాల్గుణ రావు, ఏడిద కృష్ణ, అప్పలరాజులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికైన కొండలరావును అభినందించారు.

## అంగన్ వాడీల పోరాటానికి ప్రభుత్వం దిగిరాక తప్పదు : సిఐటియు జిల్లా నేత సత్యనారాయణ

వి.ఆర్.పురం, డిసెంబర్ 25, ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో గత 14రోజులుగా నిరసనలు తెలుపుతున్న అంగన్ వాడీల పోరాటానికి ప్రభుత్వం దిగిరాక తప్పదని, సిఐటియు జిల్లా సహాయ కార్యాదర్శి పూనెం సత్యనారాయణ స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రం రేఖపల్లిలోని అంగన్ వాడీల నిరసన దీక్షా శిబిరాన్ని సత్యనారాయణ సందర్శించి, అంగన్ వాడీలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ అంగన్ వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. అంగన్ వాడీల పోరాటం న్యాయ సమ్మతమైందన్నారు. అంగన్‌వాడీలకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు పెంచాలని, అంగన్ వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

### దీక్షా శిబిరం వద్ద క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న అంగన్‌వాడీలు.....

గత పద్నాలుగు రోజులుగా తమ దిమాండ్ల సాధన కోసం నిరసన చేస్తున్న అంగన్ వాడీలు సోమవారం రేఖపల్లిలోని దీక్షా శిభిరం వద్దనే క్రిస్మస్ కేక్ కత్తిరించి, పండుగ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు సోడి మల్లయ్య, పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సభ్యులు సున్నం రంగమ్మ, మండల అధ్యక్షులు నాగమణి, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, అంగన్ వాడీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆడుదాం ఆంధ్ర ప్రారంభం : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో 26 తేదీన రాజవొమ్మంగి మండల కేంద్రంతో బాటు అన్ని పంచాయితీ కేంద్రాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రజాప్రతినిధులు చేతులు మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని ఎం.పి.డి.ఓ. ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలో జరిగే పోటీల్లో ఎంపీపీ గోము వెంకటలక్ష్మితోబాటు మండల స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. పంచాయితీ స్థాయిలో సర్పంచులు, ఎంపీటీసి, వార్డ్ మెంబర్లు పాల్గొంటారని ఎంపీడిఓ వెల్లడించారు.

## కాజ్ వే నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



చోడవరం, డిసెంబర్ 25, ప్రభాతవార్త

ఇటీవల బుచ్చయ్యపేట మండలం విజయరామరాజుపేట దగ్గర ఆచారి నదిపై బ్రిడ్జి కూలిపోయిన నేపధ్యంలో రాకపోకలకు మంత్రం కలగకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రత్యేకతలు చూపి యుద్ధ ప్రాతిపదికన సుమారు 70 లక్షల రూపాయలతో కాజ్ వే నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీంతో కూలిపోయిన బ్రిడ్జ్ పక్క నుంచి సైడ్ రోడ్డు నిర్మాణ పనులు సాగుతుండగా సోమవారం ఎమ్మెల్యే ఆ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కాంట్రాక్టర్లకు సూచనలు చేస్తూ 48 గంటల్లో ఈ కాజ్ వే పనులు పూర్తి కావాలని ఆదేశించారు. అత్యవసరంగా ద్విచక్ర వాహనాలు ఆటోలు వంటి చిన్న వాహనాలు పాదచారులు సాగించాలని కాబట్టి పనులు మరింత వేగవంతం చేయాలని నాణ్యతకు రాజ్యపడే ప్రసక్తి లేదని చెప్పారు. ఈనెల 25వ తేదీ సాయంత్రానికి చిన్న వాహనాలకు అనుమతి లభించే అవకాశం కనిపిస్తుంది. అయితే ఈ బ్రిడ్జి నిర్మాణానికి బిఎన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ఐదున్నర కోట్లు కేటాయించినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు ప్రారంభం కాలేదని చెబుతూ ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి వివరించామని త్వరలో బ్రిడ్జి పనులు కూడా ప్రారంభించే అవకాశం ఉందని చెప్పారు.

## వి.ఆర్.పురం మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



వి.ఆర్.పురం, డిసెంబర్ 25,ప్రభాతవార్త

ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ వేడుకలను వి.ఆర్.పురం మండలంలో సోమవారం క్రిష్టియన్ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్‌కు రెండు రోజులు ముందుగానే చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రం రేఖపల్లి, వి.ఆర్.పురం చర్చీలతోపాటుగా, వివిధ గ్రామాల్లోని చర్చీల్లో పాస్టర్ల సమక్షంలో పెద్దఎత్తున క్రిస్మస్ ప్రార్దనలు జరిగాయి. ఏసుప్రభువు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చర్చీల్లో కేక్ కత్తిరించి, ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచుకున్నారు. ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపిటిసి బంధం విజయలక్ష్మిలు ప్రార్దనాల అనంతరం చర్చీల వద్దకు చేరుకొని క్రిష్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిష్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, మామిడి రాజు, చిక్కాల బాలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల నాయకులు సోడి మల్లయ్య, పంకు సత్తిబాబు, వాళ్ళ కృష్ణారెడ్డి, చీరేపు తాతబాబు, నాళ్లవరపు ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో అంగన్వాడీలు క్రిస్టమస్ వేడుకలు



రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవదిక సమ్మె 14వ రోజుకు చేరింది. అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడీలు క్రిష్టమస్ చేశారు. కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అంగన్వాడీలు దీక్షను వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు చిన్ని కుమారి, కార్యదర్శి కశింకోట వెంకటలక్ష్మి ఆధ్వరంలో 14 రోజులుగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు పుట్టా రామరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు సీహెచ్ కుమారి, ఎల్.సత్యవతి, కె.లక్ష్మీ, చిన్నమ్ములు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## నేడు ఏఎస్పీచే దుస్తులు కిట్లు పంపిణీ

రాజవొమ్మంగి, డిసెంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఉదయం 10గం.కు రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ ఆడహల్లి చేతులు మీదుగా రగ్గులు, యువకులకు వాలీబాల్ కిట్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని సి.ఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు.

## బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యక్రమాలు

### ముంచంగి పుట్టు మండల అధ్యక్షులు వంతల లక్ష్మణరావు



ముంచంగిపుట్టు, డిసెంబర్ 25, ప్రభాతవార్త

2024లో అరకు అసెంబ్లీలో బీజేపీ గెలుపే లక్ష్యంగా బీజేపీ ఆధ్వర్యంలో పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బీజేపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు వంతల లక్ష్మణరావు పేర్కొన్నారు. సోమవారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్‌పేయి జయంతి సందర్బంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు సూచనలతో మండలంలోని 23 పంచాయతీల్లో బీజేపీ జెండాను ఆవిష్కరించినట్లు అయన మీడియాకు తెలిపారు, ముందుగా మండల కేంద్రంలో అటల్ బీహార్ వాజి పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ దివంగత ప్రధాని వాజపేయి హయాంలో పేదల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. వారు దేశానికీ చేసిన సేవలను ఎవరు మరువ రాదన్నారు. 2024లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం మండల నాయకులు అందరూ గ్రామ స్థాయిలో పని చేస్తున్నారని అన్నారు. దేశాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేస్తున్న బీజేపీతోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి సాధ్యం అని తెలిపారు, కావున ప్రజలందరు గమనించి బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల ఉపాధ్యక్షులు కొర్ర సుబ్బారావు, కో-కన్వీనర్ వంతల భగత్ రామ్, సిద్దేశ్వరరావు, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు వనుగు కర్రిబాబు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడా బిస్నాద్, మండల కార్యదర్శి తాంగుల జయరాం, ఆనంద్ రావు పాల్గొన్నారు.

## అరకలోయ సందర్శిత ప్రాంతాలకు పోటెత్తిన పర్యాటకులు

### రికార్డు స్థాయిలో ఆదాయం



అరకులోయ, డిసెంబర్ 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోని నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ప్రముఖ పర్యట కేంద్రమైన అరకలోయ సందర్శతప్రాంతాలైన బొర్రా గృహాలు, గిరిజన మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రంకు వీకెండ్‌లో రికార్డ్ స్థాయిలో ఆదాయం చేకూరింది. గతంలో ఎన్నడూ లేని విధంగా పర్యాటకులు అరకులోయకు పోటెత్తారు. దీంతో పర్యాటక సందర్శిత ప్రాంతాలతో పాటు, అరకు ఘాట్ రోడ్డు, బొర్రా గృహాల రహదారి, అరకులోయ ప్రధాన రహదారి పర్యాటక వాహనాలతో బారులు తీరాయి. అరకు ఘాట్ రోడ్ లోనైతే సుమారు నాలుగు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోవడంతో పర్యాటకులు పలు ఇబ్బందులు ఎదురకొన్నారు. వీకెండ్‌లో ప్రముఖ సందర్శిత ప్రాంతమైన బొర్రా గృహాలు, అరకులోయలోని గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్‌కు లక్షల్లో ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో పర్యాటకులు అరకు అందాలను తిలకించడానికి విచ్చేశారు. దీనికి తోడు ప్రస్తుత సీజన్లో అరకలోయ కొత్త అందాలను సంతరించుకొని పర్యాటకలను మంత్రముగ్ధులను చేస్తుంది. ముఖ్యంగా దట్టంగా కురిసే పొగ మంచు ప్రస్తుతం పర్యాటకలను కనువిందు చేస్తుంది. ఎత్తయిన పర్వతాలు, లోయలు పొగ మంచుతో అద్భుతంగా దర్శనమిస్తున్నాయి. అరకులోయకు సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాడగడ సన్రైజ్ పాయింట్ అరకు అందాలకు హైలెట్‌గా నిలుస్తుంది. పాల సముద్రాన్ని తలపించే మాడగడ సన్రైజ్ హిల్ పాయింట్‌ను తిలకించడానికి వేకువ జాము నుండే పర్యాటకులు ఉత్సాహం చూపుతున్నారు. దీంతో అందాల అరకులోయ పర్యాటకలతో రద్దీగా మారగా, సందర్శిత ప్రాంతాలకు రికార్డు స్థాయిలో ఆదాయం లభిస్తుంది. ఇది ఎలా ఉండగా పర్యాటకలరాకతో అరకలోయ లేని వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయల్లా సాగుతున్నాయి.

## గద్యగుడలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు

### సీయోను ప్రార్ధనా మందిరంలో ప్రత్యేక ప్రార్ధనలు

అరకులోయ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



అరకులోయ మండలం కొత్త భల్లుగూడ పంచాయతీ గద్యగుడ గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా గ్రామంలో ఉన్న సీయోను ప్రార్ధనా మందిరంలో దురియా కుటుంబం నేతృత్వంలో పాస్టర్ బిషప్ డా.ఎం.విజయ్ డానియల్ మోడీ, పాస్టర్ దురియా ప్రతాప్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మానవులను రక్షించుట కొరకు దేవుడు పరమును విడిచి భువికి అరుదెంచిన అపురూప ఘట్టం క్రీస్తు జననం అని తెలిపారు. క్రిస్మస్ వేడుకలు సందర్భంగా వందలాది సీయోన్ ప్రార్ధన మందిరానికి తరలివచ్చి ప్రార్ధనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా సీయోన్ ప్రార్ధన మందిరం ప్రత్యేకంగా అలంకరించబడింది.

## బలిపండగ వేడుకలో కోడా సింహాద్రి

అరకులోయ, డిసెంబర్ 25, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం దుంబ్రిగుడ మండలం కొర్రాయి గ్రామంలో సోమవారం జరిగిన బలిపండగ వేడుకల్లో కోడా సింహాద్రి ప్రత్యేకంగా పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యంత పురాతనం నుంచి సంక్రాంతి పండగకు ముందు బలిపండగ చేయడం ఆనాయితీ. దీనిలో భాగంగానే గ్రామస్తులు ఆధ్వర్యంలో జరుగుతున్న బలి పండగలో పంచాయతీలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసులతో కలసి వైయస్సార్సీపి నేత కోడా సింహాద్రి దింసా నృత్యం చేసారు. పండగ సందర్భంగా సింహాద్రి గ్రామస్తులతో, అక్కడికి విచ్చేసిన ప్రజలతో యువతతో మమేకమవుతూ, అందర్నీ పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ వేడుకలు గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ కొర్ర ధర్మనాయుడు, గ్రామ పెద్దలు కోడా పరమేష్, నియోజకవర్గ యూత్ కమిటీ నాయకులు బి.రాం బాబు నాయుడు, రవికాంత్ నాయుడు, ప్రధానోపాధ్యాయులు కే అర్జున్, కే ధనుర్జయ్ పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలి : మంత్రి ముత్యాల నాయుడు

మాడుగుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త




లోక రక్షకుడు ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కోరుకున్నారు. క్రీస్తు జన్మదిన సందర్భంగా సోమవారం దేవరపల్లి మండలం కాశీపురం జైన్ చర్చ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కరుణామయుడైన జీసస్ కరుణాకటాక్షాలు ప్రేమ దయ ప్రజలు అందరిపై చూపాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ గొర్లె టైటాస్ మంత్రికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాశీపురం గ్రామ వై.సి.పి నాయకులు, సహకార సంఘ అధ్యక్షుడు గోపి , చలుమూరు మోహన్, దాసరి మంగు నాయుడు పాల్గొన్నారు.

26-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:15 AM Page 1



# దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు వాజ్‌పేయి

## ● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** దేశంలో సుపరిపాలనకు ఆధ్యుడు భారతరత్న అటల్ బిహారి వాజపేయి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ తదితరులు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జయంతిని సందర్భంగా డిసెంబరు 25న దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్స వాన్ని జరుపుకుం టున్నామన్నారు. అంతోద్య నినాదంతో భారతదేశంలో సుపరిపాలనకు సరికొత్త నిర్వచనాన్ని చెప్పారన్నారు. ప్రధానిమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం కూడా అటల్ బిహారి వాజ్‌పేయి చూపిన మార్గంలో, సేవ, సుపరి పాలన, పేదల సంక్షేమ బాటలో నడుస్తుందన్నారు. 1999లో వాజపేయి నేతృత్వంలోనప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. మోడి ప్రభుత్వం ప్రతి గ్రామానికి అప్టికల్ ఫైబర్ సేవలను అందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. రెండు లక్షలకుపైగా గ్రామపంచాయతీలను బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్‌తో అనుసంధానం చేసిందన్నారు. వాజపేయి టెలికమ్యునికేషన్ విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధాని మోడి ఆర్థిక వ్యవస్థలో సాంకేతికతను తీసుకుని వచ్చి జన్‌ధన్ ఆధార్ మొబైల్(జెఎఎం)ని అమలు చేశారని, ఈ జామ్ ద్వారా దేశ ఆర్థిక సేవల రంగంలో చారిత్రాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు.

వాజపేయి సర్వశిక్ష అభియాన్ స్ఫూర్తితో మోడి ప్రభుత్వం కనీసం పది లక్షల మంది విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సాహిస్తూ సైంటిస్టులుగా తీర్చిదిద్దేందుకు 10వేల అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను దేశ వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నారు. డిసెంబరు 2000లో వాజపేయి ప్రభుత్వం పేద కుటుంబాల కోసం అంత్యోదయ అన్నయోజనను ప్రవేశపెట్టింద న్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ మోడి ప్రభుత్వం వన్ నేషన్ వన్ రేషన్ కార్డును తీసుకుని వచ్చిందన్నారు. వాజపేయి భారతీయ భాషలను ప్రోత్సాహించేవారు, నరేంద్రమోడి కూడా నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ప్రాంతీయ భాషల్లో విద్యాబోదనను ప్రోత్సహిం చాలని నిర్ణయించారన్నారు.

**బిజెపి కార్యాలయంలో వాజపేయి జయంతి వేడుకలు**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలను నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వాజపేయి జయంతితో పాటు సుపరిపాలన దినోత్సవం కూడా దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. తన జీవితంతలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా, ఉన్నత విలువలు కలిగినటువంటి వ్యక్తిగా, నిజాయితీతో పాలన అందించిన గొప్ప నాయకుడు అన్నారు. 1977లో భారత రాజకీయాల్లో గొప్ప నాయకుడిగా సేవలు అందించి చరిత్రలో నిలిచారన్నారు.

ఒక్క సీటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోవాల్సి వచ్చినా నిజాయతీగా వ్యవహరించిన గొప్ప నాయకుడు వాజపేయి అన్నారు. తోకజాడించిన పాకిస్తాన్‌పై కార్గిల్ విజయం సాధించడంతో పాటు రాజస్థాన్‌లో పోఖ్రాన్ అణుపరీక్షలతో ప్రపంచానికి భారత శక్తి సామర్థాలు దాటారన్నారు. పేద ప్రజల హౌజింగ్ స్కీం అయిన వాల్మీకి అంబేడ్కర్ ఆవాస్ యోజనతో పేద ప్రజలకు కోట్లాది ఇండ్లు కట్టించిన మహానుభావుడు, ఇప్పటికీ ఆ ఇండ్లే కనబడుతున్నాయన్నారు. కుగ్రామాలకు ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా రోడ్లు నిర్మించారన్నారు.

రామజన్మభూమి మందిర ఉద్యమానికి గళాన్ని అందించి, అయోధ్య రామమందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన వాజపేయి కలలను నేడు నరేంద్రమోడి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. ఆయన అడుగుజాడల్లో ముందుకెళ్లుందన్నారు.

# వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తితో స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం

## స్వదేశీ జాగరణ మంచ్ అఖిల భారత సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** స్వదేశీ జాగరణ మంచ్ అఖల భారతీయ సమావేశాలు సోమవారంతో ముగిసినట్లు తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ కేశవ్ సోని తెలిపారు. ఈనెల 23న ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయని, ఈ సమావేశాల్లో తెలంగాణాకు చెందిన ప్రతినిధులతో పాటు దేశ వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారన్నారు.

ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న స్థితి గతులతో పాటు స్వావలంబి భారత అభియాన్, వికసిత భారత్ సంకల్పయాత్ర, దేశ ఆర్థిక, పురోగతి, నూతన వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం లాంటి అంశాలపై కులంకశంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పట్ల స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.

వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధుల వారి రాష్ట్రాలలో ఉన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ అంవాల గురించి తర ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ నినాద స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలలో స్థానిక ఉత్పత్తుల కొనుగోలు, స్వదేశీ వ్యాపారుల ప్రోత్సాహం లాంటి అంశాలు ప్రాధాన్యంగా కార్యాచరణను వేగవంతం చేయడానికి ఈ సమావేశాలు ప్రతినిధులు అందరికి స్పష్టమైన దిశానిర్ధేశం చేశాయన్నారు.

# వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి



శరత్ (ఫైల్)

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** వీధికుక్కలు మరోచిన్నారి ప్రాణాలను బలి తీసుకున్నాయి. అంబర్‌పేటలో నాలుగేళ్ల బాలుడు కుక్కల దాడిలో మృతి చెందిన ఘటనలు ఇంకా మన కళ్లముందు మెదలాడుతుండగానే..నగరంలో మరోదారుణం చోటుచేసుకుంది. షేక్‌పేటలో వీధికుక్కల దాడిలో 5నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి 17 రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆ చిన్నారి ప్రాణాలు విడిచాడు. స్థానికుల వివరాలు ప్రకారం..అంజి, అనూష దంపతులు షేక్‌పేట వినోబానగరంలో నివాసం ఉంటున్నారు. ఇద్దరూ కూలి పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 8వ తేదీన తమ 5 నెలల కుమారుడు శరత్‌ను గుడిసెలో పడుకోబెట్టి..అంజి, అనూషలు పనుల కోసం బయటికి వెళ్లారు. కాసేపటికి వచ్చి చూసేసరికి చిన్నారికి తీవ్రంగా గాయపడి..ఏడుస్తూ కనిపించారు. వెంటనే ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా..అక్కడి వైద్యులు నిలోఫర్‌కు పంపారు. నిలోఫర్ సిబ్బంది సూచనలతో చిన్నారిని మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించారు. ఉస్మానియా వైద్యులు చిన్నారి శరత్‌కు శస్త్రచికిత్స చేసి..ఎన్ఎస్ ఐసియూలో ఉంచారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి 17రోజులపాటు మృత్యువుతో పోరాడి..చివరకు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. కుమారుడి మరణంతో అంజి, అనూష దంపతులు కన్నీరు మున్నీరు అయ్యారు. మూడు వీధికుక్కలు గుడిసెలోకి చొరబడి చిన్నారిపై దాడి చేసినట్లు సీసీ కెమెరాల్లో గుర్తించారు. ఈ ఘటనపై స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు. వీధి కుక్కలు చిన్నారులపై దాడిచేస్తున్నా..ఏ మాత్రం పట్టనట్లే ఉన్నారని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లోకసభ ఎన్నికల్లో 14 స్థానాలు కాంగ్రెస్ చేజిక్కుతాయి

## పార్టీ నాయకురాలు విజయశాంతి ధీమా

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుందని ఆ పార్టీ నాయకురాలు విజయశాంతి పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్‌వేదిక పలు అంశాలపై స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పోలుస్తూ విజయశాంతి చురకలు అంటించారు. రేవంత్‌రెడ్డి సెలవు రోజున కూడా పనిచేస్తున్నారని, కానీ కెసిఆర్ పనిదినాన రోజున కూడా సెలవు తీసుకున్నారంటూ విమర్శించారు. పనిదినాలు సెలవు దినాలుగా, సెలవు దినాలు ఎట్లానూ సెలవు దినాలుగా నడిచిన గత సిఎం కెసిఆర్ ప్రభుత్వం, పని దినాలు పని చేసే దినాలుగా, సెలవు దినాలు కూడా ప్రజల కోసం అవసరమైనప్పుడు పనిచేయాల్సిన దినాలుగా నడుస్తున్న ఇప్పటి సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ప్రభావం లోకసభ ఎన్నికల్లో కనిపిస్తుందని, 14 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు.

# 'ప్రజాపాలన'ను విజయవంతం చేయాలి

## దాన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లాల్సింది అధికారులే

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమా లను ప్రజాక్షేత్ర పరిధిలోని తీసుకుపోవాల్సిన బాధ్యత అధికారులపై ఉం టుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి సమ న్వయ సమావేశం మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయ డంలో అధికారులదే కీలకపాత్ర ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ సభల్లో దివ్యాంగులకు, మహిళలకు ప్రత్యేక దరఖాస్తు కౌంటర్లు ఏర్పాటు చేయా లన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు 100 రోజుల్లో వంద శాతం అమలు చేస్తామన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణ విజయ వంతానికై తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహకు వివరించారు. కార్యక్రమానికి




అధికారులకు సూచనలు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంబంధించిన పూర్తి వివరాలు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్ అధకారుల, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ టిక్కెట్ల పేరిట టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో భాగంగా వైజాగ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను చూసేందుకు టికెట్లు ఇప్పిస్తానని హైదరాబాద్‌కు చెందిన వ్యక్తిని మోసం చేసి ఐదు లక్షల రూపాయలకు పైగా నగదును కాజేసిన నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భం గా ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. హరియాణాలోని గురుగాంకు చెందిన మహమ్మద్ రియాజ్ (34) ఓ చీటర్. గతంలో కొన్ని కార్పొరేట్ కంపెనీలలో పనిచేసిన ఇతను ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్లను కొనేవాడు. దీంతో తానే ఓ గోల్‌మాల్ కంపెనిని ఏర్పాటు చేసి వెబ్‌సైట్ ద్వారా అమాయకులను మోసం చే యసాగాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడిని ఇతను ఇలాగే ఐదు లక్షల 26 వేల 360 రూపాయల ను కాజేశాడు. టికెట్లు ఇప్పిస్తానని నమ్మించిన రియాజ్ ఆ తరువాత పత్తా లేకుండా పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారం గా సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చే బట్టి రియాజ్‌ను హరియాణాలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు.

# ఇచ్చే హామీలన్నీ నెరవేరుస్తాం

## ఆ రెండు యూనియన్లకు ఓటువేస్తే బూడిదలో వేసినట్టే

## గడియారం గుర్తుకే ఓటేయండి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబరు 25:** మీ అమూల్యమైన ఓటు గడియారం గుర్తుకు వేసి గెలిపించాలని ఇచ్చిన మాటప్రకారం తప్పకుండా హామీలు నెరవేర్చుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల శ్రేయస్సు కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అన్ని రకాలుగా కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. మీ డిమాండ్లను ఖచ్చితంగా తీర్చుతానని క్యాబినెట్‌లో నేను ఉన్న ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని అన్నారు. ఆ రెండు యూనియన్ల టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు ఓట్లు వేయవద్దన్నారు. మాజీ ముఖ్య మంత్రి, గత ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని చెప్పినప్పటికి నిర్వహించలేదని అన్నారు. కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసేందుకు ఇష్టపడలేదన్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చేది లేదు సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. డబ్బులు ఇస్తేనే కారుణ్య నియామకాలు జరిగాయని ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క రూపాయి ఖర్చులేకుండా కారుణ్య నియామకాలు అందజేయడం జరుగుతుంద న్నారు. ఎట్టి పరిస్థితిలో సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయనివ్వం అన్నారు. కొత్త మైన్స్ ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే ఖాళీ ఉన్న ఉద్యోగాలు పూర్తిచేస్తామని అన్నా రు. ఐఎన్‌టీ యూసీ 6 గ్యారంటీలను తుచా తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు. అనంతరం పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బాగుండాలని, సింగరేణి కార్మికులకు మంచి జరగాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించా లన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని 24 గంటలు అందుబాటులో ఉంటా అన్నారు. ఎప్పుడైనా తలుపు తట్టవచ్చునని కార్మికులను కట్టికిరెప్పలా కాపాడుకుంటా అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంకు ముందు ఉంటానని సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఐఎన్‌టీయూసీ కార్యదర్శి సి.త్యాగరాజన్, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ శంకర్‌నాయక్, వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంక టేశ్వరరెడ్డి, నామా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**బొగ్గుగనులపై మంత్రి పొంగులేటి ప్రచారం**

**కొత్తగూడెం:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జరగబోయే యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 షాఫ్ట్, జీఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రచారం చేశారు. ఐఎన్‌టీయూసీ యూనియన్ ద్వారా ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు ప్రారంభించి నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను అడ్డుకోవడం, సింగరేణి ఉద్యోగులందరికీ సొంతింటి కల 250 గజాలు ఇంటి స్థలం, రూ.20 లక్షలు వడ్డీలేని రుణం ఇప్పిస్తామన్నారు. ఈ ప్రచారంలో త్యాగరాజన్, కనకరాజు, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

# అత్యుత్సాహం ప్రదర్శించిన డీఎస్పీ

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనికి ఘోర అవమానం!



తనను అడ్డుకోవడంతో పోలీసులు, ఎస్అండ్‌పిసి సిబ్బందిని నిలదీస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీ బుధవారం జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమాలు సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుండటంతో చివరిరోజు కావడంతో అన్ని కార్మిక సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ తరపున ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చారు. అయితే ఆయన పర్యటనను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన కొత్తగూడెం డీఎస్పీ, సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చిన టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులను పోలీసులు, ఎస్అండ్‌పీసీ సిబ్బంది గేటు వద్ద ఆపివేసి మంత్రి పొంగులేటి పర్యటన, ప్రచారం జరుగుతోందని, ఎవరూ లోనికి వెళ్లవద్దని, కావాలంటే ఆయన పర్యటన ముగిసిన తర్వాత మీరు ప్రచారం చేసుకోండని వారిని అక్కడే ఆపివేశారు. ఆ తర్వాత ఏఐటీయూసీ నాయకులు హెడానడఫీస్‌కు రాగా ఈ సమయంలో ప్రచారం చేయకూడదని, మంత్రి ప్రచారం ఉందని, బందోబస్తులో భాగంగా మీరంతా వెనక్కి వెళ్లిపోవాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెడ్డాఫీస్‌కు చేరుకోవడంతో ఆయనను చూసిన ఎస్అండ్‌పీసీ సిబ్బంది హెడ్డాఫీస్ గేట్లు మూసివేశారు. ఇది చూసిన ఎమ్మెల్యే ఆగ్రహానికి లోనయ్యారు. ఎందుకు ప్రచారం చేసుకోనివ్వడం లేదని, ఎందుకు అడ్డుకుంటున్నారని చెప్పినా కానీ డీఎస్పీతో పాటు ఎస్అండ్‌పీసీ సిబ్బంది అడ్డుకోవడం సరికాదని, వారికో న్యాయం, మాకో న్యాయమా అని నిలదీశారు. ఎంత చెప్పినా కానీ ఎమ్మెల్యేను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్న విషయం తెలుసుకున్న డైరెక్టర్ (పా) బలరాం వెంటనే హెడ్డాఫీస్ ప్రధాన గేటు వద్దకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందిని నిలదీశారు. ఎలాంటి గొడవలు జరగకుండా ఆయన నచ్చజెప్పారు. అందరి ముందు ఎస్ఎస్‌వోను మందలించారు. ఎమ్మెల్యే కూనంనేనిని హెడ్డాఫీస్‌లోకి తీసుకెళ్లారు. నియోజకవర్గ ఎమ్మెల్యేను అవమానించడం సరైంది కాదని నియోజకవర్గ ప్రజలు, సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పర్యటన ఉంటే ఎమ్మెల్యేను అవమానించడం సరికాదని చెప్తున్నారు.

# అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి ప్రతులు దగ్ధం

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 25, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ 1927 డిసెంబరు 25న మనుస్మృతిని దగ్ధం చేసిన రోజును పురస్కరించుకుని సోమవారం ఆనేక మంది ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి పత్రులను దహనం చేశారు. ఈ సందర్భంగా పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, బి.ఎన్.రత్న, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ సి.హెచ్.బాలకృష్ణ, దళిత నేతలు జి. శంకర్, ఎం.నర్సింగ్‌రావు తదితరులు మాట్లాడుతూ మానవజాతికి అత్యంత ప్రమాదకరమైన మనుస్మృతిని ప్రతి ఒక్కరూ దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. మను అనే వ్యక్తి మనుషుల మధ్య చిచ్చు పెట్టడానికి భారత సమాజాన్ని వర్ణాలుగా, కులాలుగా విభజించి, కొన్నికులాలను మాత్రమే పాలకులుగా ఉండటానికి వీలుగా మనుస్మృతిని రచించడం జరిగిందని ఆరోపించారు. సమాజంలో సమానత్వం రావాలంటే మను భావజాలాన్ని పూర్తిగా నిర్మూలించాలని, అప్పుడే సమ సమాజ నిర్మాణం జరుగుతుందని, దీని కోసం దేశభక్తి కలిగిన ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులి కల్పన, డా.నిమ్మ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



లోక్‌సత్తా ఇష్టాగోష్టిలో మాట్లాడుతున్న లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

# యువతతోనే మార్పు సాధ్యం

## లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ

**హుస్నాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** యువత ఆలోచనా విధానంతోనే పరిపాలనలో మార్పులే తేగలుగుతారని వారితోనే మార్పు సాధ్యమని ఈ నేపద్యంలో దేశం గురించి కానీ రాష్ట్రం గురించి కానీ పాలకుల్లో మార్పులు తెచ్చేలా లోక్‌సత్తా పని చేయాలని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాశ్ నారాయణ వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా సోమవారం ఆయన హుస్నాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా హుస్నాబాద్ ప్రాంత లోక్‌సత్తా కార్యాలయంలో సమావేశమై ప్రసంగించారు. పలు రాజకీయ పార్టీలు తమ విజయం కోసం ప్రజల అవసరాలను తాకట్టు పెట్టేలా ఎన్నో లెక్కకు మించిన వాగ్దానాలు చేస్తూ ఆర్థిక వ్యవస్థను బలహీనపరుస్తూ దిగజార్చే విధంగా ఉంటున్నాయని విద్యవైద్యం లాంటి రంగాలు అన్ని వర్గాలకు లాభించే విధంగా ఉండాలని ఆయన సూచించారు. వ్యక్తిప్రయో జనాల కోసం కాకుండా సామాజికంగా సామూహికంగా లాభం ఒనగూర్చే విధంగా ఉండేలా అపుడే అభివృద్ధి దిశలో పయనిస్తామని ఇందుకు గాను యువతలో చైతన్యం రగిలించేలా లోక్‌సత్తా కొత్తశక్తితో పని చేయాల్సిన అవసరం ఉందని జయప్రకాశ్ నారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు బండారు రామ్మోహన్‌రావు, పందిళ్ల శంకర్, తుమ్మనపల్లి శ్రీనివాస్, పార్థసారథి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



బాడంగి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

పాస్టర్ స్టీఫెన్ కలిసి సంఘస్తులు కూడా ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా చేశారు. సంఘంలో కొందరికి మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు క్రిస్మస్ వేడుకలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

భారతదేశానికి దశ, దిశ, నిర్దేశం చేసిన మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు స్థానిక కె.ఎల్.పురం యాతపేట ప్రాంతంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ అటల్‌బీహారి వాజ్‌పేయ్ దేశం కోసం నమ్మిన సిద్దాంతం కోసం బ్రహ్మాచర్యం పొందారని ఎంతో కష్టపడి ప్రధాని మంత్రి పదవిని చేపట్టి తానెంటో సత్తాను నిరూపించుకున్నారన్నారు. ఆయన దేశానికి ప్రధానమంత్రి పదవిలో ఉన్నప్పుడు స్వర్ణచతుర్భుజి అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చి దేశంలో అన్ని నేషనల్ హైవే రోడ్లను నిర్మాణం చేపట్టి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. ఇటు పార్టీలో కూడా కీలకమైన పదవులను చేపట్టి పదవులకే వన్నెతెచ్చిన మహానీయుడు వాజ్‌పేయ్ అని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం పేదలకు వస్త్రదానంతో పాటు అన్నదానం కూడా చేపట్టారు. పేదవారికి ఏ అవసరం ఏర్పడిన తనను సంప్రదించాలని సుబ్బారావు హామీ ఇచ్చారు. గ్రంథాలయ ఉద్యమ నేత ఎస్.ఎస్.ఎస్.ఎస్.రాజు, మాజీ సర్పంచ్ కంది రాంబాబు, బిజెపి నాయకుడు ఇమంది సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్‌హాస్టల్ నందు క్రిస్మస్ వేడుకలు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఎ.బి. చారిటబుల్ ట్రస్టు, స్పందన దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక యూత్ హాస్టల్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంట్యాడ సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లల మధ్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం, అందులో నేను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పిల్లలు కూడా సేవామార్గంలో నడిచి ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చారిటబుల్ ట్రస్టు అధినేత స్వరూప్ మాట్లాడుతూ విజయనగరంలో రానున్న రోజుల్లో క్రమేణా సేవా కార్యక్రమాలు అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని సేవా కార్యక్రమాల్లో విజయనగరం ప్రజలకు అండగా ఉంటామని సేవాకు మరో పేరుగా ఏపి చారిటబుల్ ట్రస్టు పని చేసి మన్ననలు సంపాదిస్తున్న ఆశాభావం వ్యక్తం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ భోజన ఏర్పాట్లను సంస్థ చేసింది. ఐఆర్‌డిఎస్ ఎన్జీఒ అధ్యక్షురాలు చిన్నమ్మలు, అమ్మసేవాసొసైటీ ప్రతినిధి పురుషోత్తం, దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షుడు కందివలస సురేష్, ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి పాండ్రంకి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలి : మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త



గంట్యాడ మండల మాజీ మండల అధ్యక్షుడు, తెలుగుదేశంపార్టీ నాయకుడు కొండపల్లి కొండల రావు తిరిగి తెలుగుదేశంలోకి పున: ప్రవేశం చేశారు. నిన్నటి రోజున జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షు డు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో తనతో పాటు తన కుమారుడు కొండపల్లి శ్రీనివాసరావు కూడా తెలుగుదేశంపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సోమవారం మాజీ కేంద్రమంత్రి తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్‌గజపతిరాజును ఆయన బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి తండ్రి కొడుకులు ఇరువురు తనను ఆశీర్వదించాలని కోరారు.

## డీవీఎల్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

శృంగవరపుకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త




మండలంలోని భవానీనగర్ డీవీఎల్ స్కూల్లో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్కూల్ వ్యవస్థాపకులు క్రిస్మస్ వేడుకలు న్విహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య నాటికలు, వివిధ రకాల వేషాధారణలతో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ మాట్లాడుతూ బిన్నత్వంలో ఏకత్వంగా మన భారతదేశం ప్రపంచంలోనే ఆదర్శవంతమైన దేశంగా నిలిచిందని తెలిపారు. అలాగే ఈ దేశ భావిపౌరులు అందరు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలసి ఉన్నతమైన భవిష్యత్‌ను నిర్మించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాశీవిశ్వేశ్వరుని దర్శించుకున్న జడ్పీ చైర్మన్ దంపతులు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మార్గశిర మాసం పౌర్ణమినాడు పెళ్ళిరోజు సందర్భంగా 25 సోమవారం నాడు విజయనగరం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్, వైఎస్సార్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు దంపతులు మజ్జి పుష్పాంజలి లతో పాటు కుమార్తె సిరిసహస్ర కూడా కాశీ వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గంగానదిలోని పుణ్యస్నానం ఆచరించి కాశీవిశ్వేశ్వరునకు కుటుంబీకులతో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామివారి అనుగ్రహం పొందారు. జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో సకల సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆ విశ్వేశ్వరుని కోరుకున్నారు.

## క్రీస్తు మార్గం అనుసరణీయం : రాష్ట్ర అధికార ప్రతినిధి దయానంద్

విజయనగరం అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త



నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించమని బోదించిన క్రీస్తు మార్గం సదా అనుసరణీయమని అమ్ ఆద్మీపార్టీ అధికార ప్రతినిధి దయానంద్ అన్నారు. సోమవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలో ప్రార్థనలు జరిపి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని యేసుక్రీస్తును కోరారు. అనంతరం ప్రజలకు, ప్రజలకు మధ్య అసూయ, ద్వేషం వంటివి ఉండకూడదని అన్నారు. యేసుక్రీస్తు జీవితం మానవవాళిపట్ల ఆయన చూపించిన ప్రేమ, చేసిన త్యాగం స్ఫూర్తిదాయకమన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర,సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రతీ ఒక్క జీవితంలో ఆనందాన్ని వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రామభద్రపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని ఆరికతోట గ్రామంలో ఏడిఎం బాప్టిస్టు చర్చిలో క్రిస్మస్ వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు క్రైస్తవ సోదరులు హాజరై ప్రార్థనలు చేశారు. అనంతరం యేసు గానాలను ఆలపించారు. పాస్టర్ సురేష్ బోదిస్తూ పాపులను క్షమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. మండలంలోని అనిన చర్చిలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కురుపాం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని రావాడ రోడ్ జంక్షన్ సమీపంలో ఉన్న గుడ్ సమారిటన్ లూదరన్ చర్చిలో ఫాస్టర్ రెవరండ్ పి.జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవ సహోదరి, సహోదరులు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దోనక జాన్, దొన రాజా రత్నం, కోట సుందర సుదర్శన్, దోనక ప్రదీప్, దోనక జయకుమార్ కోట ఈశ్వరరావు, దోనక మజ్జిబాబు, రత్నమ్మ, సుకన్య, సుధా పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలకు స్థలాన్ని పరిశీలించిన ఎంపిపి



దత్తిరాజేరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని మరడాం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడ పోటీలు నేడు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం ఎంపిపితో కలిసి క్రీడా స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రీడా పోటీలకు సచివాలయంలో పేరు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఆటలో పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో కూడా ఆటల్లో ఉత్సాహం ఉన్న వారిని వెలికి తీయడానికి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు శంకరరావు పిఈటీ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి : సిఐటియు

శృంగవరపుకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త



అంగన్వాడీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ తెలిపారు. ఆదివారం ఎస్.కోట ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మెలో మద్దిల రమణ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని గత 14 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. అలాగే సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె నిర్వహిస్తామని ముందుగా అంగన్వాడీలు ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చి న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్నారని అయినా ప్రభుత్వం సమస్యను జటిలం చేస్తుందని ఆయన ఆరోపించారు. జగన్ పాదయాత్రలో వచ్చిన తరువాత హామీలు నెరవేర్చలేదన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేవరు వారికి మద్దతుగా పోరాటం సాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ సి.హెచ్.ముత్యాలు, సిఐటియు అంగన్వాడీ ప్రాజెక్టు లీడర్ డి.శ్యామల, డి.జయలక్ష్మి, ఎఐటియుసి అనుబంద సంఘం ప్రాజెక్టు లీడర్ మాణిక్యం, కె.సుశీల, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పాయ్ జయంతి వేడుకలు



గుర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

దివంగత మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ 99వ జయంతి వేడకలు గుర్లలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సుపరిపాలనా డివజ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి సీనియర్ నాయకులు అల్లూరి రామకృష్ణరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్‌వర్మ, మండల పార్టీ అధ్యక్షుడు కొండపలి శ్రీనివాస, సీనియర్ కార్యకర్త చింతపల్లి అప్పారావు తదితరులు పాల్గొని మండల కేంద్రం సెంటర్‌లో జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు వాజ్‌పాయ్ కృషి మరువలేనివని అన్నారు. ఆయన స్ఫూర్తితో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలు గర్వపడేలా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా అవతరించబోతుందని సగర్వంగా చెప్పుకునే రోజులు వస్తాయని తెలిపారు. ప్రతీ గ్రామానికి బిజెపి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా బిజెపి పరిపాలన సాగిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతాం : సిఐటియు



పాచిపెంట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం తప్పదని సిఐటియు నాయకులు అంగన్వాడీ కార్యకర్తల నాయకురాలు, కోరాడ ఈశ్వరరావు, త్యాడ ప్రభావతి అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆవరణలో అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలపై దర్నా నిరసన కార్యక్రమం గత కొద్ది రోజులుగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత కొద్ది రోజుల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహనెడ్డి పట్టించుకోకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జనన మరణాల నుంచి తమతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సేవలు చేయించుకుని ఎన్నికలు ముందు తమకు ఇచ్చిన హామీలను గత నాలుగేళ్ళనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిరసన వ్యక ం చేస్తున్నట్లు వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందిచంఇ తమ సమస్యలు పరిష్కరించపోతే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ పోరాటం తప్పదని వారన్నారు.

## అంగన్వాడీలు ఒంటికాళ్ళతో వినూత్న నిరసన



సాలూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు 14వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ఉదయం పట్టణ జాతీయ రహదారి పక్కన ఉన్న రామథియేటర్ దగ్గర ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్ద జిల్లా ఉపాధ్యక్షురాలు బలగ రాధ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు ఆధ్వర్యంలో అంగన్వాడీ క్యాకర్తలు, ఇంటికాళ్ళతో నిలబడి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాధ, నాయుడు మాట్లాడుతూ గర్బిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ఎన్నో సేవలు అందిస్తున్న అంగన్వాడీలు, మినీలు, హెల్పర్ల జీతాలు చాలక అర్థాకలితో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి తమకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని, తమను చిన్న చూపు చూడకుండా తమ న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. లీడర్లు నారాయణమ్మ, వరలక్ష్మి, సూత్యసూర్యకళ, శ్యామల, పార్వతి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న ఉష్ణోగ్రత పెరిగిపోతున్న చలిగాలులు

పాచిపెంట, డిసెంబర్ 25 ప్రభాతవార్త



శీతాకాలం ప్రారంభమై నెల రోజులైనప్పటికీ గత రెండు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతూ చలిగాలులు పెరగిపోతున్నాయి. సంక్రాంతి దగ్గరపడుతున్నప్పటికీ చలి 17 డిగ్రీలకు తగ్గు ముఖం పట్టడంతో మరింత ఉదృతంంగా ఉండటంతో వృద్దులు చంటి పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు వాపోతున్నారు. మండలంలో అధిక శాతం గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియా కావడంతో చల్లగాలులు వీస్తున్నాయని పలువురు గిరిజనులు తెలిపారు.

## రామతీర్థం కోనేరు పనులకు 28న ప్రారంభోత్సవం : ఎంఎల్ఏ బడ్డుకొండ వెల్లడి

నెల్లిమర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త



ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద 70 లక్షలతో చేపట్టిన భాస్కరపుష్కరిణి కోనేరు సుందరీకరణ పనులకు ఈ నెల 28వ తేదీన ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు వివరించారు. కోనేరు వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా వీటిని ప్రారంభోత్సవంచేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్, ఉమాసదాశివస్వామి ఆలయ అర్చకులు రేజేటి మల్లిఖార్జునశర్మ, కార్యాలయ సిబ్బంది రామారావు, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పాయ్‌కి ఘన నివాళి



లక్కవరపుకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని జమ్మాదేవిపేట, మల్లివీడు గ్రామాలలో సోమవారం వికసిత్ బారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మొట్టమొదటి జాతీయ అధ్యక్షులు మాజీ ప్రదానమంత్రి అటల్ బీహార్ వాజ్‌పాయ్ 99వ జన్మదిన సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు, వాజ్‌పేయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దానేస్ మాట్లాడుతూ దేశం గర్వించే భారత్ జాతి ముద్దుబిడ్డ అటల్ అని ఆయన జన్మదినాన్ని ప్రధానమంత్ర నరేంద్రమోడీ సుపరిపాలన దినోత్సవంగా జరుపుతునాని ఆయన ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు నరేంద్రమోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. నియోజకవర్గ పార్టీ కన్వీనర్ వై.ప్రసాద్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా నరేంద్ర మోడీ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. పార్టీ సీనియర్ నాయకులు డి.సూర్యారావు మాట్లాడుతూ డ్వాక్రా వమిళల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నమో డ్రోన్ దీదీ యోజన పథకాన్ని తెచ్చారని ఈ పథకం ద్వారా ప్రతి డ్వాక్రా సంఘానికి ఎనిమిది లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కో కన్వీనర్ అప్పారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కార యదర్శులు వైద్య సిబ్బంది పార్టీ నాయకులతో పాటు బారీ ఎత్తున మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని క్రిస్టియన్ సోదరులు సోమవారం ఆనందోత్సవాల మధ్య క్రిస్మిస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో గల చర్చల్లో క్రిస్టియన్ సోదరులు యేసయ్యకు ప్రార్థనలు జరిపారు. అలాగే చర్చిల్లో కేకులను కట్ చేసి ఆనందాన్ని పాలుపంచుకున్నారు.

## కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహారదీక్షలు

గజపతినగరం, డిసెంబర్ 25 ప్రభాతవార్త



అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ తమ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు క్రిస్మస్ రోజున కూడా అంగన్వాడీలు దీక్షలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్కడ పండుగ చేసుకుంటే, రాష్ట్రంలో అంగన్వాడీలు ఆకలితో రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని, పండుగ పూట కూడా మమ్మల్ని మా కుటుంబాలని రోడ్డు మీద ఉంచారని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం స్పందించి మా సమస్యలు పరిష్కారం చేయాలని రేపటి నుంచి మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షుడు ఎం.సుభాషిని, రాములమ్మ, సన్యాసమ్మ, సౌజన్య, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్ష చేస్తున్న అంగన్వాడీలకు ఐద్వా జిల్లా సహయ కార్యదర్శి ఆర్.హరికృష్ణ వేణి, రాకోటి రాములు, ఆర్టీసీ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గరుగుబిల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలను ప్రత్యేక విద్యుత్ అలంకరణలతో సర్వాంగ, సుందరంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు మండల పరిధిలోని రావుపల్లి, గరుగుబిల్లి, కొత్తపల్లి, పెదగుడబ, గొల్లలవానివలస, బురద వెంకటాపురం, శివ్వాం, నాగూరు, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించార. క్రిస్మస్ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## నేటి నుంచి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు ప్రారంభం



గరుగుబిల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం కానున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి జి.పైడితల్లి తెలిపారు. రావివలస సచివాలయం పరిధిలో మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడులు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించనున్నారని పేర్కొనా న్నరు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సంందించి గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ యూత్ కార్యదర్శులతో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబందించి సమావేశం నిర్వహించామన్నారు. ఈ క్రీడల్లో మట్టిలో మాణిక్యాలను గుర్తించి తగిన ప్రోత్సహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడిఒ పైడితల్లి స్పష్టం చేశారు.

## స్వచ్ఛమైన రాజకీయాలకు నిదర్శనం స్వర్గీయ బయిరెడ్డి

### టిడిపి జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు - నెల్లిమర్లలో ఘనంగా స్వర్గీయ బయిరెడ్డి 29వ వర్ధంతి



నెల్లిమర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త

స్వచ్ఛమైన రాజకీయాలకు నిదర్శనం టిడిపి సీనియర్ నాయకుడు, జెడ్పి మాజీ చైర్మన్ స్వర్గీయ బయిరెడ్డి సూర్యనారాయణ అని టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు అన్నారు. స్వర్గీయ సూర్యనారాయణ 29వ వర్ధంతి వేడుకలు నెల్లిమర్లలో ఆయన కుమారుడు మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జరిగాయి. ఈ కార్య క్రమానికి లెంక అప్పలనాయుడుతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. స్థానిక బయిరెడ్డి కళ్యాణ మండపం వద్ద ఉన్న ఆయన వి గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలకు స్వర్గీయ సూర్యనారాయణ మోడల్ అని అన్నారు. ఆయన హయాంలో పార్టీతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ హోదాలో జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషిచేశారని అన్నారు. స్వర్గీయ సూర్యనారాయణ సేవలను మరచిపోలేమని అప్పలనాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ తన తండ్రి స్మారకార్థం చంపావతి నదితీరంలో రెండు శివుని విగ్రహాలతో పాటు ఒక హరిశ్చంద్రుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చందక పెంటంనాయుడు, రెడ్డి వేణు, కలిశెట్టి కన్నంనాయుడు,బొలే కృష్ణమూర్తి నడిపేన నారాయణరావు, బయిరెడ్డి సతీష్, కళ్యాణ్‌కుమార్, చందక శంకరరావు విజినిగిరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

emptpy file:Layout 1 1/1/02 6:00 AM Page 1



వార్త మంగళవారం 26, డిసెంబర్ 2023







క్రిస్మస్ వేడుకల్లో సినీ సెలబ్రిటీలు

# సంక్రాంతికి రాబోతున్న మిషన్ చాప్టర్ 1...

2.0, పొన్నియన్ సెల్వన్ వంటి సినిమాలను నిర్మించి అందరి మన్ననలు అందుకుని ఇపుడు ఇండియన్ 2, రజనీకాంత్ 170 చిత్రాలతో ఆడియెన్స్‌ను వావ్ అన్పించటానికి సిద్ధమవుతున్న నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ సినమాలనే కాదు.. డిఫరెంట్ కంటెంట్ చిత్రాలనుకూడ ప్రేక్షకులను అందించటానికి లైకా ప్రొడక్షన్‌సన ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఆ కోవలో లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ నుంచి రాబోతున్న మరో డిఫరెంట్ మూవీ మిషన్ చాప్టర్ 1, అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్, నిమిషా సజయన్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రంలో అబి హాసన్, భరత్ బొప్పన్న, బేబి ఇయల్ ప్రధానపాత్రల్లో మెప్పించనున్నారు.. టాలెంటెడ్ డైరెక్టర్ విజయ్ తెరకెక్కిస్తున్న ఈచిత్రానికి ఎం. రాజశేఖర్ , ఎస్ స్వాతి నిర్మాతలు ఈసినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి




ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. లైకా ప్రొడక్షన్స్ కోలీవుడ్ హీరో అరుణ్ విజయ్ హీరోగా నటిసునతన్న తాజా భారీ బడ్జెట్ మూవీ మిషన్ చాప్టర్ 1... తాజాగా లైకా ప్రొడక్షన్‌సన నుంచి రాబోతున్న క్రేజీ చిత్రాల జాబితాలో చేరింది. ఈచిత్రానికి ఎం.రాజశేఖర్, ఎస్.స్వాతి నిర్మాతలు,. చిత్రాన్ని కేవలం 70 రోజుల్లో లండన్, చెన్నై, సహా పలు లొకేషన్స్‌లో శరవేగంగా చిత్రీకరించటం గొప్ప విషయం.. 2.0లో నటించిన అలరించిన ముద్దుగుమ్మ ఎమీ జాక్సన్ మిషన్ చాప్టర్ 1 చిత్రంలో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో ఆమె జైలర్ పాత్రలో మెప్పించబోతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన విలక్షణ నటి నిమిషా సజయన్ ఈమూవీలో ఓ కీలకపాత్ర పోషించారు.. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు. సినిమాను నాలుగు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

# సెన్సార్ పూర్తిచేసుకున్న 'ఉమాపతి'

ప్రేమ కథలు ఎపుడు వచ్చినా ఆడియెన్స్ ఆదరిస్తుంటారు.. ప్రస్తుతం ఉన్న తరుణంలో గ్రామీణ ప్రేమ కథలు రావటం అరుదుగా మారింది.. ఇపుడు ఆ లోటు తీర్చేందుకు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రం రాబో తోంది.. ఈసినిమాలో అనురాగ్ హీరోగా నటించారు..చిన్నా పెళ్లికూతురు ఫేమ్ అవికా గోర్ హీరోయిన్‌గా నటించింది. క్రిషి క్రియేషన్స్ బ్యానర్‌మీద ఈచిత్రాన్ని కే.కోటేశ్వరరావు నిర్మించారు.. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహించారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలు, టీజర్ ఇలా ఆకట్టుకున్నాయి. రీసెంట్‌గా విడుదల చేసిన ట్రైలర్ సైతం ఆకట్టుకుంది.. ఇక తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ అందమైన ప్రేమ కథా చిత్రమని కొనియాడారు. ఈచిత్రాన్ని యుబైఎ సర్టిఫికెట్ అందించారు. డిసెం బర్ 29న ప్రేక్షకుల ముందుకు రాబో తోంది... ఫిదా వంటి బ్లాక్ బస్టర్ మూవీకి పనిచేసిన సంగీత దర్శకుడు శక్తికాంత్ కార్తీక్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.



# ఆర్జీవీ 'వ్యూహం' ప్రీరిలీజ్ ఈవెంట్

ఏపి సిఎం జగన్ రాజకీయ జీవితంలోజరిగిన కొన్ని ఘటనలను ప్రతిబింబిస్తూ ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ రూపొందించిన చిత్రం వ్యూహం.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రంలోజగన్ పాత్రలో అజ్మల్ నటించారు.. వైఎస్ భారతి పాత్రలో మానస కన్పించనుంది.. ఈచిత్రం ఈనెల 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్యే మాల్లాది విష్ణు, ఎమ్మెల్యే ఆదీష్‌రాజ్, వైకాపా నేత ఫాతిమా, తెలుగు సేన అధ్యక్షుడు సత్యారెడ్డి, సంగీత దర్శకుడు కీర్తన, ఎమ్మెల్యే వెల్లంపల్లి, మంత్రి రోజా, మంత్రి అంబటి రాంబాబు, మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, క్రికెటర్ అంబటి రాయుడు, దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.






లేటెస్ట్ ఫొటో షూట్: నోరా ఫతేహి

# కాకర్ల కృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు

తెలుగుసినిమా రంగంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా ప్రవేశించి, తర్వాత నిర్మాతగా మారి కాకర్ల కృష్ణ అంచెలంచెలుగా ఎదిగారని నటుడు మాగంటి మురళీమోహన్ అన్నారు. 1974లో కె.సత్యం దర్శకత్వంలో సూపర్‌స్టార్ కృష్ణ, అంజలీదేవి, చంద్రకళతో కాకర్ల కృష్ణ రూపొందించిన ఇంటింటి కథ సినిమా విడుదలై 50 సంవత్సరాలు.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో కృష్ణ స్వర్ణోత్సవ వేడుకలు జరిపారు.. కాజా సూర్యనారాయణ, పరుచూరి గోపాలకృష్ణ, కోమటిరెడ్డి లక్ష్మి ఆధ్వరనయంలో నిర్మాత కాకర్ల కృష్ణను ఫిలిం నగర్ దైవసన్నిధానం వేదపండితులు ఆశీర్వదించారు. మురళీమోహన్ మాట్లాడుతూ, కృష్ణ,నేను 1940లో జన్మించామని, ఇద్దరం సినిమా పరిశ్రమలో క్రిందిస్థాయి నుంచిఎదిగామని అన్నారు. రాజేంద్రప్రసాద్‌గారి జగపతి సంస్థలో కృష్ణ ప్రొడక్షన్ మేనేజర్‌గా విజయవంతమైన సినిమాలకు పనిచేశారని గుర్తుచేసుకున్నారు..




ఆ తర్వాత ఇంటింటి కథ సినిమాతో నిర్మాతగా మారారని, ఆ తర్వాత ఏడంతస్తుల మేడ, ఊరంతా సంక్రాంతి, రాగదీపం వంటి సినిమాల్లో భాగస్వామిగా పనిచేశారని అన్నారు. హైదరాబాద్ వచ్చిన తర్వాత రాజేంద్రప్రసాద్‌గారి నేతృత్వంలో ప్రారంభమైన ఫిలింనగర్ దైవసన్నిధానంలో నాతోపాటు కృష్ణ కమిటీలో ఉండి దేవాలయానికి సేవలందించారని తెలిపారు.. పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ, కృష్ణ మా అందరికీ ఆత్మీయులని అన్నారు. ఆయన స్వర్ణోత్సవం జరగటం ఎంతో సముచితంగా, సంతోషంగా ఉందన్నారు.. కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ, ఫిలింనగర్ గృహనిర్మాణ సంస్థ , ఫిలింనగర్ దైవ సన్నిధానంలో మాతోపాటు పనిచేశారని తెలిపారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కానూరి దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, మా నాన్న గారు రంజిత్‌కుమార్‌గారు, కృష్ణగారు మంచి మిత్రులన్నారు. ఆయన స్వర్ణోత్సవం మా అందరికీ పండుగలా ఉందని తెలిపారు. కృష్ణ మనుమడు త్రికాంత్ ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో నిర్మాత అభిషేక్, రామ సత్యనారాయణ, ప్రతాని రామకృష్ణగౌడ్, కెమెరామెన్ నవకాంత్, నిరంజన్, మేకప్ మాధవరావు, చాయాగ్రహకుడు హరనాథ్, జర్నలిస్టులు భగీరథ, ఉమామహేశ్వ రరావు, గోరంట్ల సురేష్, గోపాలరావు, బాలరాజు, సాంబశివరావు తదితరులు మాట్లాడారు.

# జనవరిలో 'లిటిల్ మ్యూజీషియన్స్' ఉత్సవాలు

దివంగత గాన గంధర్వుడు, పద్మభూషణ్ ఎస్పీ బాలు ఆశీస్సులతో 1999లో ప్రారంభమైన లిటిల్ మ్యూజీషియన్స్ అకాడమీ 25 వసంతాలను పూర్తిచేసుకుంటోంది... గురు రామాచారి ఆధ్వరనయంలోతెలుగు సినీ ఇండస్ట్రీకి గాయనీ, గాయకులను అందించిన అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకలను జనవరి 21న హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించబోతున్నారు. సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.. గురు రామాచారి మాట్లాడుతూ, అకాడమీ నుంచి



ఇప్పటికే చాలా మందిని ప్రొఫెషనల్ సింగర్స్ వచ్చారన్నారు. ఈ ప్రయాణంలో మమల్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, దిల్ సినిమా పాటకు రామాచారిగారే పాటను చక్కగా సమకూర్చారన్నారు. అప్పటి నుంచి ఆయనతోపరిచయం ఉందన్నారు. ఎంతోమందిచిన్న పిల్లలకు సంగీతం పట్ల మక్కువ పెంచారన్నారు.. ఈ వేడుకలను జనవరి 21న నిర్వహిస్తున్నారని, ఈ అకాడమీలో ఉచితంగా సంగీతం నేర్పిస్తున్నారని చెప్పారు. ఇండస్ట్రీ నుంచి వేడుకలకు ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని, అందరూహాజరై సక్సెస్ చేయాలని కోరారు.. అకాడమీ నుంచి సింగర్స్‌గా రాణిస్తునన రమ్యా బెహరా సహా పలువురు గాయనీ, గాయకులు పాల్గొన్నారు.

# ఇది చాలా బ్యూటిఫుల్ ఫిల్మ్

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్ గమ్.. మానస చౌదరి హీరోయిన్.. ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిసునతన్న ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీలుక్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించింది.. హీరోలు అడివి శేష్, విశ్వక్‌సేన్,సిద్ధు జొన్నలగడ్డ, డైరెక్టర్ నందిని రెడ్డి పాల్గొన్నారు. అడివి శేష్ మాట్లాడుతూ, ఈ వేదికపై ఉన్న చాలా మందితో నా ప్రయాణం మొదలైందన్నారు. నా మొదటి హిట్ రవికాంత్ మొదటి సినిమా అలాగే శ్రీచరణ్



మొదటి సినిమా కూడ అన్నారు. రోషన్ బబుల్‌గమ్‌తో డిసెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని, బబుల్‌గమ్ బ్యూటిఫుల్ మూవీ అన్పిస్తోందన్నారు.. మంచి టీంతో కలిసి చేసిన సినిమా అన్నారు. ఈచిత్రాన్ని అందరూ సపోర్ట్ చేయాలన్నారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ట్రైలర్ చూడగానే సినిమా హిట్ అవుతుందని అన్పించిందన్నారు. రోషన్ కమర్షియల్ హీరోగా ఉన్నాడని అన్నారు. అన్నిఅంశాలు బాగున్నాయని తెలిపారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, రోషన్ చాలా లక్కీ అని అన్నారు.. ఆయన విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. అతని నటన చూస్తే కొత్తవాడని అన్పించటం లేదన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రవికాంత్ పేరేపు, హీరో రోషన్, డైరెక్టర్ శశికిరణ్ తిక్క, నందిని రెడ్డి, హీరోయిన్ మానస చౌదరి, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, శ్రీచరణ్ పాకాల మాట్లాడారు.

# థ్రిల్లర్‌గా 'అగ్లీ స్టోరీ' మూవీ గ్లింప్స్

లక్కీ మీడియా, రియాజియా సంస్థ సంయుక్తంగా ప్రణవ స్వరూప్ దర్శకత్వంలో నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం అగ్లీ స్టోరీ.. ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్ రిలీజై ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈసందర్భంగా దర్శకుడు స్వరూప్ మాట్లాడారు. లక్కీమీడియా రియాజియ సంస్థ సంయుక్తంగా నిర్మిస్తున్న అగ్లీ స్టోరీ మూవీతో 2024 హిట్టు కొట్టబోతున్నామని అన్నారు.. నిర్మాతల బెక్కం వేణుగోపాల్‌గారు, సుభాషిని గారు కొండా లక్ష్మణ్‌గాను నన్ను నా కథను నమ్మి ఈసినిమాను నిర్మించారని తెలిపారు. వారు నాకు ఇచ్చిన సహకారంతో ఎక్కడా



కాంప్రమైజ్ అవ్వకుండా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామన్నారు. గతంలో రిలజ్ అయిన ఫస్ట్‌లుక్ చాలా మంచిస్పందన రాబట్టుకుందన్నారు.. ఇపుడు రిలీజ్ అయిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు.. టీజర్ క్లైమాక్స్‌లో నందు చెప్పిన డైలాగ్ ఇమేజినేషన్‌లో ఉన్న ప్రేమ రియల్ లైఫ్‌లో ఉండదు.. అనే డైలాగ్‌కు చాలా మంచి స్పందన వస్తోందన్నారు.. ఇలాంటి డైలాగులు యూతనను ఆకట్టుకునే విధంగా ఇంకా ఎన్నో ఉండబోతున్నాయని తెలిపారు.. ఈ గ్లింప్స్ ఇచ్చిన రెస్పాన్స్‌తో ముందుముందు వచ్చే టీజర్ ట్రైలర్, సినిమాను ఇంకా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రిలీజ్ ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్‌కు వెళ్తున్నామని, అతి త్వరలో టీజర్, ట్రైలర్‌తోమిమ్మల్ని కలుస్తామన్నారు.

# బాబీ చే 'ముఖ్య గమనిక' ఫస్ట్ సింగిల్

ఐకాన్ స్టార్ అల్లు అరుజన్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ముఖ్యగమనిక... లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు విజయవంతమైన చిత్రాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన వేణు మురళీధర్‌నుదర్శకుడిగా పరిచయంచేస్తునాననరు.. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫస్ట్‌లిరికల్ సాంగ్... ఆ కన్నుల చూపుల్లోనా... రిలీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు..బన్నీ గారిని ఎపుడు కలవటానికి వెళ్లినా ఇన్నోసెంట్‌గా ఒక అబ్బాయి వచ్చి తీసుకెళ్లి కూర్చోబెట్టటం, టీ, కాఫీలు గురించి అడుగుతూ ఉండేవాడని, విరాన్ అల్లు అర్జున్‌గారికి బంధువులు అవుతారని నాకు నిజంగా తెలియదు అన్నారు. అంత మంచి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్ పెట్టుకుని వాళ్ల సహాయం తీసుకోకుండా కేవలం వారి ఆశీస్సులు మాత్రమే తీసుకుని ఇండిపెండెంట్‌గా ప్రయత్నిస్తున్నాడంటే ఇది ఆయన సక్సెస్‌కి పెద్ద పిల్లర్ అని అన్నారు. ఈ సినిమాతో విరాన్‌కి బంగారు భవిష్యత్ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. హీరో విరాన్ మాట్లాడుతూ, దర్శకుడు బాబీగారు పవర్ బాబీగా తెలుసని, ఇలాంటి మంచి మనిషిని ఇండస్ట్రీలో లేరన్నారు.. ఎన్ని జన్మలెత్తినా మీరు చేసిన సపోర్ట్ నిజంగా మర్చిపోలేనని అన్నారు.. మీలాంటి ఎంకరేజ్ చేస్తేనే కొత్త ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు ఇండస్ట్రీకి వస్తారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వేణు మురళీధర్, నిర్మాత రాజశేఖర్, సంగీత దర్శకుడు కిరణ్ తదితరులు మాట్లాడారు.



## గీతా మందిరంలో భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



**నరసన్నపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక గీతామందిరంలో ధనుర్మాసం ఏడో పాసురం సందర్భంగా ఆదివారం గోదారంగనాధుల స్వరూపంగా సీతారామ చంద్రస్వాముల వారికి ఊయల సేవ నిర్వహించారు. అనంతరం మహిళలు భగవద్గీత పారాయణం చేపట్టారు. ఆద్యంతం ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గీతా మందిరం అర్చకులు సూరిబాబు, అర్చకులు మురపాక శ్రీధరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు లోకానికి లభించిన వరం

**ఆముదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త**




యేసుక్రీస్తు లోకానికి లభించిన గొప్ప వరమని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలో కల్వరిమెట్ట వద్ద పాత ఆమదాలవలసలో సిందూర చర్చి, కృష్ణాపురం గ్రేస్ గాస్పల్ చర్చి, పెంటయ్య క్వార్టర్స్ లో గల ఆంధ్రా బాపిస్టు చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవులకు బాధల నుంచి విముక్తి కలిగించేందుకు స్వస్థత చేకూర్చేందుకు లోకానికి మావన రూపంలో వచ్చిన దేవుడు క్రీస్తు అని పేర్కొన్నారు. పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యమని యేసుక్రీస్తు చెప్పారని అటువంటి నిజాలను సమాజంలో తప్పక ఆచరిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. పేదవారికి వస్త్రాలను పంపిణీ చేశారు. అర్ధరాత్రి నుంచే వేడుకల కేకలను చర్చి ఫాస్టర్లు కట్ చేసి క్రీస్తు సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు జి.అరుణ్‌కుమార్, కృపావరం, కృపాకరరావు, వివిధ గ్రామాలకు, ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



**ఆమదాలవలస, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ఆమదాలవలస నియోజకవర్గ కార్యాయంలో వాజ్‌పేయి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ కార్యాలయంలో వాజ్‌పేయి జన్మదిన వేడుకలు నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షురాలు సాధు స్వాతి మాట్లాడుతూ వాజ్‌పేయి భారతదేశం గర్వించదగ్గ రాజనీతిజ్ఞుడని అవినీతికి తావు లేని సుపరిపాలన అందించారని దేశంలో అతని హయాంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని విలువలతో కూడిన రాజకీయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వీరఘట్టం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం మండలంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ఘనంగా క్రిస్మస్ పండుగను జరుపుకున్నారు. కుటుంబం అంతా కలిసికట్టుగా చర్చిలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు జరిపారు. మండల కేంద్రం వీరఘట్టంలోని తెలుగు బాపిస్ట్ చర్చ్‌లో క్రిస్మస్ సంబరాలు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కళింగ ప్రేమ, భూషణరావు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి క్రైస్తవ కుటుంబాలలో క్రిస్మస్ వాతావరణం సంతరించుకుంది. అంతా సందడే సందడి అన్న చందంగా ఆనందంతో వేడుకలను జరుపుకున్నారు. క్రిస్మస్ పాటలతో, ఆటలతో, నూతన వస్త్రాలతో (బట్టల తోటి) గృహాలకు రంగులు, తోరణాలతో పిండి వంటలతో, కుటుంబ సభ్యులతో ఎంతో ఉల్లాసంగా గడిపారు. శైల సుహాస్ వారి బృందంతో ప్రదర్శించిన తప్పిపోయిన కుమారుడు బుర్రకథ ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయాన్ని (చర్చి) ఎంతో సుందర, మనోహరంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఫాస్టర్ రెవరెండ్ సుకుమార్ నాలుగు ప్రాముఖ్యమైన అంశాల గురించి మాట్లాడుతూ మరియమ్మ ఏసేపు గొల్లలు, జ్ఞానులు గురించి వివరించారు. క్రిస్మస్ అంటే సంతోషం, ఆనందం. ఇది మొదలుకుని సంవత్సరం అంతా ఇలాగే ఇంటిల్లపాది సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. సంఘస్తులు, వివిధ గ్రామాల నుంచి హాజరైన భక్తులు ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు సర్వమానవాళికి మార్గదర్శకుడు



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

యేసుక్రీస్తు సర్వమానవాళికి మార్గదర్శకుడు అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక ఆంధ్రా బాపిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని ఆలకించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఆంధ్రా బాపిస్ట్ చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, సాలిన ఢిల్లీ, నీలాపు ఢిల్లీ, ఎం.డి.షఫీ, కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఎల్‌సి నర్తు రామారావు డొంకూరు చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్రయాదవ్, పిలక సంతు, దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, బుడ్డ రుషి, ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆంధ్రా బాపిస్ట్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే బెందాళం అశోక్, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్, కాళ్ల జయదేవ్, రెయ్యి జాని, నందికి జాని, నందిగాం కోటి, కొండ శంకర్‌రెడ్డి, కొర్రాయి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీవాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని బిజెపి స్థూపం వద్ద నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. బర్రి రామ్మూర్తి, బోర తులసీరాం, కృష్ణవేణి, నీలవేణి, హేమ, విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కు అంగన్వాడీల నిరసన సెగ



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ఇచ్ఛాపురం పర్యటనకువచ్చిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయకు అంగన్వాడీల నిరసన సెగ తగిలింది. గత కొద్ది రోజులుగా బస్టాండ్‌లో డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు దీక్ష చేస్తున్న సంగతి తెల్సిందే. ఈ మేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని కారును అడ్డగించారు. ఈమేరకు సానుకూలంగా స్పందించిన జెడ్పీ చైర్‌పర్సన్ విజయ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## ఆడుదాం ఆంధ్ర జయప్రదం చేయాలి



**బూర్జ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని ఓ.వి.పేట ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు తెలిపారు. ఈసందర్భంగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ ఆటల పోటీలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బి.రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, అధికారులు వీటిలో ఉపాధ్యాయులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, నాయకులు ప్రజాప్రతినిధులు, మహిళలు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఆడుదాం ఆంధ్రకు స్టేడియం రెడీ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి స్థానిక సురంగిరాజా మైదానాన్ని ముస్తాబు చేశారు. ఈ మేరకు కమిషనర్ ఎన్.రమేష్ పర్యవేక్షణలో క్రీడా పోటీలకు అవసరమైన కోర్టులను ఏర్పాటు చేశారు. జోన్ 1 పీఈటీల సంఘం అధ్యక్షులు కె.పద్మనాభం పర్యవేక్షణలో మున్సిపల్, మండల పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలో పలువురు చేరిక



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లంపాటి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీలో చేరారు. స్థానిక వికెపి ఫంక్షన్ హాలులో దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు సందర్భంగా పురుషోత్తపురంనకు చెందిన అనపాన గణేష్, కొనతాల కేశవ, ఈదుపురంనకు చెందిన ఢిల్లీ బెహరా, గొల్లవీధికి చెందిన ముడియా ధనుష్‌రంగా తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్‌రెడ్డి, బాబూరావు, కేశవ, రఘునాథ్, శంకర్, కిషోర్, భగవాన్, మురళి బెహరా, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



బొడ్డబడ సర్పంచ్ రఘునాథ్ పాడి ఆకస్మికంగా మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎంఎల్‌సి నర్తు రామారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, సంతోష్ మండల్, ఉద్దవ బెహరా, వడ్డిన తేజా, తదితరులు పాల్గొన్నారు. అలాగే 17వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు వెంకటరెడ్డి మృతి చెందారు. ఆ కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ మృతుని భార్య మేరుగు రాజేశ్వరి తదితరులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, సాలిన ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## డోల టేకేశ్వరరావు మృతికి సంతాపం తెలిపిన సిరిపురం



**పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలం సింగుపురం గ్రామానికి చెందిన డోల టేకేశ్వరరావు ఇటీవల మరణించారు. పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు డోల సతీష్, డోల రాజేష్, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



**పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీకి చెందిన చిన్నారి శ్రేయమిత్రా విశాఖపట్నం షీలా నగర్‌లో గల శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా షీలా నగర్ శ్రీతిరుమల బాలాజీ దివ్యక్షేత్రం కమిటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో శ్రేయమిత్రా నృత్య ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్దులను చేసింది. ఈ సందర్భంగా ఆమె ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనను నిర్వాహకులు అభినందించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం నాట్యాచార్యులు అర్చన, ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగింది.

## టాలెంట్ టెస్ట్‌లో అమరజ్యోతి అగ్రస్థానం

**పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



పాతపట్నంకు చెందిన పదవీ విరమణ ఉపాధ్యాయులు, ప్రముఖ విద్యావేత్త శాసనపురి కామేశ్వరరావు మాస్టర్, పురస్కార అవార్డులను, విద్యార్థుల ప్రతిభ పరీక్షలు స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాలలో ఆ కళాశాల యాజమాన్యానికి చెందిన ఎస్.మధుబాబు, ప్రిన్సిపాల్ ఆంజనేయులు మాస్టర్ నేతృత్వంలో నిర్వహించగా మండలంలో 39 పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. 739 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా పాతపట్నం అమరజ్యోతి విద్యార్థులు ఒకటి, రెండు, మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. పాతపట్నం ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్, విక్టరీ, కొరసవాడ హైస్కూల్, చెరుక విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పాతపట్నం, హిరమండలం మండల విద్యాశాఖ అధికారులు బి.శ్రీధర్, ఎం.వి.రమణ, కె.రాంబాబులు విద్యార్థులకు మెమోంటోళ్లు అంద జేశారు. పాతపట్నం మహేంద్ర జూనియర్ కళాశాల విద్యాసంస్థ ప్రతియేటా విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం, సాంఘిక సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం, పలువురు విద్యార్థులు ఆ సంస్థకు ప్రశంసించారు.

## పాతపట్నంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాతపట్నం, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



పాతపట్నం సెంట్ ఆన్స్ కాన్వెంట్ స్కూల్‌లో ఆర్‌సిఎం చర్చి నందు, మదర్‌థెరిస్సా, పెంతుకోస్తు, బాప్టిషన్, విశ్వవాణి, పలు క్రైస్తవ సంఘాలు, చర్చ్ ఫాస్టర్లు, పాతపట్నం మండలంలో పలు గ్రామాల్లో క్రైస్తవ మతస్తులు ప్రార్ధనలు, ఆలపనలు, ఊరేగింపులతో హోరెత్తించారు. హిందూ క్రిస్టియన్ బేధాభిప్రాయాలు లేకుండా భాయ్ బాయ్‌గా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

## మారుమూల కొండకోనల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

క్రిస్మస్ పర్వదినం శుభ సందర్భంగా కొత్తూరు మండలం ఉల్లిమానుగూడ గిరిజన గ్రామంలోని గుడ్ న్యూస్ చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు జీసస్ జన్మదినం సందర్భంగా మతపెద్దలు చేసిన ప్రార్ధన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గిరిజన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను ఆమె తిలకించారు. క్రిస్మస్ పర్వదినం గొప్పతనాన్ని ఆమె నమ్మకస్తులకు తెలియ జేశారు. అనంతరం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గిరిజన మహిళలకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట చర్చ్ ఫాస్టర్ మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి గండివలస ఆనందరావు, పారాపురం ఎంపీటీసీ వనుము లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పెదకోట సాధుబాబు, యర్లంకి ధర్మా రావు, మొజ్జాడ చక్రపాణిలతో పాటు పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**రేగిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కెంబూరు వాసుదేవనాయుడు (35) (సత్యన్నారాయణ) కరెంట్‌షాక్‌తో మృతి చెందారు. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సత్యన్నారాయణ పొలం పనులు చూసుకుని వారి కల్లంలో గడ్డి కుప్ప వేస్తూ పని అయిపోయిన తర్వాత పక్కనే ఉన్న ఇనుప నిచ్చెన తీస్తుండగా విద్యుత్ వైర్లుకు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడని తెలిపారు. ఈయనకు మృతి చెందిన రోజే పుట్టినరోజు కావడంతో మృతుడి భార్య పిల్లలు బంధువులు జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పారాపురం క్రిస్మస్ వేడుకల్లో జననేత తూర్పుకాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్



**కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో హిరమండలం ఎఎంసి మాజీ అధ్యక్షులు గోగుల మాధవి వరప్రసాదరావునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తూర్పుకాపు అధ్యక్షులు జననేత మామిడి శ్రీకాంత్ సోమవారం హాజరయ్యారు. ఈ మేరకు మామిడి శ్రీకాంత్ ముందుగా క్రైస్తవ సోదరీ సోదరుల మధ్య భారీ కేక్ కటింగ్ చేసి కేక్ తినిపిస్తూ అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పండగ అందరికీ ఆనందంగా, శాంతి, శ్రేయస్సుని అందించాలని ఈ క్రిస్మస్ పండగ సామరస్యం మరియు కరుణాస్ఫూర్తికి ప్రతీక అని తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన తేనేటి విందు ఏర్పాటు చేశారు. భోజనానంతరం మామిడి శ్రీకాంత్ చేతుల మీదుగా నిరుపేద అవ్వ, తాతలకు దుప్పట్లును పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి గోగుల మాధవి వరప్రసాదరావునాయుడు, తోట బ్రదర్స్ నందకుమార్, కిరణ్‌కుమార్, కొమనాపల్లి వలసినాయుడు, పిన్నింటి రామారావునాయుడు, జడ్డు రామకృష్ణ, రౌతు సాయినాయుడు, ఎడ్ల గోవిందరావులతో సహా పలువురు వృద్ధులు, నిరుపేదలు తదితరులు పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

**కొత్తూరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



కొత్తూరు ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకున్న సంగతి పాఠకులకు విధితమే. వారంతా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరవాలని ముఖ్యమంత్రి జగన్‌కు మంచి బుద్ధి రావాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అంగన్వాడీ నాయకులు కోరారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా సమ్మె టెంట్ వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు హేమలత లక్ష్మీ, ధనలక్ష్మీ, జలజాక్షి, మధుబాల, సుదిష్ణ, నిర్మలతో సహా సిఐటియు నాయకులు సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు ఆటోలు ఢీ -పది మందికి తీవ్ర గాయాలు

**రేగిడి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండలం బూరాడ గ్రామ సమీపంలో సోమవారం ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొని పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే పాలకొండ నుంచి రాజాం వెళ్తున్న ఆటో, అంబాడ వెంకటాపురం నుంచి పాలకొండ ఎదురుగా వస్తున్న మరో ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో అంబాడ వెంకటాపురం గ్రామానికి చెందిన వావిలపల్లి కళ్యాణికి కుడిచేయి తెగిపడింది. అలాగే కుడికాలు నుజ్జునుజ్జు అయ్యింది. అదే గ్రామానికి చెందిన పనసదుర్గమ్మకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తాతపూడి సూరమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. చాటాయివలస గ్రామానికి చెందిన గోదారి రాములకు రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. లక్ష్మీపురం గ్రామానికి చెందిన కెంబూరి బంగారమ్మకు కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన పి.ఉష, ఎల్.కృష్ణవేణి, దుర్గారావు, ఎస్.మోహనరావు, వి.మహేష్, పి.లక్ష్మిలకు స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం రాజాం కేర్ ఆసుపత్రికి కొంత మందిని, మరి కొంతమందిని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే కళ్యాణి, దుర్గమ్మ, రాములు పరిస్థితి విషమంగా ఏరియా ఆసుపత్రి వైద్యులు సమాచారం మేరకు రేగిడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు.

## జన్మదినం సందర్భంగా రూ.10వేలు వితరణ

**కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

ఇందిరాగాంధీ జంక్షన్ ఆవరణలో అన్న క్యాంటీన్ 137 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నందిగాం మండలం లఖిదాసుపురం గ్రామానికి చెందిన వంకల రామారావు కుమార్తె దివ్య జన్మదినం సందర్భంగా పది వేల రూపాయలు స్థానిక టీడీపీ కార్యాలయంకు అందించడం జరిగింది. అందుకు గాను క్యాంటీన్ నిర్వాహకులు దాత కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## యేసుమార్గం అనుసరణీయం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

యేసుమార్గమే అనుసరణీయమని మండల కేంద్రంలోని బాపిస్ట్ చర్చ్ వ్యవస్థాపకులు జాన్ ఎడ్వర్డ్, ఫాదర్ ప్రదీప్‌లు అన్నారు. క్రిస్మస్ పురస్కరించుకుని చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, సేవలతో కూడిన శాంతియుత జీవన మార్గాన్ని ప్రపంచానికి అందించినది యేసుక్రీస్తు అన్నారు. యేసుక్రీస్తు జననం రోజున ప్రపంచ వ్యాప్తంగా ఓ పర్వదినంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ ప్రార్ధనల్లో క్రైస్తవ సోదరీసోదరీమణులు, బంధువులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మృత్యు శకటాలుగా పోర్టు వాహనాలు

**కానరాని భద్రతా చర్యలు -పట్టించుకోని పోలీసులు, అధికారులు -మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ -మృతుడు కుటుంబానికి కృపారాణి, తిలక్ పరామర్శ**

**సంతబొమ్మాళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



టెక్కలి మండలం చిన్న నారాయణపురం వద్ద ఈ నెల 22న జరిగిన రోడ్డు ప్రమాదంలో పోర్టు వాహనాన్ని ఢీకొని నౌపడ గ్రామానికి చెందిన లోపింటి శేషు అనే యువకుడు మృతి చెందిన విషయం తెల్సిందే. నౌపడ ఎంపీటీసీ లోపింటి రాములు సోదరుడు కుమారుడు శేషు మృతికి పోర్టు యాజమాన్యం పూర్తిగా బాధ్యత వహించాలని ఆయన కుటుంబానికి ఆదుకోవాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు నౌపడలో స్థానిక నాయకులు మృతుని ఇంటి వద్ద సమావేశమయ్యారు. మృతుడు శేషు కుటుంబానికి మూలపేట పోర్టు యాజమాన్యం న్యాయం చేయకపోతే మూలపేట పోర్టు వద్ద యాజమాన్యం న్యాయం చేయకపోతే మూలపేట పోర్టు వద్ద ధర్నాలు చేపడతామని నౌపడ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ 1 ప్రతినిధి లోపింటి రాములు, ఎంపీటీసీ 2 బత్సల సుధాకర్ తెలిపారు. పోర్టు వాహనం గత కొద్దిరోజులుగా మరమ్మతులకు గురై రోడ్డుపైనే ఉన్న అటు పోర్టు నిర్వాహకులు గాని, టిప్పర్ యాజమాన్యం గాని, అధికారులు గాని ఎటువంటి భద్రతా చర్యలు, ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టలేదు. దీని వల్లే శేషు మృతి చెందాడని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోర్టు శంకుస్థాపన చేసిన అనంతరం పోర్టు నిర్వహణలో విశ్వసముద్ర కంపెనీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రాణాలు పోతున్నా స్పందించడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పనుల నిమిత్తం సుమారుగా 150 టిప్పర్లు ఎటువంటి నియమ నిబంధనలు పాటించకున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హమని అన్నారు. అధిక లోడులు మితిమీరిన వేగవం, ప్రతి వాహనానికి ఎల్‌ఈడి లైట్లు వేసినప్పటికీ పోలీసులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. మృతుడు శేషు కుటుంబానికి మూలపేట పోర్టు యాజమాన్యమే నైతక బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడు కుటుంబ సభ్యులకు పరామర్శిస్తూ వచ్చిన మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌కు పిలక రవికుమార్‌రెడ్డి, బత్సల సుధాకర్ డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో మృతుడు కుటుంబానికి న్యాయం చేయకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే వాహనాలను అడ్డుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్పందించి కుటుంబానికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మృతుడు కుటుంబానికి రెండు రోజుల్లో న్యాయం చేయకపోతే మూలపేట పోర్టు సందర్శనకు వస్తున్న వై.వి.సుబ్బారెడ్డిని కలిసి బాధిత కుటుంబానికి అన్ని రకాల న్యాయం చేసేందుకు సమస్యను వివరిస్తామని అన్నారు. అలాగే రోడ్డుకు అడ్డంగా నిర్లక్ష్యంగా ఎక్కడ పడితే అక్కడ నిలిపి వేస్తూ భద్రత చర్యలు పాటించకుండా పోర్టు వాహనాలు మృత్యు శకటాలుగా మారి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని వివరించారు. పరిమితికి మంచి లోడుతో అతివేగంగా ప్రయాణించి రోడ్లు ధ్వంసం చేయడంతో పాటు మిగతా వాహనదారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మృతుడు కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని కేంద్ర మాజీ మంత్రి కృపారాణి కళింగ కార్పోరేషన్ చైర్మన్ తిలక్, మృతుడు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

26-12Pg10fVS:Layout 1 1/1/02 6:05 AM Page 1





## బౌలింగ్ అటాక్‌కోసమే పేసర్లపై ఆర్సీబీ ఫోకస్

**బెంగళూరు:** ఐపిఎల్ మినీ వేలంలో ఆర్సీబీ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. బౌలింగ్ అటాక్ బలోపేతంచేసుకునేందుకు వేలంలోకి వచ్చిన ఫ్రాంచైజీ అంచనాలు లేని ప్లేయర్లపై భారీ ధర వెచ్చించింది. తమ నిర్ణయాలు సరైనవని ప్రణాళికప్రకారమే సొంతంచేసుకున్నామని ఆర్సీబీ కోచ్ ఆండీఫ్లవర్ అన్నాడు. వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ కోసం ఆర్సీబీ రూ.11.50 కోట్లు ఖర్చుచేసింది. అన్‌క్యాప్డ్‌ప్లేయర్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌యశ్‌దయాల్‌కోసంరూ.5 కోట్లు పెట్టింది. అలాగే లాకీ ఫెర్గుసన్‌పై రెండుకోట్లు, టామ్ కరన్‌పై 1.50 కోట్లు, సౌరభ్ చౌహాన్‌పై 20 లక్షలు, స్వప్నిల్ సింగ్ 20 లక్షలు పెట్టి వేలంలో కొనుగోలుచేసింది వేలంకంటే ముందే ముంబయి జట్టునుంచి కామెరాన్‌గ్రీన్‌ను ట్రేడింగ్‌చేసింది. గ్రీన్‌రాకతో మిడిలార్డర్ బలంపెరిగిందని, నాలుగైదు స్థానాల్లో గ్లెన్ మాక్స్‌వెల్, కామరెనాన్‌లు బ్యాటింగ్‌కు వస్తారన్నాడు ఆరోప్లేస్‌లో దినేశ్‌కార్తీక్, టాప్ ఆర్డర్‌లో డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్‌లు ఉంటారని గొప్ప బ్యాటింగ్‌ఆర్డర్ అని చెప్పుకొచ్చాడు. వేలానికి ముందు ఆర్సీబీ వదనద ఉన్న వారు ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్‌కోహ్లీ, కామరాన్‌గ్రీన్, రజత్‌పటీదార్, అనుజ్‌రావత్, దినేశ్‌కార్తీక్, సుయాస్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్‌శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్‌కుమార్, విజయ్‌కుమార్ వైషాక్‌లున్నారు. వదిలేసిన వారిలో హసరంగ, హర్షల్, హేజిల్‌వుడ్, ఫిన్ అలెన్, బ్రేస్‌వెల్, విల్లీ, పార్నెల్, సోనుయాదవ్, షాబాజ్ అహ్మద్, అవినాశ్‌సింగ్, సిద్ధార్థ్‌కౌల్, కేదార్‌జాదవ్‌లున్నారు.

## షమీ లేకున్నా భారత్‌తో పోటీ సవాలే!

### సఫారీ కెప్టెన్ టెంబా బవుమా



**సెంచూరియన్:** స్టార్‌పేసర్ మహ్మద్ షమీ జట్టులో లేకున్నా టీమిండియా బౌలింగ్ లైనప్ పటిష్టంగా ఉందని సౌతాఫ్రికా టీమ్ కెప్టెన్ టెంబా బవుమా అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్2023-25లో భాగంగా సొంతగడ్డపై జరిగేరెండు టెస్టల సిరీస్‌లో పరానయటకభారత్‌తో సౌతాఫ్రికా రెడీ అవుతోంది. ఈ సిరీస్‌లోని తొలిమానయచ్ మంగళవారం సెంచూరియన్ వేదికగా జరు గుతోంది. ఈ మ్యాచ్‌నేపథ్యంలో మీడియా తో మాట్లాడిన టెంబా బవుమా మహ్మద్‌ష మీ లేకున్నా భారత బౌలింగ్ దళం పటిష్టంగానే ఉందన్నాడు. గడచిన ఐదు పదేళ్లలో టెస్ట్‌ల్లో భారత్ అద్భుత విజయాలు సాధించిందన్నాడు. వారి బౌలింగ్ అటాక్‌పటిష్టంగా మారడం వల్లే ఇది సాధ్యమైందని బవుమాచెప్పాడు. భారత్‌ను ఓడించాలంటే తీవ్రంగా కృషిచేయాలని, క్రికెటర్లుగా మంచి ప్రత్యర్థితో ఆడాలనే కోరుతామని, షమీ బౌలింగ్‌లో మాజట్టులో చాలా మంది బ్యాటర్లు ఆడాలనే కోరతారని అయితే గాయం కారణంగా రానప్పటికీ టీమిండియా బలంగానే ఉందని అన్నాడు. బౌలింగ్ ఎవరుచేసినా మమ్మల్ని ఒత్తిడికి గురిచేస్తారని, సొంతగడ్డపై ఆడటం సానుకూల అంశమే అయినా బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న భారత్‌తో పోటీ సవాల్‌లాంటిదేనన్నాడు. ఇరుజట్లమధ్య జరిగే తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి వస్తోంది. ఈ మ్యాచ్ ఝరిగే సెంచూరియన్‌లో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం కూడా వర్షంపడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే సెంచూరియన్ మైదానాన్ని పూర్తిగా కవర్లతోకప్పి ఉంచారు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు ఉమన్ ఇండియా రెడీ

**న్యూఢిల్లీ:** వుమన్ ఇండియా మరో సిరీస్‌కు సిద్ధం అయింది ఇంగ్లండ్, ఆసీస్ టెస్టుల్లో ఆ జట్లను చిత్తుగా ఓడించి రికార్డుసృష్టించింది. స్వదేశంలో ఆసీస్‌తోజరిగే టి20 వన్డే సిరీస్‌లకు భారతమ హిళాజట్టును బిసిసిఐప్రకటించింద.ఇ నలుగురు అన్‌క్యాప్‌నడ ప్లేయర్లకు వన్డే జట్టులో చోటు దక్కింది. టి20ల్లో అరంగేట్రంచేసిన శ్రేయాంక పాటిల్, టిటాస్‌సాధు, సైకా ఇషాక్ వన్డేజట్టులోకి వచ్చారు. మరోవైపు 20 ఏళ్ల మన్నత్‌కశ్యకు వన్డే, టి20 జట్లలో ఛాన్స్ దక్కింది. స్వదేశంలో టీమిండియా ఆసీస్ జట్టుతోమూడు వన్డేలు, మూడు టి20లు ఆడుతుంది. ఈనెల 28 నుంచి వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది. అన్ని వన్డేలు ముంబయిలోని వాంఖడే స్టేడియంలోనే జరుగుతాయి. టి20 సిరీస్ జనవరి ఐదవ తేదీనుంచి ప్రారంభం కానుంది. అన్ని టి20 మ్యాచ్‌లు ముంబయిలోని డివై పటేల్‌స్టేడియంలో జరుగుతాయి. వన్డే జట్టులో హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తశర్మ, యస్తికాభాటియా, రిచాఘోష్, అమంజోత్‌కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, రేణుకాసింగ్ ఠాకూర్, టిటాస్ సాధు, పూజావస్త్రాకర్, స్నేహ్‌రాణా, హర్లీన్ డియోల్‌లు ఉన్నారు.



## ఎల్ఎస్జీ మెంటార్‌గా సురేష్ రైనా?




**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌లో సురేష్‌రైనా కొత్త పాత్రలో కనిపిస్తున్నాడు. ఈసారి చెన్నైజట్టుకు కాకుండామరోజట్టుకు సేవలందిస్తున్నట్లు తెలిసింది. లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరున్న సురేష్‌రైనా ఇప్పటికే ఎల్ఎస్జీతో ఒపనపందంచేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికితోడు రైనా చేసిన ట్వీట్‌కూడా బలంచేకూరుస్తోంది. అది అంతా అబద్ధం అని నెట్టింట వైరల్ అయితే అది నిజం ఎందుకు కాకూడదు అని రైనా చేసిన ట్వీట్‌తో ఎల్ఎస్జీ మెంటార్‌గా వెళుతున్నాడన్నది నిజం అని తెలుస్తోంది. ఇప్పటివరరకూ మాజీ ప్లేయర్ గౌతమ్‌గంభీర్ ఉన్నాడు. వేలానికి ముందు ఆ పదవికి రాజీనామాచేసి తన పాతజట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో డీల్‌కుదుర్చుకున్నాడు.గంభీర్‌స్థానం రైనాతోభర్తీచేసేందుకు ఎల్ఎస్జీ సిద్ధం అవుతోంది. ఐపిఎల్‌లో రైనాకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకూ సీఎస్కే తరపున ఆడిన ఈ లెఫ్ట్‌హ్యాండర్ 2016, 2017లలో గుజరాత్ లయన్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సిఎస్కే బ్యాన్ పూర్తయ్యాక మళ్లీజట్టుతరపున వచ్చాడు. 2022 సీజన్‌కుముందు రిటైర్మెంట్ పలికాడు. అప్పటినుంచి వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు.

## దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లదే ఆధిపత్యం

### మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్



**సెంచూరియన్:** భారత్ ప్రొటీస్‌జట్లమధ్య జరిగే తొలిటెస్ట్‌పై మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్‌శర్మ మీడియాతోమాట్లాడాడు. ఈ సిరీస్‌ను విజయంతోఆరంభించాలని చూస్తున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లు ఆధిపత్యంతో ఉంటారన్నాడు. సఫారీ పిచ్‌లు పేసర్లకు అనుకూలంగా ఉంటాయని, బౌన్స్ ఎకునకవగా ఉండే వికెట్‌పై పేసర్లు పట్టు సాధిస్తారన్నాడు. మానయచ్‌జరుగుతున్న కొద్దిపిచ్‌పై పగుళ్ల వల్లబానయటర్లకు కష్టం అవుతుందని, మ్యాచ్‌జరిగే ఐదురోజులు మొత్తంపిచ్ ఒకేలా ఉంటుందని, ఐదు రోజులూ బంతి బౌన్స్ అవుతూనే ఉంటుందన్నాడు. ప్రతిరోజూ బౌలర్లను ఎదుర్కొనడం సవాలేనని, గతంలో ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ప్రస్తుతంజట్టులో చాలామంది సీనియర్లు ఉన్నారని, ఇలాంటపరిస్థితుల్లోప్రొటీస్ క్వాలిటీ బౌలింగ్ అటాక్‌పైచేయి సాధించడం అంత ఈజీ కాదని, ఇలాంటిపరిస్థితుల్లోనే అద్భుతంగా పోరాడి విజయం సాధిస్తే సంతోషంగా ఉంటుందన్నాడు టెస్టుకు సిద్ధం కావడానికి మంచి సమయం ఉందని, విజయం సాధించేందుకుప్రయత్నిస్తామని రోహిత్ అన్నాడు.

## ధోనీ రికార్డుపై కన్నేసిన రోహిత్

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ ఓటమి తర్వాత రెస్ట్‌లో ఉన్న కెప్టెన్‌రోహిత్‌శర్మ మళ్లీ టెస్ట్ సిరీస్‌తో సిద్ధం అయ్యాడు. రోహిత్‌తోపాటు సీనియర్ ఆటగాల్లు విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా ఈసిరీస్‌లోభాగం కానున్నారు. మంగళవారంనుంచి సెంచరియన్ వేదికగా జరిగే తొలిటెస్టుతోసిరీస్ షురూ అవుతోంది. ఈటెస్టుకుముందు రోహిత్‌శర్మను అరుదైన రికార్డు ఊరిస్తోంది. మొదటి టెస్ట్‌లో హిట్‌మ్యాన్ రెండు సిక్స్‌లు కొడితే టెస్టుక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో భారత ఆటగాడిగా రికార్డుల కెక్కుతాడు. ఈక్రమంలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీని రోహిత్ అధిగమిస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ 77 సిక్స్‌లు, ధోనీ 78 సిక్స్‌లు బాదు. ఇక ఈ అరుదైన ఘనత సాధించిన జాబితాలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 90 సిక్స్‌లతో తొలిస్థానంలో ఉన్నాడు.

## బాక్సింగ్‌డే టెస్టుకు భారీ వర్షం ముప్పు

### నేడు టీమిండియా వర్సెస్ సౌతాఫ్రికా తొలిటెస్ట్



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా పర్యటనలోఉన్న టీమిండియా ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్ 23-25లోభాగంగా ఆతిథ్య దక్షిణానరఫికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. మంగళవారం జరిగే బాక్సింగ్‌డే టెస్ట్‌కు విజయమే లక్ష్యంగా బరిలోకి వస్తోంది.అయితే ఈ బాక్సింగ్ డే టెస్ట్‌కు భారీ వర్షం అడ్డంకి అవుతోంది. మంగళవారం కూడా భారీ వర్షం పడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు. వర్షం కారణంగా టీమిండియా తమ చివరి ప్రాక్టీస్ సెషన్‌ను రద్దుచేసుకుంది. మ్యాచ్‌జరిగే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షంకురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తొలిరోజు ఆటపూర్తిగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిరోజే కాకుండా రెండోరోజు ఆటకూడా రద్దయ్యే అవకాశాలున్నాయి. వర్షంకారణంగా మ్యాచ్‌కు అంతరాయం కలిగి ప్రారంభం అయితే పిచ్‌పూర్తిగా బౌలర్లకు సహకరిస్తుంది. పేసర్లు స్వింగ్, రివర్స్ స్వింగ్‌తోనిప్పులు చెరుగుతారు పేస్‌కు అనుకూలంగా ఉండే దక్షిణాఫ్రికా పిచ్‌లపై బ్యాటింగ్ బ్యాటర్లకు సవాలే. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలు బరిలోకి దిగుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.